15-02Pg1exHMNWJQEBPRCKLT.qxdo/p:15-02Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 5:56 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

15-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 14 పేజీలు: 14 వెల: 6.50



15-2pg2exHMNWJQE.qxd:15-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1







శుక్రవారం జమ్ముకాశ్మీర్‌లోని పుల్వామా సెక్టార్‌లో అమరవీరులకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

# పరస్పరం అంగీకారం

>> విషయాల్లో మరింత ముందుకు వెళుతున్నారని బైడెన్ పాలనలో చర్చలు అమెరికాకు సంతృప్తికరంగా లేవన్నారు. ఇక చైనా మరింత భయంకరంగా ఉందని, కొత్తగా మొదటిసారి వాయిలో వదిలారు కూడా పన్నులుండేవి కావని, తాను పన్నులువేస్తాక వందల బిలియన్ డాలర్ల పన్నుల రూపంలో వసూలుచేసామని ఆయన గుర్తుచేసారు. మిషన్ 500 పేరిట 2030నాటికి 500 బిలియన్ డాలర్ల ఇరుదేశాలమధ్య వాణిజ్య లక్ష్యం అని ట్రంప్ మోడీలు ప్రకటించారు. ఇరుదేశాధినేతల మధ్యజరిగిన చర్చల్లో కొత్తగా పదేళ్ల అమెరికా భారత కీలక రక్షణరంగ భాగస్వామ్య ఒప్పందంపై సంతకంచేసారు. జావెలిన్ యాంటి ట్యాంక్ క్షిపణులు, స్ట్రైకర్ సాయుధ పోరాట వాహనాలు, మరో ఆరు పి81 మారిటైమ్ సర్వైలెన్స్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు ఒప్పందంజరిగింది. ఆయుధనిబంధనలపరంగా అంతర్జాతీయ ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి సాంకేతికత పరస్పర మార్పిడికి అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. అలాగే పరస్పర రక్షణరంగ కొనుగోళ్ల ఒప్పందంతోపాటు ఇరుదేశాలనుంచి రక్షణకొనుగోళ్లకు సంబంధించిన ఒప్పందంపైనా సంతకాలుచేసినట్లు తెలిపారు. క్షిపణి, మారిటైమ్, సముద్రగర్భంలో యుద్ధసామగ్రి వంటి వాటిపైనా చర్చలు జరిగాయి. అలాగే ఐదోతరం యుద్ధవిమానాలు, సముద్రగర్భంలోని ఆయుధ వ్యవస్థను భారత్‌కు సరఫరాచేసేందుకు అంగీకారానికి వచ్చారు. బోయింగ్ సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 60యూనిట్లు సరఫరా, తక్కువ ఫ్రీక్వెన్సీ యాక్టివ్ టోడ్ సోనార్స్ సరఫరా వంటి వాటికి ఒప్పందాలు కుదిరాయి. రెండుదేశాలమధ్య మిషన్500 పేరిట ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యం విధించారు. అన్నిరంగాలను కవర్‌చేస్తూ వాణిజ్య ఆంక్షలను పరిష్కరించుకుంటూ పరస్పర సుంకాలపైనా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. అమెరికాలో 7.355 బిలియన్ డాలర్ల భారత పెట్టుబడులకు ఆమోదం తెలిపిదే 3వేలకుపైగా హైక్వా లిటీ ఉద్యోగాల కల్పనకు అమెరికా ముందుకువచ్చింది. ఇరుదేశాల ప్రభుత్వాలు, విద్యారంగం, ప్రైవేటురంగాల్లో ఆధునిక టెక్నాలజీల అన్వయింపుకోసం కూడా ఒప్పందంజరిగింది. భావితరం డేటాసెంటర్లు, కృత్రిమమేధ ప్రాసెసింగ్ భాగస్వామ్యాలను కూడా ప్రకటించారు. ఇక అంతరిక్షం, ఇంధనం, బయోటెక్నాలజీ రంగాల్లో ఇండస్ ఇన్నొవేషన్‌పేరిట రెండుదేశాలు సంయుక్త కృషిచేస్తాయి. అమెరికాలో భారత ఫార్మారంగం విస్తరణకు అంగీకారం కుదిరింది. సంక్లిష్ట ఔషధాలను అమెరికాలోకూడా తయారుచేసేందుకు ట్రంప్ మోడీలమధ్య అవగాహనేర్పడింది. లిథియం కోబాల్ట్ వంటి ఖనిజవనరులు హైటెక్ పరిశ్రమలకు మరింతగా అందించేందుకు నిర్ణయించారు. ఆదునిక టెక్నాలజీలపై మరింత పరిశోధనలకు రెండుదేశాల మధ్య ఒప్పందం చేసుకున్నారు. ఇంధన సంరక్షణ భాగస్వామ్యంపట్ల ప్రధాని మోడీ అమెరికా ట్రంప్‌లమధ్య కీలక అవగాహనకు వచ్చారు. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీలో శాశ్వత సభ్యత్వానికి ట్రంప్ మద్దతిచ్చారు. భారత్ అమెరికా 123 పౌర అణు ఒప్పందంతో మరింత ముందుకువెళ్లాలని, అమెరికా డిజైన్‌తో ఉన్న రియాక్టర్లను భారత్‌లోస్థాపించేందుకు నిర్ణయించారు. ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు ఇరుదేశాలు అంగీకరించాయి. అలాగే ముంబయిదాడులు, పఠాన్‌కోట్ దాడులకు పాకిస్తాన్‌దే బాధ్యత అని మోడీ ప్రకటించారు. ఇక ముంబయిదాడుల సూత్రధారి తహావుర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు ట్రంప్ అంగీకరించారు.

## మోడీకి ట్రంప్ అపురూప కానుక



**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికాలో పర్యటించిన ప్రధాని మోడీకి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అరుదైన బహుమతిని మోడీకి ఇచ్చారు. రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధానిమోడీని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కలుసుకుని వివిధ అంశాలపై ఆయనతో భేటీ అయ్యారు. మిమ్మల్ని నేను చాలా మిస్ అయ్యాను మిత్రమా అని మోడీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇరువురూ కాసేపు ముచ్చటించుకున్నారు. తన ఫ్రెండ్‌మ ఓడీకి ట్రంప్ స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. తాను స్వయంగా రాసిన అవర్ జర్నీ టుగెదర్ అనే పుస్తకాన్ని ప్రధానికి కానుకగా ఇచ్చారు. అది ఒక ఫోటోబుక్ గతంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోకీలక సందర్భాలు, స్పెషల్ ఈవెంట్స్‌లో మోడీతో ఉన్న ఫోటోలను అందులో చేర్చారు. 2019లో మోడీ అమెరికాలో పర్యటించారు. హ్యూస్టన్‌లో నిర్వహించిన హౌడీమోడీ కార్యక్రమం నిర్వహించారు. తర్వాత 2020లో ట్రంప్ భారత్‌పర్యటనకు వచ్చినపుడు నమస్తేట్రంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాల ఫోటోలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ఈ బుక్‌పై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకంచేసి మోడీ చేతికి ఇచ్చారు. అంతేకాకుండా ఈపుస్తకంలో ఇద్దరూ ఉన్న ఫోటోలను మోడీకి ట్రంప్ చూపించారు.

## అక్రమ వలసదారులను తీసుకొస్తాం

### అమెరికాలో ప్రధాని మోడీ

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** చట్టవిరుద్ధంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి తీసుకువస్తామని ప్రధాని నరేంద్రమోడీ అమెరికా గడ్డమీదనే ప్రకటించారు. ఒకదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించేవారికి అక్కడ నివసించే హక్కు ఉండదని ఈ విదానం ప్రపంచమంతటికీ వర్తిస్తుందని అన్నారు. ఇరుదేశాల అధినేతలమధ్య జరిగిన కీలకభేటీ అనంతరం ట్రంప్, మోడీ ఇద్దరూ కలిసి మీడియా సమావేశంలోపాల్గొన్నారు. ఈసందర్భంగా అక్రమ ఇమ్మిగ్రేషన్‌పైమీడియా ప్రశ్నలకు ట్రంప్ సమాధానం ఇచ్చారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న 104 మంది భారతీయులను ఇటీవలే తిప్పిపంపించింది. యువత పేదరికంలో ఉన్నవారు మోసపూరితంగా వలసదారులుగా మారుతున్నాంన్నారు. డబ్బు, ఉద్యోగాల ఆశచూపించి కొంతమంది వీరిని మోసంచేస్తున్నారని వారు అటుపై అక్రమ వలసదారులవుతున్నారని, వారికి తెలియకుండానే మానవ అక్రమరవాణా కూపంలోకి వెళుతున్నారన్నారు. ఈ దారుణాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లుమోడీ అన్నారు.

## తహావ్వుర్‌రాణాను భారత్‌కు అప్పగించేందుకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** ముంబై ఉగ్రదాడి ఘటనలో దోషిగా తేలిన తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 26/11 ముంబై ఉగ్రదాడిలో నిందితుడైన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిని భారత్‌కు అప్పగిస్తున్నామంటూ ట్రంప్ విలేకరులతో అన్నారు. అంతేకాదు మరింత మంది నేరగాళ్ల విషయంలోనూ అదే నిర్ణయం తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వచ్చింది. ట్రంప్ ప్రకటనపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ముంబై ఉగ్రదాడి నేరస్థుడిని భారత్‌కు అప్పగించే ప్రక్రియను వేగవంతం చేసిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. 64 ఏళ్ల తహవూర్ రాణా పాకిస్థాన్ మూలాలతో ఉన్న కెనడా పౌరుడు. 26/11 ముంబయి ఉగ్రదాడుల్లో కీలక సూత్రధారిగా అతడిని గుర్తించారు. ప్రస్తుతం రాణా లాస్ ఏంజెల్స్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడిని భారత్‌కు అప్పగించాలని భారత్ గత కొంతకాలంగా అమెరికాను కోరుతోంది. భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది.

# పసిడి మరింత పైపైకి

## 24 కేరెట్లు: 10 గ్రా రూ. 87,050

**ముంబయి, ఫిబ్రవరి 14:** ఈ ఏడాది ప్రారంభం నుంచి కూడా బంగారంధరలు పైపైకి పోతూనే ఉన్నాయి. తాజాగాసరికొత్త రికార్డుకూడా నమోదు చేసింది. గడచిన కొద్దిరోజులుగా బంగారం నిరాఘాటంగా ధరలు పెరుగుతున్నాయి. ఒక్క రోజు లోనే రూ.1300 పెరిగింది. రాజధాని ఢిల్లీలో పదిగ్రాముల మేలిమి బంగారం అంటే 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారంధరలు రూ.89,400కకు చేరింది. గురువారం రోజు 88,100గా ఉన్న ధరలు ఒక్కసారిగా 89వేలు దాటేసింది. అలాగే వెండిదరలు కూడా కిలో ఒక్కింటికి మళ్లీ లక్షరూపాయల మార్కుదాటింది. గురువారం రూ.98 వేలుగా ఉన్న దీనిధర ఒక్కోరోజులోనే రూ.2వేలు పెరిగి నాలుగునెలల గరిష్టానికి చేరింది. 99.5శాతం స్వచ్ఛత కలిగిన బంగారం సైతం రూ.1300 పెరిగి రూ.89వేలకు చేరింది. ఫ్యూచర్ కమోడిటీ మార్కెట్‌లో ఏప్రిల్ డెలివరీ బంగారం కాంట్రాక్టు పదిగ్రాములకు రూ.184 పెరిగి రూ.85,993కి చేరి పెరుగుదలనమోదుచేసింది. ఇక అంతర్జాతీయంగా బంగారం ఔన్సు ధర శుక్రవారం అత్యధికంగా 2960 డాలర్లకు చేరింది. వెండికూడా ఔన్స్ బంగారందర 34 డాలర్లకు చేరింది.

# 'స్వచ్ఛాంధ్ర'వైపు కదులుదాం..

>> వరకు బాధ్యత తీసుకోవాలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసే, చెట్టు నరికి వేసే, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సిఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు.

**జిల్లాలకు ర్యాంకులు:** మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రెస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలెక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యునిటి సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు. ఈ 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాకు ర్యాంకులు ఇచ్చారు. పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో డోర్ టు డోర్ కలెక్షన్ కు 15 పాయింట్లు, సోర్స్ సెగ్రిగేషన్ కు 35 పాయింట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు, లెగసీ వేస్ట్ క్లియరెన్స్ కు 10 పాయింట్లు, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు ఇచ్చారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 15 పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్స్ కు 10 పాయింట్లు, కమ్యునిటీ సోక్ పిట్స్ కు 10 పాయింట్లు, 100 శాతం డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ కు 10 పాయింట్లు, ఓడిఎఫ్ ప్లస్ మోడల్ కు 20 పాయింట్లు చొప్పున ఇచ్చారు. ఇలా మొత్తం 200 పాయింట్ల ఆధారంగా జిల్లాల ప్రోగ్రెస్ పై ర్యాంకులు ఇచ్చారు..మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా మొత్తం 200 పాయింట్లకు గాను 129 పాయింట్లతో ఎన్టీఆర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 127పాయింట్లతో విశాఖ రెండో స్థానంలో, 125తో ఈస్ట్ గోదావరి 3వ స్థానం, 122తో అనంతపురం జిల్లా 4వస్థానం, 120 పాయింట్లతో అన్నమయ్య 5వ స్థానం, శ్రీకాకుళం 6వ స్థానంలో ఉన్నాయి. 118 పాయింట్లతో కడప 7వ స్థానం, 117 పాయింట్లతో గుంటూరు 8వ స్థానం, 115 పాయింట్లతో బాపట్ల 9వ స్థానం, 115 పాయింట్లతో నెల్లూరు 10వ స్థానం, 115 పాయింట్లతో వెస్ట్ గోదావరి 11వ స్థానం, 113 పాయింట్లతో అనకాపల్లి 12వ స్థానం, 111 పాయింట్లతో తిరుపతి 13వ స్థానంలో, 109 పాయింట్లతో కాకినాడ 14వ స్థానంలో ఉన్నాయి. 108 పాయింట్లతో ఏలూరు 15వ స్థానం, 108 పాయింట్లతో కృష్ణ 16వ స్థానం, 105 పాయింట్లతో కోనసీమ 17వ స్థానం, 105 పాయింట్లతో మన్యం పాడేరు 18వ స్థానం, 105 పాయింట్లతో సత్యసాయి 19వ స్థానం, 103 పాయింట్లతో పల్నాడు 20వ స్థానం, 99 పాయింట్లతో కర్నూలు 21వ స్థానం, 99 పాయింట్లతో ప్రకాశం 22వ స్థానం, 94 పాయింట్లతో నంద్యాల 23వ స్థానం, 93 పాయింట్లతో విజయనగరం 24వ స్థానం, 88 పాయింట్లతో చిత్తూరు 25వ స్థానం, 81 పాయింట్లతో అల్లూరి సీతారామరాజు 26వ స్థానంలో ఉన్నాయి.

# రవాణా సౌకర్యం కల్పిస్తా

>> ముద్దుల తనయుడు సుబ్రహ్మణ్యుడు భూమికి వచ్చారు. జ్ఞాన సముపార్జన కోసం వచ్చిన స్వామి పళని కొండపై వెలిశారు అని చెబుతారు. గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమే పళని సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రం. దండాయుధపాణిగా, పళని స్వామిగా, మురుగన్‌గా పిలుచుకునే సుబ్రహ్మణ్యస్వామి సేవలో ఉప ముఖ్యమంత్రి పవన్ శుక్రవారం పాల్గొన్నారు. అర్మిలిగు దండాయుధపాణి స్వామి క్షేత్రంలో, ఉచ్ఛ కాల పూజలో పాల్గొన్నారు. రోప్‌వే ద్వారా ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. పవన్‌కళ్యాణ్‌తోపాటు ఆయన కుమారుడు అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యులు ఆనంద్ సాయి క్షేత్రాన్ని దర్శించారు. పళనిలోని మురుగన్ విగ్రహాన్ని ఆశీవాహం (ప్రాచీన తమిళ సంస్కృతి) యొక్క పద్దెనిమిది గొప్ప సిద్ధులలో ఒకరైన భోగర్ మహర్షి తొమ్మిదివిషాల లేదా నవపాషాణం మిశ్రమంతో సృష్టించి, ప్రతిష్టించారు. ఆలయ నైరుతి ముఖంలో భోగర్ మహర్షి వారికీ ప్రత్యేక మందిరం ఉంది. పురాణాల ప్రకారం కొండ మధ్యలోని గుహలో భోగర్ మహర్షి వారు ధ్యానం చేస్తూ తన జాగరణను కొనసాగిస్తున్నారని, అక్కడ ఎనిమిది మురుగన్ విగ్రహాలు ఉన్నట్లు చెబుతారు. పళనిలో అత్యంత ముఖ్యమైన పండుగగా పరిగణించే థాయ్‌పూసం, తమిళ థాయ్ నెల (జనవరి 15- ఫిబ్రవరి 15) పౌర్ణమి రోజున జరుపుకుంటారు. కీలకమైన పండుగ పౌర్ణమి రోజుల్లోనే పవన్ కళ్యాణ్ శ్రీ మురుగన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.. పూజల అనంతరం పవన్ కళ్యాణ్ ఆలయ పండితులు దైవిక మిశ్రమంగా పిలిచే తేనె, ఖర్జూరం, అరటిపండు, ఎండుద్రాక్ష, బెల్లం కలిపిన పంచమిర్ధం అందించారు. దానిని మహా ప్రసాదంగా ఉప ముఖ్యమంత్రి స్వీకరించారు. అనంతరం ఆలయ ఆవరణలోనే ఉన్న శివాలయంలో పూజలు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం వెలుపల పవన్ కళ్యాణ్‌మీడియాతో మాట్లాడుతూ పళని సుబ్రమణ్య స్వామి క్షేత్రం నుంచి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సులభంగా వచ్చేలా రవాణా సౌకర్యాలు కల్పించడం పై దృష్టి పెడతాం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియచేస్తాను. అలాగే క్యాబినెట్ దృష్టికి తీసుకు వెళ్తాను. ఇటీవల మహారాష్ట్రలో పర్యటించినప్పుడు కూడా అక్కడి నుంచి తిరుపతి రావడానికి ప్రత్యేక రైలు వేయాలని అక్కడి ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరారు. దీనిపై ఇప్పటికే కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లాను. అలాగే పళని నుంచి కూడా తిరుమలకు కూడా తగిన రవాణా సౌకర్యం కల్పించడం పైన దృష్టి పెడతాం. తమిళనాడులో ఉన్న ఆరు ప్రసిద్ధ సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలను దర్శించాలని తలంపుతో ఇక్కడికి వచ్చాను. ఇతర రాజకీయాల అంశాల మీద స్పందించేందుకు ఇది సమయం కాదు అన్నారు.

# యువతిపై యాసిడ్ దాడి

>> తెలుసుకొన్న గణేష్ శుక్రవారం ఆమె స్వగృహానికి వెళ్ళి ఇంటిలో ఒంటరిగా ఉన్న యువతిపై యాసిడ్ పోసి, కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. యువతి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకొన్నారు. అక్కడ నుంచి గణేష్ పారిపోయారు. వెంటనే ఆమె కుటుంబసభ్యులు యాసిడ్‌దాడిలో గాయపడ్డ యువతిని మదనపల్లెజిల్లా ఆసుపత్రికి తరలించారు. మొఖం ఎక్కువుగా కాలిపోవడంతో మెరుగైనవైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. విషయం తెలుసుకొన్న జిల్లా ఎస్‌పి, అడిషనల్ ఎస్‌పి వెంకటాద్రి, మదనపల్లె డిఎస్‌పి కొండయ్య, సిఐలు, ఎస్‌ఐలు ఆసుపత్రి వద్దకు చేరుకొన్నారు.

**వాంగ్మూలాన్ని రికార్డు చేసిన న్యాయమూర్తి :** యాసిడ్ దాడిలో గాయపడి మదనపల్లె ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న యువతి వాంగ్మూల్లాన్ని మదనపల్లె కోర్టు న్యాయమూర్తి రికార్డు చేశారు.

**యాసిడ్ ఘటనపై ముఖ్యమంత్రి ఆరా :** యాసిడ్ దాడి జరిగిన విషయం తెలుసుకొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీసి యువతికి మెరుగైన వైద్యం అందించాలని అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. రాష్ట్ర హోంమంత్రి అనిత ఆమె కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితున్ని కఠినంగా శిక్షిస్తామని సూచించారు. మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు ఆసుపత్రి వద్ద కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాసిడ్‌దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, దాడికి గురైన మహిళకు ప్రభుత్వం అరపున అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. యాసిడ్ దాడులను సహించేది లేదని కేవలం 15నిమిషాల్లో నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

# వల్లభనేని వంశీకి 27దాకా రిమాండ్

>> అనంతరం రాత్రి 10.15 గంటల సమయంలో ఆయనను 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయాధికారి రామ్మోహన్ ముందు హాజరు పరిచారు. ఇదే కేసులో అరెస్టు చేసిన ఏ7, ఏ8 ఎలినేని శివరామకృష్ణ ప్రసాద్, నిమ్మ లక్ష్మిపతిలను కూడా కోర్టుకు తీసుకొచ్చారు. మరో నిందితుడు, వంశీ వ్యక్తిగత సహాయకుడు వీర్రాజు కోర్టుకు వచ్చి స్వయంగా లొంగిపోయారు. నిందితుల తరఫున మాజీ అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, తానికొండ చిరంజీవి పోలీసుల తరఫున సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేంద్రప్రసాద్, పీపీ సమీర వాదనలు వినిపించారు. రిమాండ్‌పై శుక్రవారం తెల్లవారు జాము వరకు ఆర్గుమెంట్స్ జరిగాయి. వల్లభనేని వంశీ నొటోరియస్ క్రిమినల్. ఆయనకు చాలా నేర చరిత్ర ఉంది. చట్టం, న్యాయం అంటే లెక్కే లేదు. ఆయనపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి అని పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనపై సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు వంశీ తదిరులపై కేసు నమోదైంది. ఫిర్యాదు వాపస్ తీసుకోవాల్సిందిగా అప్పటి నుంచే ఆయనపై ఒత్తిళ్లు వస్తున్నాయని సత్యవర్ధన్ సోదరుడు కిరణ్ స్పష్టం చేశారు. కేసు వాపసు తీసుకుంటే డబ్బులు ఇస్తామని... ఒప్పుకోకుంటే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. "పెద్దవాళ్లతో ఎందుకు పెట్టుకుంటార్రు అని వజ్ర కుమార్ అనే వ్యక్తి చాలాసార్లు పరోక్షంగా హెచ్చరించారని... కొమ్మా కోటి, రామకృష్ణ, వీర్రాజు తదితరులు తన సోదరుడిని, తల్లిదండ్రులనూ బెదిరించారని కిరణ్ తెలిపారు. ఈనెల 10వ తేదీన తన సోద రుడిని బలవంతంగా కారులో తీసుకెళ్లారని ఫిర్యాదు చేశారు. కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సత్యవర్ధన్‌ను రక్షించాం. ఆయనను విశాఖ పట్నం నుంచి విజయవాడకు తీసుకు వచ్చాం. అని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. వంశీతోపాటు మిగిలిన ఇద్దరు నిందితులను 15 రోజులు రిమాండ్‌కు పంపించాలని కోరారు. ఆయన తరపున దాఖలైన బెయిల్ పిటిషన్లు తిరస్కరించారు.

## బెస్ట్ సిఎంలలో చంద్రబాబు..4

>> త్రి పార్థసారథి మీడియాకు తెలిపారు. ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ప్రతిష్టాత్మక ఓ జాతీయ పత్రిక నిర్వహించిన సర్వేలో చంద్రబాబు నాయుడు నాలుగో స్థానంలో నిలవడం మాకు గర్వకారణం. కేవలం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే ఐదో స్థానం నుంచి ఆయన నాలుగో స్థానానికి చేరుకోవడం సంక్షేమం కోసం ఆయన పడుతున్న శ్రమ, ప్రగతి సాధించడానికి పట్టుదలతో పనిచేస్తున్న తీరుకు నిదర్శనంగా నిలుస్తుంది.



శుక్రవారం బెంగళూరులో అంతర్జాతీయ మహిళాసదస్సును ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో రవిశంకర్

### వల్లభనేని వంశీపై కేసు

## పకడ్బందీగా డీల్ చేస్తున్నాం: విజయవాడ సిపి

**విజయవాడ ఫిబ్రవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసు కస్టడీకి తీసుకుంటామని విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. వల్లభనేనిపై కేసులు చట్టప్రకారం నమోదయ్యాయన్నారు. ఫిర్యాదుదారులు పూర్తి సాక్ష్యాధారాలు అందించారన్నారు. ఆయనను అన్ని అంశాలపై పోలీసు కస్టడీకి తీసుకుని విచారిస్తామన్నారు. దీని కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ కేసులో మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేస్తాం. కేసుకు సంబంధించిన పూర్తి ఆధారలు మా వద్ద ఉన్నాయి. నేరం ఎలా జరిగిందనే దాని విషయంలో సాంకేతిక అంశాలపైనా దృష్టి పెట్టాం. టెక్నాలజీ నుంచి ఎవరూ తప్పించుకోలేరు. కేసును పకడ్బందీగా డీల్ చేస్తున్నాం అని సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. వల్లభనేని వంశీని విజయవాడ పోలీసులు గురువారం తెల్లవారు జామున హైదరాబాద్‌లో నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ వ్యవహారంలో వంశీతోపాటు మరికొందరిపై విజయవాడలోని పటమట పోలీస్‌స్టేషన్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో వంశీని అరెస్ట్ చేసి విజయవాడ తీసుకొచ్చారు. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో నగరంలోని జిల్లా జైలుకు తరలించారు.

# ఇ-స్పోర్ట్స్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు

>> ర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు.. ఈ మౌలిక సదుపాయాలు కేవలం క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, యువత అభివృద్ధి సమాజంతో అనుసంధానం చేస్తూ అవకాశాలను అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా పట్టణాలు/నగరాలలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాలు లేవని, ఈ నేపథ్యంలో మంత్రి వర్యులు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కొన్ని ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రంలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాల స్థాపన కోసం ప్రతిపాదన బడ్జెట్ ను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి 280.9 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు కు సహకారం అందించాలని, రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటి లో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిల్లీలోనీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఏప్రిల్ నెలలో ఏపీలో పర్యటించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం అందించాలని, రాయచోటిలో రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రత్యేకంగా కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇస్పోర్ట్స్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహాయాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో స్థిరమైన ఇ స్పోర్ట్స్ వ్యవస్థను నెలకొల్పడానికి రాబోయే నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి 255 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని మంత్రి కోరారు. తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఇస్పోర్ట్స్‌కు కేంద్రంగా చేయాలనే లక్ష్యంగా పని చేయడానికి వెసులుబాటు ఉంటుందని తెలిపారు. క్రీడల జాబితాలో ఇస్పోర్ట్స్ చేర్చబడిందని, ఇ స్పోర్ట్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు అందుతున్నాయని తెలిపారు.

## పీలేరులో యువతిపై దాడిని ఖండించిన సిఎం చంద్రబాబు

### నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశం

**విజయవాడ, ఫిబ్రవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం పేరంపల్లి గ్రామంలో యువతిపై కామోన్మాది యాసిడ్ దాడిని సీఎం చంద్రబాబు ఖండించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

**దోషులను కఠినంగా శిక్షిస్తాం: హోంమంత్రి అనిత**
పేరంపల్లి గ్రామ యువతిపై కామోన్మాది యాసిడ్ దాడి ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నిందితులను వదిలేదన్నారు. ఘటనకు పాల్పడిన యువకుడిపై కఠిన చర్యలుంటాయన్నారు. తాను బాధితు రాలిని కుటుంబానికి కలుసు కుంటానని వివ రించారు. బాధితురాలు కుటుంబానికి ఆండగా ఉంటామన్నారు.

## ప్రత్యేక రక్షణ చట్టం

>> వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 201419 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-02-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
తదియ రా.11.53
ఉత్తర రా.1.38
వర్జ్యం : ఉ.7.05-8.51
దు.ఉ.6.43-8.17
శుభసమయం : ఉ.8.30-9.00
సా.5.40-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులు సకాలంలో పూర్తి.

**వృషభం :** గృహం, వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రయాణాలు.

**మిథునం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. ఉద్యోగాలలో ప్రమోషనులు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. స్వల్పధనలాభం.

**సింహం:** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. వాహన సౌఖ్యం.

**కన్య :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ఆరోగ్యం జాగ్రత్త.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో స్వల్పమార్పులు చోటు చేసుకొంటాయి. ప్రముఖుల కలయిక.

**ధనుస్సు:** మీ ఆశలు నెరవేరే సూచనలు కనబడుట లేదు. జాగ్రత్తలు అవసరం.

**మకరం:** శ్రమపడ్డా ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

**కుంభం:** నూతన ప్రయత్నాలు కలిసివస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

15-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 14 పేజీలు: 14 వెల: 6.50

వల్లభనేని వంశీపై కేసు పకడ్బందీగా డీల్ చేస్తున్నాం: విజయవాడ సిపి 2లో

మహాకుంభమేళాకు ప్రత్యేక రైళ్లు 5లో

## వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

పలు ద్వైపాక్షిక అంశాలపై ఉభయుల మధ్య సుదీర్ఘ చర్చ

భారత్‌ను మిత్రదేశం అంటూనే వడ్డింపులకు వెనుకాడని ట్రంప్

రక్షణరంగ కొనుగోళ్ల ఒప్పందంపై సంతకాలు

భారత్‌కు 5వ తరం యుద్ధవిమానాల సరఫరాకు అమెరికా అంగీకారం



శుక్రవారం వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# బంధం పటిష్టం

## అమెరికాలో భారత్ ఫార్మారంగ విస్తరణకు

# పరస్పరం అంగీకారం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** భారత్ అమెరికాలమధ్య ద్వైపాక్షిక బంధాన్ని మరింతముందుకు తీసుకుపోవడంతోపాటు వాణిజ్యం, రక్షణరంగం, పెట్టుబడులు, ఇంధనం, సృజనాత్మకత, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై రెండుదేశాల అధినేతలు కీలక అవగాహనకు వచ్చినట్లు ఇరుదేశాల అదినేతలు ప్రకటించారు. శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో భేటీ అయిన తర్వాత ప్రధాని మోడీ, ట్రంప్ ఇరువురూ కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా కాంపాక్ట్ కార్యాచరణ అమలుకు ఇరుదేశాలు అంగీకరించాయి. అయితే సుంకాలపరంగా మాత్రం ట్రంప్ వెనక్కి తగ్గలేదు. తమపై ఎక్కువ సుంకాలు విధించేదేశాలకు ప్రతిగా సుంకాలు విధిస్తామని, తక్కువ సుంకాలు విధించే దేశాలకు తక్కువగానే పరస్పర సుంకాలు విధించడం జరుగుతుందని చెప్పారు. దీనితో ఇపుడు ఇరుదేశాల్లో దిగుమతయ్యే ఉత్పత్తులపై అదనపు సుంకాలు పడేపరిస్థితి ఏర్పడింది. ఎంత మిత్రదేశం అయినప్పటికీ కూడా పరస్పర పన్నులపరంగా తగ్గేది లేదని ట్రంప్ సున్నితంగా తేల్చిచెప్పేసారు. మా మిత్రదేశం ఎలా స్పందిస్తే అదేరీతిలో స్పందిస్తామని, భారత్ అయినా మరే దేశం అయినా సరే మాపై తక్కువ సుంకాలు విధిస్తే మేంకూడా అలాగే కొనసాగుతామని, ఎంతశాతం పన్నులు వేస్తే మేం కూడా అంతే స్థాయి సుంకాలు విదిస్తామని ట్రంప్ స్పష్టంచేసారు. ఇపుడుమాముందు ఐరోపా కూటమి సమస్యాత్మకంగా ఉందని, కనీవినీఎరుగని స్థాయిలో సుంకాలు వేస్తున్నారని చాలా >>2

మోడీకి ట్రంప్ అపురూప కానుక 2లో



శుక్రవారం పళనిలో మురగన్ స్వామి ఆలయంలో వేదపండితుల ఆశీస్సులు స్వీకరిస్తున్న పవన్

## పళని నుంచి తిరుమలకు

# రవాణా సౌకర్యం కల్పిస్తా

## పళని మురుగన్ సన్నిధిలో డి.సిఎం పవన్

### కొనసాగుతున్న ఆధ్యాత్మిక యాత్ర

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శనలో భాగంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల షష్ట షణ్ముఖ క్షేత్రాల పర్యటనలో శుక్రవారం పళనిలోని సుబ్రహ్మణ్యస్వామి దర్శనానికి విచ్చేశారు. జ్ఞానం సర్వసిరుల మూలం. విశ్వాన్ని చుట్టి వచ్చే విషయంలో తన సోదరుడు విఘ్నేశ్వరుడి చేతిలో ఓడి జ్ఞాన సంపన్నత కోసం ఆది దంపతుల >>2

## బిసి వర్గాల సంక్షేమానికి

# ప్రత్యేక రక్షణ చట్టం

### విద్యార్థుల హాస్టళ్లలో సమస్యలు తలెత్తకూడదు..

### బిసిలపై దాడులు చేస్తే శిక్షపడేలా చర్యలు

### అవసరమైతే మరిన్ని దోభీఘాట్లు

### సమీక్షలో సిఎం చంద్రబాబు



శుక్రవారం బిసి సంక్షేమంపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి సవిత, అధికారులు

**విజయవాడ,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక సంరక్షణ చట్టం తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించలేదని, రూ.18కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవవారం నాటికి పూర్తవ్వాలన్నారు. ఈ సమావేశంలో ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛార్జెస్‌కు సంబంధించి రూ.185.27కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదేవిధంగా కాస్మొటిక్ బిల్లులు రూ. 29కోట్లు చెల్లించాలని ఆదేశించారు. హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్‌బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మ కూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు**

బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 201419 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బడ్జెట్‌లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తిచేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. వైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ >>2

## యువతిపై యాసిడ్ దాడి



యాసిడ్ దాడికి పాల్పడిన గణేష్ (ఫైల్)

### అన్నమయ్య జిల్లాలో దారుణఘటన

### పోలీసుల అదుపులో నిందితుడు

### ఘటనపై ముఖ్యమంత్రి ఆరా

**మదనపల్లె/గుర్రంకొండ, ఫిబ్రవరి 14 ప్రభాత వార్త :** ప్రేమికుల దినోత్సవం రోజు అన్నమయ్యజిల్లా గుర్రంకొండలో అమానుషం ఘటన చోటు చేసుకొంది. మదనపల్లెకు చెందిన యువకుడు గణేష్ గుర్రంకొండకు చెందిన యువతిపై యాసిడ్ దాడికి పాల్పడి కత్తితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌లు స్పందించి నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. యాసిడ్ దాడిలో గాయపడ్డ యువతి (23) మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొందుతుంటే శుక్రవారం రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు పరామర్శించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు గుర్రంకొండ మండలం నడింఖండ్రిగ పంచాయితీ ప్యారంపల్లెకు చెందిన జనార్థన్, రెడ్డమ్మ దంపతుల కుమార్తె (23) డిగ్రీ పూర్తి చేసి మదనపల్లెలో ఓ ప్రైవేటు బ్యూటీపార్లర్‌లో పని చేస్తోంది. ఆమెకు పీలేరుకు చెందిన యువకుడితో ఈనెల 7న వివాహ నిశ్చితార్థం చేశారు. ఏప్రిల్ 29న వివాహం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. అయితే మదనపల్లె పట్టణం అమ్మచెరువుమిట్టకు చెందిన టిడిపి నాయకులు ఎస్.మురళీ కుమారుడు గణేష్ తనను ప్రేమించాలంటూ ఆమె వెంట ఏడాదన్నరగా తిరుగుతున్నట్లు వెల్లడించారు. దీనికి ఆమె అంగీకరించలేదు. ఈ క్రమంలో ఆమెకు వివాహం నిశ్చయం అయ్యిందని >>2

# 'స్వచ్ఛాంధ్ర'వైపు కదులుదాం..

**విజయవాడ. ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సిఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.ఏ కార్యక్రమానికైనా లక్ష్యంపెట్టుకోవడమే కాదన్నారు.వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా ఈ నెలలో సోర్స్ రీసోర్స్ అనే అంశాన్ని థీమ్‌గా తీసుకున్నారు. మన మూలాలు మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశించే లక్షయాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు, బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో, ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని, పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థినుంచి నాయకుల >>2

**స్కూళ్లు, ఆఫీసులు, పరిశ్రమలు, పని ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహణ**

**14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంక్‌లు: సిఎం చంద్రబాబు**



# ఇ-స్పోర్ట్స్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు

### రాష్ట్రంలో కొత్తగా 'ఖేలో ఇండియా సెంటర్'

### కేంద్రమంత్రి మాండవీయతో రాష్ట్ర క్రీడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో అడుగులు వేస్తున్నామని మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.ఇప్పటికే అత్యుత్తమ నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరణ వంటి అంశాలు కూటమి ప్రభుత్వం హయంలో జరిగాయన్నారు. రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా,యవజన,క్రీడా శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్రమంత్రి మాండవీయను కలిసి పూల బొకేతో సత్కరించారు. యువతకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారాలు అందించాలని కోరారు.

రాష్ట్రంలో క్రీడా సముదాయం ఏర్పాటు ద్వారా, 'మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్ బాల్ ఫీల్డ్, స్విమ్మింగ్ పూల్' వంటి సౌక >>2



# వల్లభనేని వంశీకి 27దాకా రిమాండ్

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌కు విజయవాడ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు కిడ్నాప్ కేసుపై 14 రోజులు రిమాండ్ విధించింది. దీంతో వంశీని పోలీసులు విజయవాడ హనుమాన్ పేటలోని జిల్లా కారాగారానికి తరలించారు. జిల్లా కారాగారంలో 14 రోజుల పాటు ఈనె ల 27 వరకురిమాండ్ ఖైదీగా ఉండనున్నారు. రిమాండ్‌ఖైదీగా నెంబర్ కేటాయించి అధికారులు జైలు గదిలోకి పంపారు. జైలుకు వచ్చే ముందు సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో పోలీసులు వంశీ వేలి ముద్రలు, ఐరీష్ తీసుకున్నారు. బెదిరింపులు, కిడ్నాప్ కేసులో వంశీ అరెస్టు కోసం అదనపు డీసీపీ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విజయవాడ నుంచి బుధవారం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లింది. వీరు గురువారం ఉదయం 6.30 గంటలకు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. గచ్చిబౌలి మైహోం భుజాలో నివసిస్తున్న వల్లభనేని వంశీని అరెస్టు చేయాల్సి ఉందని, తమకు ఎస్కార్ట్ ఇవ్వాలని కోరారు. కేసు వివరాలను వారికి తెలిపారు. దీంతో రాయదుర్గం ఠాణా నుంచి ఒక ఎస్ఐతోపాటు మరో ఐదుగురు పోలీసులు విజయవాడ పోలీసులకు తోడుగా వచ్చారు. నేరుగా... మైహోమ్ భూజా డి బ్లాక్‌లో 11వ అంతస్తులో ఉంటున్న వంశీ ఫ్లాట్ వద్దకు చేరుకున్నారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించారనే ఆరోపణలతో మీపై పటమట పోలీసు స్టేషన్‌లో భారత న్యాయ సంహితలోని సెక్షన్లు 140 (1), 308, 351(3), రెడ్‌విత్3(5)తోపాటు సెక్షన్ 3(2) ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదైంది. క్రైమ్ నంబర్ 86/2025 కేసులో మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం అంటూ వంశీకి నోటీసు ఇచ్చారు. దాన్ని చదివిన తర్వాత పోలీసులతో వంశీ కొద్దిసేపు వాదనకు దిగారు. ఆ తర్వాత ఎక్కువ హడావుడి చేయకుండానే పోలీసుల వెంట వచ్చేందుకు అంగీకరించారు. గురువారం ఉదయం 7 గంటలకల్లా వంశీ అరెస్టు ప్రక్రియ ముగిసింది. మధ్యాహ్నం 12.40 గంటలకు భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ వంశీని మరో వాహనంలోకి మార్చారు. ఆయనను పటమట పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తారని కొంతసేపు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు తీసుకెళ్తారని మరికొంతసేపు ప్రచారం జరిగింది. అయితే..అనుహ్యంగా వంశీని మధ్యాహ్నం 1.10 గంటలకు కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.

కృష్ణలంక పోలీసు స్టేషన్‌లో వంశీని నలుగురు అధికారులు ఎనిమిది గంటలపాటు సుదీర్ఘంగా విచారించారు. సత్యవర్ధన్ జోలికి ఎందుకు వెళ్లారు? అతడిని ఎలా ట్రాప్‌చేశారు? అంటూ పలు కోణాల్లో ప్రశ్నలు సంధించారు. వాటన్నింటికీ తెలియదు..తెలియదు అని ఆయన సమాధానం ఇచ్చినట్టుగా తెలుస్తోంది. అనంతరం రాత్రి 9.15 గంటలకు వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు ముగిసిన >>2



## 4 బెస్ట్ సిఎంలలో చంద్రబాబు..

### మంత్రి కె.పార్థసారథి

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు నాలుగవ స్థానంలో నిలిచారని ఏపీ సమాచార పౌరసంబంధాల మం >>2

వార్త

కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనపడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.

-కె.స్టాన్‌స్లావిస్కి

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే


మాదక ద్రవ్యాల వ్యసనం వినాశానికి దారితీస్తుందని దానిని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు చెప్తున్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైయేళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాలసంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులోవారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతున్నారు.అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడంలేదు. ఇక్కడా అక్కడా అని కాదు. దేశమంతా విస్తరిస్తున్నది. ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా మాదకద్రవ్యాల వినియోగం,వ్యాపారం ఒక సవాలుగా మారిపోయింది.మాదకద్రవ్యాల ముఠా ప్రమాదకరంగా తమ సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదకద్రవ్యాల అక్రమరవాణా వ్యాపారం లక్షల కోట్లల్లోకి చేరిందని అనధికార వర్గాలు చెబుతున్నాయి. ఇది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్ ఇతర గల్ఫ్‌దేశాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. భారత్‌లో కూడా పరిస్థితి ఇందుకు విరుద్ధంగా లేదు. నార్కోటిక్ నియంత్రణ బ్యూరో పోలీసులు కలిపి గత యేడాది దాదాపు పదిహేడువేల కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను పట్టుకున్నాయి. భారతదేశ చరిత్రలో ఇదోక రికార్డు అనికేంద్ర హోంమంత్రి ఇటీవల బహిరంగంగానే ప్రకటించారు. 2004-14 మధ్య కాలంలో దేశీయంగా మూడు లక్షల అరవైమూడువేల కిలోల మత్తుమందు పట్టుకోగా 2014-24 మధ్య పదేళ్ల కాలంలో అది ఇరవైనాలుగు లక్షల కిలోలకు పెరిగిందని హోంమంత్రి వెల్లడించారు. కానీ పోలీసులకు, నార్కోటిక్ విభాగానికి పట్టుబడుతున్నది, వినియోగం అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. భారతదేశాన్ని 2047 నాటి కల్లా మత్తుపదార్థాలరహితంగా మార్చడానికి అందరూ కృషి చేయాల్సి ఉందని కేంద్ర పెద్దల లక్ష్యం కనుచూపు మేరలో నెరవేరే అవకాశాలు కన్పించడం లేదు. ఆన్‌లైన్ నిపుణులు, క్రిప్టోకరెన్సీ, చివరకు డ్రోన్ల ద్వారా, డార్క్ నెట్ ఉపయోగించి వీటి రవాణా పెంచుకుపోతున్నారు. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్,అఫ్ఘాన్, టర్కీ దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. దేశంలో ప్రతి ఇరవై మందిలో ఒకరు ఆల్కాహాల్, ప్రతి నలభైమందిలో ఒకరు ఈ మత్తుపదార్థాలకు అలవాటుపడుతున్నారని అనేక అనర్థాలకు దారి తీస్తున్నట్లు అధ్యయనాలు వివరిస్తున్నాయి. ఇవి మెదడు, గుండె, జీర్ణాశయం, కాలేయం వంటి శరీరభాగాలపై ప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులవుతున్నారు. అన్నింటి కంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనంచేసుకుంటున్న యువత భారీగానే ఉన్నట్లు చెప్తున్నారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, కజికిస్థాన్ లాంటి దేశాల్లో నిషేధిత మందులను దాదాపు ముప్పైకోట్ల మంది వాడుతున్నట్లు అంచనా. ఇక థాయిలాండ్, కాంబోడియా, మయన్మార్, మాఫియా రాజ్యత్రయంగా రూపాంతరం చెందాయి. ఆ దేశాల నుంచి అనేక రహస్యమార్గాల ద్వారా బంగ్లాదేశ్ చేరుకొని అక్కడ నుండి సరిహద్దులు దాటి భారత్‌లోకి చేరవేస్తున్నారు.నగరాల శివారులలోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. పట్టణాలు, నగరాల్లోని పిల్లలను మాదక ద్రవ్యాల మాఫియా ముఠాలు లక్ష్యంగా చేసుకొని వాళ్లను ఒకవ్యూహం ప్రకారం ఉచ్చులోకి దించడంద్వారా వ్యాపా రాన్ని విస్తరించుకుంటున్నది. సూట్‌కేసులు, బ్యాగులు, కొరియర్ ప్యాకేజీలు, చివరకు ప్రయాణీకుల కడుపుల్లో దాచుకున్న ప్లాస్టిక్ సంచుల ద్వారా రవాణా చేయడానికి కూడా తెగబడుతున్నారు. ఇటీవల కాలంలో నిఘాను తప్పించుకోవడానికి బొగ్గుపొడి, ఐరన్ ఆక్సైడ్ తదితరాలు కలిపి నల్లకుకేన్ రవాణా చేయడం కూడా ఎక్కువైంది. గత డిసెంబరులో అండమాన్ దీవులకు సమీపంలో ఒక చేపల పడవ నుంచి భారత్ కోస్ట్‌గార్డు సిబ్బంది ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా విలువైన ఐదున్నర టన్నుల మెథామ్ ఫైటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ పోర్‌బందర్ సమీపంలో ఒక నౌక నుంచి ఏడువందల కిలోల మెథామ్ ఫైటమైన్ స్వాధీనం చేసుకున్నారు.ఇంత ప్రమాద కరంగా విస్తరిస్తున్న ఈ మాదకద్రవ్యాలను, రవాణాను, వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ఆశించిన ఫలి తాలు ఇవ్వలేకపోతున్నాయి. దాడులు చేసి పట్టుకోవడమో, ఆకస్మిక తనిఖీల్లో బయటపడినప్పుడు కేసులుపెట్టి చేతులు దులుపు కుంటున్నారు. కేసుల్లో శిక్షలుపడినవారు జైలుకు వెళ్లి శిక్ష అనుభవించి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ముఖ్యంగా నైజీరియన్లు పెద్దఎత్తున పట్టుబడుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నా పెద్ద ఎత్తున అరెస్టులు చేస్తున్నా ఈవ్యాపారం మాత్రం ఆగడం లేదు.ఇందులో కొందరు సినీప్రముఖుల ప్రమేయం ఉన్నట్లు కూడా వార్తలువచ్చాయి. ఏదిఏమైనా యువత భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈమాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపినిర్మూ లించాల్సిన సమయమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు, అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.

ఓ మర్రిగింజ మహావృక్షమైనట్టే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహా ఫలితాలు ఇస్తుంది.



డ్రాయిడెన్

ఉత్తముల్ని గౌరవించడం, సేవకుల్ని దయతల్చడం, శత్రువుల్ని క్షమించడం అభివృద్ధికి ఆధారాలు.



జీన్ ఫ్రాగనార్డ్

# నేర చరితులను తిరస్కరించలేమా?

**తాము చేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయనే అనుమానంతో, పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి, నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటకలిపిన కొన్ని పార్టీలకు చెందిన కొందరు నేతల అరాచకాలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్పడుతున్నాయి. అందులో భాగంగా నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలేకాదు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు, మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన తరుణమిది. ప్రజలు కూడా ఆలోచించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించలేకపోతే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు. బడిత కలవాడిదే బర్రె అన్నట్లుగా నేర చరితులదే రాజ్యమవుతుంది. అరాచకం ప్రబలిపోతుంది.**

**దామెర్ల సాయిబాబ**

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు, కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకొని దేశప్రజలకు దిశ, దశ నిర్దేశించాల్సిన ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ఏనాటి నుంచో ఆందోళనలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. దేశ అత్యున్నత న్యాయస్థానం మొన్న సోమవారం నాడు మరొకసారి ఈ విషయంలో ఆవేదన వ్యక్తంచేసింది. దేశ రాజకీయాలు నేరమయమైపోతున్నాయని, ఇది దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య అని వ్యాఖ్యానించింది. ప్రధానంగా క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వ్యక్తులు తిరిగి పార్లమెంటు, శాసన సభల్లోకి ప్రవేశిస్తుండడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. నేరచరిత ఉన్న నేతలు పార్టీలు నడపకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపైఉందని స్పష్టం చేసింది. గత ప్రజాప్రతినిధులపై ఉన్న క్రిమినలను త్వరగా విచారించడంతోపాటు న్యాయస్థానాల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి జీవిత కాలం నిషేధం విధించాలని న్యాయవ్యాధి అశ్వనీ ఉపాధ్యాయ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వాజ్యంపై జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారించింది. ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని ఎనిమిది,తొమ్మిది సెక్షన్ల చెల్లుబాటుపై పిటిషనర్ వ్యక్తం చేసిన అభ్యంతరాలపై మూడువారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ఈ సందర్భంగా న్యాయమూర్తులు కొన్ని కీలక ప్రశ్నలు సంధించారు. ఒకసారి దోషిగా తేలిన తర్వాతదాన్ని హైకోర్టు కూడా నిర్ధారించిన పిదప తిరిగి పార్లమెంటుకు, శాసనసభకు, రాజకీయ నేతలు ఎలా వస్తారనేది ప్రశ్నించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి అవినీతి కేసుల్లో కానీ, విశ్వాస ఘాతకుడి కేసులో దోషిగా తేలితే సర్వీసులో కొనసాగడానికి పనికిరాడు, కానీ అతను మంత్రిగా కొనసాగవచ్చు అంటూ వ్యాఖ్యానించింది. ఇప్పుడే కాదు ఐదేళ్ల క్రితం కూడా సుప్రీంకోర్టు నేరమయ రాజకీయాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శక సూత్రాలు కూడా జారీ చేసింది. భారత దేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టంతెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీంకోర్టు ఆనాడే వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హత వేటు వేయాలని పబ్లిక్ ఇంట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ, మరొక బిజెపి నాయకుడు తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ఆనాడే ఈవ్యాఖ్యలుచేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్త చట్టం కోసం భారత ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారని ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగ బద్ధమైన పాలనలో జీవించాలన్న ఆకాంక్షను సమాజం వ్యక్తం చేస్తున్నదని ఐదుగురు సభ్యులతోకూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయాలు నేరమయం కావడం ప్రజాస్వామ్య వెన్నులో వణుకు పుట్టిస్తుందని, రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తున్నదని, చివరకు ప్రభుత్వమూలాలపై కూడా దాడి చేస్తున్నదని, నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్టవేయవచ్చునని అభిప్రాయపడింది.అర్థబలం, అంగబలం, అన్నింటికంటే గొప్ప శక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందంటూ ఈ విషయంలో చట్టంచేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలి పెట్టింది. ఈ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలు కూడా

## ఒక్క మాట

సుప్రీం జారీచేసింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సమర్పించే దరఖాస్తుల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసు వివరాలను పేర్కొనడమే కాక ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించింది. అయినా పరిస్థితుల్లో పెద్దగా మార్పు కన్పించడం లేదు. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారు కేసుల విచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులుగానే కొనసాగుతున్నారు. ప్రజాస్వామ్యవాదులు దీన్ని అడ్డుకొనేందుకుఎన్ని ప్రయత్నాలు చేసినా, న్యాయస్థానాలు మరెన్నిసార్లు మందలించినా రాజకీయాల్లో నేరచరితులు రానురాను పెరిగిపోతున్నారు. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాల నుండి నేరచరితులను దూరంచేయాలనే నినాదం చాలాకాలంగా వినిపిస్తున్నది. 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టుకోవడానికి ప్రజలు ఏమనుకుంటారో ననే జంకు,భయం ఆనాటి నేతల్లోఉండేది. కాలంతోపాటు పరిస్థితులు కూడా మారిపోయాయి. నేరచరితులను నేరుగా రాజకీయాల్లోకి దింపే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇది ఎంతోకాలంగా గౌరవప్రదంగారాజకీయమే జీవనంగా సాగించే కొందరునేతలకు మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలు తెంచుకుంటూ బయటపడుతున్నది. నేరచరితులను దూరం పెట్టాలనే విషయంలో గతంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒక దశలో ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు వివిధరాజకీయ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను బయటపెట్టాయి.కానీఆయా పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. అప్పట్లోనేఒకసారి ఈ విషయం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారారాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమపార్టీ నిర్ణయించినట్లు బహిరంగంగానే ప్రకటించారు. ఆతర్వాత ఆదిలాబాద్ జిల్లాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారుకదా,అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నకు ఎన్టీఆర్ స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్నివజ్రంతోనే కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాల'ని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునోకాదో కానీ తమ పార్టీ తరపున పోటీ చేసేవారిలో కొందరు దుష్టులున్నారని ఎన్టీఆర్ తేల్చేశారు. ఇది ఆయన చుట్టూ వేదికమీద ఉన్న ఆనాటి కొందరు తెలుగుదేశం నేతలకు కొంతఇబ్బంది కలిగించింది. కానీ వాస్తవంగా చూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికి నూరుపాళ్ల నిజం. ఇలా ఒకరినిచూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు. నేరచరితుల నినాదం కేవలం తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతున్నదే తప్ప రాజకీయాల్లోకి వారిని రానీయకుండా నిరోధించలేకపోతున్నారు. కులం, డబ్బుతోపాటు నేరచరిత కలిగిన అభ్యర్థిత్వాలు పార్టీలు పరిశీలనలోకి తీసుకుంటున్నాయి. అలాంటి వారిని రెడ్‌కార్పెట్‌తో పార్టీలోకి స్వాగతం పలుకుతున్న సందర్భాలు కూడా లేకపోలేదు.కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బును తిరిగిరాబట్టుకోకుండా ఉంటాడా? ప్రజాస్వామాన్ని దోచుకోకుండా ఎలా ఉండగలుగుతారు? అందుకే రాజకీయాలు సామాన్య కార్యకర్తలనే కాకుండా ఆదర్శవిధానాలు, నీతినిజాయితీలకు కూడా దూరంగా నెట్టబడుతున్నాయి. గెలుపుగుర్రాల కోసం పార్టీలు కూడా అన్వేషిస్తున్నాయి. ఏమిచేసైనా మరెన్ని తప్పులకు పాల్పడైనా విజయం దక్కించుకోగలడనే నమ్మకంతో టిక్కెట్లు కేటాయించే దుష్టసంప్రదాయానికి రాజకీయం దిగజారింది. తాము చేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి,నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటకలిపిన కొన్ని పార్టీలకు చెందిన కొందరు నేతల అరాచకాలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్పడుతున్నాయి. అందులో భాగంగా నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలే కాదు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు,మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన తరుణమిది. ప్రజలు కూడా ఆలోచించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించలేకపోతే ప్రజాస్వామ్యఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు. బడిత కలవాడిదే బర్రె అన్నట్లుగా నేర చరితులదే రాజ్యమవుతుంది. అరాచకం ప్రబలిపోతుంది. ●

# అణుశక్తిని పెంచుకునే దిశగా ఉత్తర కొరియా

**కనుమ ఎల్లారెడ్డి**

డొనాల్డ్ ట్రంప్ అధికారం స్వీకరించిన తరువాత ప్రపంచ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మెక్సికో, కెనడా దేశాలపై సుంకాలు విధించడం, పనామా కాలువను స్వాధీనం చేసుకోవడం ఒక ఎత్తు అయితే మరోవైపు తమకు దక్షిణ కొరియా, జపాన్, అమెరికాలతో ముప్పు ఉందని, తమ దేశ భద్రతకు, సార్వభౌమాత్వాన్ని రక్షించుకొనుటకు మా అణుశక్తిని బలోపేతం చేసుకుంటామని కిమ్ తేల్చి చెప్పారు. ఆసియా దేశాలైనా జపాన్, దక్షిణ కొరియాలతో అమెరికా త్రైపాక్షిక సంబంధాలు కలిగి ఉండటం కిమ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఇది చాలా ప్రమాదకరమని, దక్షిణ కొరియాతో మాకు సంబంధాలు అంతంతమాత్రమేనని, దాడికి ప్రతి దాడి ఉంటుందని అందు నిమిత్తమే దశల వారీగా మా అణుశక్తిని బలోపేతం చేస్తామని కొరియన్ పీపుల్స్ ఆర్మీలో ప్రకటించారు. తమ సైనికులు రష్యాకు బాసటగా నిలుస్తున్నారని, రష్యా తన భద్రతను కాపాడుకోవటానికి శక్తి యుతంగా పోరాడుతుందని దాదాపు మూడు సంవత్సరాల నుంచి ఈ యుద్ధం ఎడతెరిపిలేకుండా కొనసాగుతోందని, ఉక్రెన్‌కు అమెరికా, దాని మిత్రదేశాలు ఆయుధాలు చేరవేయటమే ప్రధాన కారణం. అందుకు మేము కూడా ఇతోధికంగా రష్యాకు సహాయ పడవలసి వచ్చిందని కిమ్ చెప్పడం గమనార్హం. ఒక్క రోజులో యుద్ధాన్ని ముగిస్తాను అన్న వ్యక్తి ఆ దిశలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ట్రంప్ దృష్టి అంతా దేశాలపై సుంకాలు విధించటం, అమెరికాలో అక్రమ వలసలు వచ్చిన వారి




పైనే ఉంది. ముందు రష్యా, ఉక్రెన్ యుద్ధం ఆగాలి అందుకు ట్రంప్ చర్యలు తీసుకోవాలి. ఉత్తర కొరియాతో సంబంధాలు మెరుగుపరచుకోవాలి. అమెరికా వల్లనే మా ఆయుధ సామాగ్రిని పెంచుకోవాలనే, మేము అణుశక్తిని ధృడతరం చేస్తాం. ఇందుకు ఎవరికీ భయపడం. అణు నిరోధక సంధి (కంప్రెహేన్సివ్ టెస్ట్ బ్యాన్ ట్రీటి )అమలులో ఉన్నా మా దేశ రక్షణ కోసం మేము అణుధార్మిక శక్తిని వీడం అన్న దిశలో ఉత్తరకొరియా ఉంది. ఇటీవలే పలు డ్రోన్లు కూడా ఉత్తరకొరియా ప్రదర్శించింది. దానికి జడిసే దక్షిణ కొరియా అమెరికాతో స్నేహ హస్తం చాపింది అని భోగట్టా. దానితో పాటు జపాన్ కూడా చేయి కలపడంతో ఉత్తర కొరియా అప్రమత్తమైంది. ఆసియా దేశాలతోఅమెరికా చేయి కలపడం ఉత్తర కొరియాకు సహించడంలేదు. దేశాలు అణుశక్తిని కలిగి ఉండటం మామూలే. అయితే మితి మీరి అణు ప్రయోగాలు కలిగి ఉండటం ప్రమాదకరమే. సఖ్యత, అభివృద్ధి, సుస్థిరత మా అభిమతం అని అమెరికా, జపాన్, దక్షిణ కొరియా ప్రకటించాయి. అందు నిమిత్తమే మూడు దేశాల కలయిక. మరి ఉత్తర కొరియా ఎందుకు జడుసుకుంటుందో, ఎందుకు అణుశక్తిని బలోపేతం చేయాలి అనుకుంటుందో అంతు పట్టని విషయం. ప్రపంచంలో అన్ని దేశాలు స్నేహ వాతావరణం కలిగి ఉండాలి. దేశాలపై ఆంక్షలు ఉండరాదు, బెదరింపు ధోరణి పనికి రాదు. సహాయ, సహకారాలతో, ఉద్రిక్తతలు వదిలి అభివృద్ధి, ప్రగతి పథంలో దేశాలు పయనించాలని, ఆ దిశ లోనే నేతలు తమ పాలన సాగిస్తారని ఆశిద్దాం. ●

# సిఎం రాజీనామాతో మంటలు తగ్గేనా?



ఎన్.సీతారామయ్య


మణిపూర్‌లో మైతేయిలు, కుకీల మధ్య సోదరభావం రావాలి అప్పుడే శాంతి సామరస్యాలు వెల్లి విరుస్తాయి. దాదాపు రెండేళ్లనాడు హత్యలూ, అత్యాచారాలూ, గృహ దహనాలతో అట్టుడికి ప్రపంచవ్యాప్తంగా మన దేశ పరువు ప్రతిష్ఠలను మంటగలిపిన ఆ రాష్ట్రం 650 రోజులైనా ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. రెండేళ్లుగా భయభ్రాంతులతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న ఆ రాష్ట్ర ప్రజల జీవితంలో ఈ పరిణామం ఇప్పటికిప్పుడు ఎలాంటి మార్పునూ తీసుకురాకపోవచ్చు. శాంతిభద్రతలు ఇప్పటికిప్పుడు గాడిన పడకపోవచ్చుకానీ, హింసాయుత వాతావరణం నెలకొన్నచోట ఓ శాంతి సుమం విచ్చుకునేందుకు దోహదపడవచ్చు. 2023 మే 3న రాష్ట్రంలో ప్రధాన తెగలైన మెయితీలకూ, కుకీలకూ మధ్య రాజుకున్న ఘర్షణలు చూస్తుండగానే కార్చిచ్చులా వ్యాపించగా అధికారిక లెక్కల ప్రకారమే 260 మంది ప్రాణాలు కోల్పోయారు.60,000 మంది ఇప్పటికీ తమ స్వస్థలాలకు వెళ్లలేక సహాయ శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. భద్రతా బలగాల పహారా కొనసాగుతున్నా మెయితీలు, కుకీలు ఒకరి ప్రాబల్య ప్రాంతాల్లోకి మరొకరు ప్రవేశించే సాహసం చేయటం లేదు. అందువల్ల నిరుపేదల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింది. మణిపూర్ హింసాకాండ సాధారణమైనది కాదు. అనేకచోట్ల మహిళలను వివస్త్రలను చేసి, వారిపై అత్యాచారాలకు పాల్పడిన ఉదంతాలు దిగ్భ్రాంతికి గురిచేశాయి. దేశానికి బలమైన రాజ్యాంగం ఉన్నా మణిపూర్లో కొనసాగుతున్న దారుణ హింసను అన్ని వ్యవస్థలూ చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయాయి. అది మన దేశంలో అంతర్భాగమని, అక్కడి ప్రజలు కూడా ఈ దేశ పౌరులేనని గుర్తించనట్టే ప్రవర్తించాయి. గవర్నర్ మొదలుకొని న్యాయవ్యవస్థ వరకూ అందరికందరూ మౌనంగా మిగిలారు. ఇలాంటి సమయాల్లో జోక్యం చేసుకోవాల్సిన కేంద్రం తన కర్తవ్యాన్ని మరిచింది.పోలీసు స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై దాడులకు దిగి తుపాకులు, మందుగుండు ఎత్తుకుపోయిన ఉదంతాలు కోకొల్లలు. రాష్ట్రంలోని రెండు జాతుల వారు కలహించుకుంటున్నప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారు ఒక వర్గాన్ని వెనకేసుకొస్తే ఎంతటి విపత్కర పరిస్థితి ఎదురవుతుందో మణిపూర్లో స్పష్టంగా రుజువైంది. ఆ రాష్ట్రంలో సాయుధదళాల ప్రత్యేక అధికారాల చట్టం అమలును ఉపసంహరించిన తరవాత మెయితీలు మరీ రెచ్చిపోయారు. మెయితీ దళాలు వాహనాలను కూడా వినియోగించడం ప్రభుత్వ పెద్దల ఆశీస్సులకు నిదర్శనం. ఇది అరాచకాన్ని ప్రోత్సహించడమే. రాష్ట్రంలోని కుకీల మీద కక్షకట్టినట్టు ప్రవర్తించడమే. సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్న టేపుల్లో బీరేన్ గొంతు93శాతం సరిపోలిందని ట్రూత్ ల్యాబ్స్ నిర్ధారించిన ఐదురోజుల్లోనే ఆయన





తప్పుకున్నారు. అది ప్రైవేటు సంస్థ కనుక, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ (సిఎఫ్ఎస్ఎల్)లో పరీక్షచేయించాలని సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు చెప్పుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మరి కాస్తంత సమయం సంపాదించి పెట్టారు. కానీ, జస్టిస్ ఖన్నా ఇచ్చింది మూడువారాలగడువే కనుక, సదరు ప్రభుత్వ సంస్థనుంచి ఇందుకు పూర్తివిరుద్ధమైన నివేదిక వస్తే తప్ప సుప్రీంకోర్టు నుంచి బీరేన్‌ను కాపాడటం అసాధ్యం. ఆయన ఆదివాసీవ్యతిరేక, మైతీ అనుకూల వైఖరులు,విధానాలు పూర్తిగా ఆయన సొంతంకాదని, ఢిల్లీపెద్దల రక్షణల మధ్య ఆయన చెలరేగిపోయారని అందరికీ తెలుసు. పోలీసుల సహకారంతో, వారు అందించిన, వారినుంచి దోచుకున్న ఆయుధాలతో వారి వాహనాల్లోనే ప్రయాణిస్తూ మైతీ మిలిటెంట్ గ్రూపులు కుకీలపై అఘాయిత్యాలకు పాల్పడ్డాయన్న ఆరోపణలను ఈ ఆడియో టేపులు నిజమని నిర్ధారిస్తున్న నేపథ్యంలో, రేపు సర్వోన్నత న్యాయస్థానంలో బీరేన్ ఇరుక్కోవడం ఖాయం. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు, కమిటీలకు ఈ టేపులు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో, కుకీ హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ (కోహుర్) సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సివచ్చింది. మణిపూర్‌లో 21 నెలలుగా జరుగుతున్నదేమిటో ఈ టేపులు తేల్చేశాయి. బీరేన్ తప్పుకోవాలని ఆదివాసీ తెగలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నందున, ఇప్పుడు వాళ్లు కాస్తంత శాంత పడవచ్చు. కనీసం ఇప్పుడైనా అందరూ కదిలి క్షతగాత్రంగా మిగిలిన మణిపూర్లో ఉపశమన చర్యలు తీసుకుంటారా? మాయమైన మనుషులు, ధ్వంసమైన ఇళ్లు, ఛిద్రమైన బతుకులు, మానప్రాణాలు తీసే మృగాళ్లు, జీవికకోల్పోయి ఎలా బతకాలో తెలియక కుమిలిపోతున్న కుటుంబాలు మణిపూర్ వర్తమాన ముఖచిత్రం ఇది.అందుకే ఆయుధాలు సమకూర్చుకుని అధికారంలో ఉన్నవారి అండదండలతో ఇన్నాళ్లనుంచీ రెచ్చిపోతున్న ముఠాల ఆటకట్టించటం తక్షణావసరం.వారూ వీరూ తేడా లేకుండా ప్రతీ మిలిటెంట్ గ్రూపునుంచీ ఆయుధాల స్వాధీనం జరగాలి. గాలివార్తలకు గ్రామాలు తగలబడుతూ, అనుమానాలు, భయాల మధ్య పరస్పర అవిశ్వాసంతో ఎవరికివారుగా ఉంటున్న అన్ని తెగలూ, జాతులూ సొంతిళ్లకు చేరి, సయోధ్యతో జీవించగలగాలి. ఇప్పుడు ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరికి అప్పగిస్తారనేది కీలకమైన ప్రశ్న. ముఖ్యమంత్రి పదవిని చేపట్టేవారెవరైనా ప్రస్తుత సంక్షోభానికి చరమగీతం పాడగలిగే సత్తా ఉన్న నాయకుడై ఉండాలి.అల్లర్లకు కారణమైన ప్రధానవర్గాల నేతలను చర్చలకు రప్పించడమే కాదు, రాజకీయ నేతలు, ప్రభుత్వాధికారులతోపాటు పౌరహక్కుల నేతలకూ చర్చలలో ప్రాతినిధ్యం కల్పించడం ముఖ్యం. అంతకంటే ముందు, ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ల నుంచి అపహరించిన, అక్రమంగా కూడగట్టుకున్న ఆయుధాలన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. మైతీలు, కుకీలమధ్య సోదరభావం పాదుగొని, ఇకపై కలసిమెలిసి జీవించేందుకు అవసరమైన చర్యలు చేపడితే, నిరాశ్రయులైన ప్రజలు ధైర్యంగా స్వస్థలాలకు చేరుకోగలుగుతారు. మణిపూర్‌లో శాంతిసుమాలు విరబూసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. అప్పుడే శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి. సంక్షుభిత మణిపూర్ మళ్లీచిగురిస్తుంది.బీరేన్ కారణంగా నిలువుగా చీలిపోయిన సమాజం ఒక్కటికావాలి. ●

# ప్రజావాక్కు



## నేటి ఉచితాలు రేపు డిమాండ్లు

**ఎన్నికలవాగ్దానాలలో** ఉచితాలనుప్రవేశపెట్టి ఓట్లు దండుకోవడం అన్ని పార్టీలకు ఆనవాయితీగా మారిపోయింది. తరువాతి ఎన్నికలలో మరిన్ని ఎక్కువ ఉచితాలను ఇస్తే తప్ప ఓట్లుపడవు. అప్పట్లో ఎవరో కోర్టుకెక్కితే ఉచితాలు మా పరిధిలోకి రావనిచెప్పింది. ఇంట్లో కూర్చుంటే డబ్బు వట్టి పుణ్యాన వచ్చి పడుతుంటే పనులకెవరు వెడతారు. వెళ్ళినా గతంలోయిచ్చే దానిమీద మూడింతలు అడుగుతున్నారు. సోమరులను తయారు చేయడానికే ఉచితాలు అని కోర్టులే అంటున్నాయి. రాష్ట్ర ఖజానాను ఉచితాలు ఖాళీ చేస్తున్నాయి. ప్రభుత్వాలు ఉపాధి కల్పన చేయలేకపోతున్నాయి. దేశం మొత్తం మీద రాష్ట్రపతి పాలన ఒక ఏడాదిపాటు విధించి ఉచితాలను పూర్తిగా ఉపసంహరించాలి.పనిచేసే ఒపిక ఉన్న వారందరికి వయసుతో నిమిత్తం లేకుండా ఏదోఒక ఉద్యోగం చూపించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రాజీనామానే సరైన పరిష్కారం

**ముఖ్యమంత్రి** బెరెన్ రాజీనామాతో మణిపూర్ మంటలు ఇకనైనా చల్లారుతాయ్ అనిపిస్తుంది. అయితే ఒక వ్యక్తి రాజీనామాతో అంత మారిపోతుంది. ముఖ్యమంత్రి స్థానంలోని వ్యక్తేసమాజం నిలువునా చిలడానికి కారణమైనప్పుడు వెనుక కేంద్రంఅండదండలు ఉన్నప్పుడు స్పీకర్ స్థానంలోని వ్యక్తి సహా సొంతపార్టీ నేతలే వెనుకఅడుగు వేసిన నేపథ్యం రాజకీయం బయట పడుతుందని లేదా బజారున పడుతుందని భావించిన అధిష్టానం ఇకనైనా బీరేన్ను తప్పించాలి.

-భారత అవినాష్, జనగామ

## పూర్తి రోజు కాంప్లెక్స్‌లను నిర్వహించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రప్రభుత్వం ప్రతినెలా మూడవశనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు పాఠశాల విద్యా శాఖ ప్రకటించింది. అయితే ఆ రోజు మెడికల్ లీవ్ తప్ప ఎటువంటి సెలవులు ఉపాధ్యాయులు వినియోగించుకోరాదని నిబంధన విధించడం సరికాదు. సెలవులు అవసరమైన ఉపాధ్యాయులు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలి. అదే విధంగా ఉదయం పాఠశాల పూర్తి చేసి మధ్యాహ్నం పిల్లలకు భోజనాలు పెట్టించిన తర్వాత ఒంటి గంట లోపల క్లస్టర్ కు హాజరు కావాలని చెబుతున్నారు. కానీ ఇది సాధ్యం కాని పని.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## కృత్రిమ మేధోవిప్లవం

**రానున్న** కాలం కృత్రిమమేధదే. ప్రపంచాన్ని పాలించబోతోంది. అందుకు తగ్గట్టుగా సన్నద్ధత చూపని దేశం వెనకబడక తప్పదు. అదే సమయంలో దాన్ని విశ్వమానవ శ్రేయస్సుకి పూర్తిగా ఉపయోగపడేలా జాగ్రత్తవహించాలి. అందులో భాగంగా ఏభైకి పైగా దేశాలు కలిసి ఒక సదస్సు ఫ్రాన్స్‌లో నిర్వహించాయి. అందులో ముఖ్య భూమిక భారత్ తీసుకుంది. రెండో సమావేశం భారత్‌లో జరపబోతున్నట్లు ప్రకటించింది. ఎందుకీ సన్నద్ధత అంటే కృత్రిమమేధ సంబంధిత విజ్ఞానం ఏ ఒక్కరి దగ్గరో పోగుపడి వారి స్వార్థానికే ఉపయోగపడేలా కాకుండా అందరికీ అందడానికి.మేలైన పరిశోధనలు జరిగి, ఆ ఫలాలు ఉమ్మడిగా పొందడానికి.ఇంతవరకూ అమెరికా కృత్రిమ మేధ పరిశోధనల్లో ముందుంది. చాట్ జీపీటీ ద్వారా ప్రపంచానికి ఆ విజ్ఞాన ఫలాన్ని పరిచయం చేసినా,పరిశోధన కొనసాగేందుకు వీలైన సమాచారాన్ని, సాంకేతికతను మిగతా దేశాలకు దూరంగా ఉంచింది. లేదా బాగా ఖరీదైన వ్యవహారంగా ఉంచింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయి!

**ఉపముఖ్యమంత్రి** పవన్ కళ్యాణ్ దక్షిణ భారత తీర్థయాత్రలు పూర్తిగా వారి వ్యక్తిగతం! అయితే నలభై అయిదు రోజుల క్రితం ఇకపై నెలలో పద్నాలుగు రోజులు ప్రజల్లోనే ఉంటానని చెప్పారు. కానీ ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నవారు కొంత నిబద్ధత కలిగి ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారు!వారు ముఖ్యమంత్రికి కూడా అందుబాటులో లేదన్నది మరో వార్త. వారు తీవ్రమైన నడుం నొప్పితో ఉన్నారని, తనకు అందుబాటులో ఉన్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు! అయితే సోషల్ మీడియాలో కొంత మంది వారు సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారంటూ ప్రచారం చేశారు! సమాచార లోపం, సరైన వివరణలు లేకుంటే ప్రజలు తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం ఉంది?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## బిసిలకు న్యాయం చేయాలి

**బిసి జనాభా** లెక్కలను పునః పరిశీలిస్తామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పిస్తామని, బిసిలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానికసంస్థల ఎన్నికల నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో మాదిరిగా కాకుండా మాట నిలబెట్టుకోవాలి.

-బూర్గుపల్లి కృష్ణ యాదవ్, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

15-02Pg5exHMNWJQEC.qxd:15-02Pg5exHMNWJQEC.qxd 1/1/02 6:38 AM Page 1



## దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం స్ఫూర్తిదాయకం సిఎం చంద్రబాబు



సంజీవయ్య చిత్రపటానికి నివాళ అర్పిస్తున్న చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమని అన్నారు. ఆ మహనుభావుని జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం తెలుగు జాతికి గర్వకారణమన్నారు. ఆయన దేశసేవను, దళిత జనోద్ధరణను స్మరించు కుందామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సంజీవయ్య పాలన విధానం స్ఫూర్తిదాయక మన్నారు. ఎన్డీఏ కూటమిలో దళితులకు పూర్తి స్థాయి న్యాయం అందించడం జరుగుతుంద న్నారు. వారికి,విద్యా, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యతను ఇస్తా మన్నారు.ప్రతి అంశంలోను వారికి ప్రాధాన్యతను అందిస్తామన్నారు.

## ఆర్థిక వృద్ధికి హస్తకళారంగమే బలమైన ఆధారం

### కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్



కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌కు స్వాగతం తెలుపుతున్న రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ ఆర్థిక వృద్ధిలో వస్త్రకళ రంగం కీలక భూమిక పోషిస్తోందని కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన భారత్ టెక్స్ 2025లో ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యుత్తమమైన హస్తకళ సంప్రదాయాలకు నిలయంగా ఉందన్నారు. ఈ కేంద్రం మన కళాకారుల నైపుణ్యానికి అద్దం పడుతుందన్నారు పరిశ్రమ పునరుద్ధరణ, మార్కెట్ విస్తరణ, స్థిరమైన అభివృద్ధికి అనుగుణంగా, శిల్పకారులను మద్దతు ఇవ్వడంపై . ప్రభుత్వ దృష్టి సారించిందన్నారు. రేఖా రాణి మాట్లాడుతూ భరత్ టెక్స్ వేదిక ద్వారా ఆంధ్రప్రదేశ్ కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం పొందు తారన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌తో అనుసంధానం కావడంతోపాటు, శిల్పకారుల స్థిరమైన అభివృద్ధికి ఈ ప్రదర్శన దోహదపడుతుందని వివరించారు. పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, హస్తకళలు కేవలం సంప్రదాయం మాత్రమే కాదని, వేలాది కుటుంబాలకు జీవనోపాధి మార్గమని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన ద్వారా కళాకారుల మార్కెట్ విస్తరించి వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. భరత్ టెక్స్ 2025లో ఆంధ్రప్రదేశ్ పావిలియన్ సందర్శకులకు అందుబాటులో ఉంటూ, నైపుణ్య కలిగిన శిల్పకారుల ప్రత్యక్ష ప్రదర్శనలు, రాష్ట్ర సంప్రదాయ వస్త్ర సంపదను పరిశీలించిన, ప్రామాణిక హస్తకళ వస్త్రాలను కొనుగోలు చేసే వీలును కల్పించనుంది. రాష్ట్రంలోని వెంకటగిరి, మంగళగిరి, ధర్మవరం, ఉప్పాడ, కలంకారి వంటి ప్రసిద్ధ హస్తకళ వస్త్ర సంపదను ఇక్కడ ప్రదర్శిస్తుండగా, దేశీయ, అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్ హస్తకళ కళాకారులకు గుర్తింపు కల్పించడం, మార్కెట్ అవకాశాలను పెంచడం ఈ ప్రదర్శన ముఖ్య లక్ష్యంగా ఉంది. కార్యక్రమంలో ఎంఎస్ ఎంఇ కార్పొరేషన్ సిఇఒ, లేపాక్షి ఎండి ఎం. విశ్వ, చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు శ్రీకాంత్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారిని దర్శించుకున్న కర్ణాటక జడ్జి జస్టిస్ వెంకటేశ్‌నాయక్



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటేశ్‌నాయక్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అమరావతి నిర్మాణంపై దుష్ప్రచారం తగదు

### - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి

**శాంతిపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ప్రజారాజధాని అమరావతి నగర నిర్మాణంపై వైకాపా దుష్ప్రచారం తగదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పతరువు అమరావతి నగరం అన్నారు. రాజధానిలో అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం వేగవంతం చేస్తోందన్నారు. రైతుల మిగులు భూముల ద్వారా ప్రభుత్వానికి రెండు లక్షల కోట్లు వస్తాయన్నారు. రాజధాని నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు అవసరం ఉండదన్నారు. రాజధాని పునర్నిర్మాణ పనులకు 48012కోట్లకు అనుమతులు మంజూరైనట్లు చెప్పారు. వైకాపా పాలనలో అమరావతి విధ్వం సానికి గురైందన్నారు.

ప్రభుత్వ భవనాలు, ప్రధాన రోడ్ల నిర్మాణాలు, మౌలిక వసతులకు టెండర్లు పిలుస్తు న్నారన్నారు. పదేళ్ల తర్వాత అమరావతిలో భూముల ధరలు సైతం ఎకరా 50కోట్లకు చేరుతుందన్నారు.

## మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్(అలహాబాద్)లో జరుగుతున్న మహా కుంభమేళాకు దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి–దానాపూర్–చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 07121ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3.10గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి దానాపూర్‌కు మంగళవారం రాత్రి 11.55గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో దానాపూర్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07122 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు దానాపూర్ నుంచి బయలుదేరి గురువారం రాత్రి 11.45గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో కాజీపేట,పెద్దపల్లి రామగుండం, మంచిర్యాల,బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్,బల్హార్షా,చంద్రాపూర్, సేవగ్రామ్,ఇటార్సీ, పిపారియా, జాబల్‌పూర్, కత్ని, సత్నా,మాణిక్ పూర్, ప్రయాగరాజ్(అలహాబాద్), మిర్జాపూర్, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ(మొగల్ సరాయ్),బక్సర్,అరా స్టేషన్లలో నిలుస్తాయి.



తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, చిరంజీవి, బాలకృష్ణలను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

## తెలంగాణ సిఎంకు శ్రీకాళహస్తి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

### పలువురు సినీనటులను స్వాగతించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అతిధుల స్వాగతాలను ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.వారం రోజులుగా ఆయన అతిధుల ఆహ్వానాల్లో తలమునకలై ఉన్నారు. రెండు రోజుల పాటు విజయవాడలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతో పాటు పరిపాలనలోని మంత్రులను ఆహ్వానించిన ఆయన నాలుగురోజుల పాటు ఢిల్లీలో తిష్టవేసి కేంద్రమంత్రులు, ఎంపిలను ఆహ్వానించారు.శుక్రవారం ఆయన తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కలంకారి కండువాతో సత్కరించి శివయ్య ఉత్సవాలకు సంబందించి ఆహ్వానపత్రికను అందించారు. అలాగే హైదరాబాదులోని సినీ నటులను ఆహ్వానించారు.ఈ నేపథ్యంలో జనంలో మంచి ఫాలోయింగ్ ఉన్న నందమూరి బాలకృష్ణ, చిరంజీవి, నితిన్‌లను ఆహ్వానించారు. బాలకృష్ణకు శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి అవగాహన ఉండటంతో చిరంజీవికి శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం ప్రాశస్త్యం గురించి వివరించారు.ఆలయం ప్రాధాన్యత గురించి వివరించారు. అతిధిగా రావాలని ఆహ్వానించారు. సుధీర్‌రెడ్డి వెళ్ళిన చోట ఆయనకు మంచి ఆదరణ లభిస్తుంది. ఇంకా ప్రభాస్‌ను ఆహ్వానించనున్నారు.ఎలాగైనా ఈ శివరాత్రి బ్రహ్మోత్సవాలను నభూతో అన్నట్లు నిర్వహించుటకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కంకణ బద్దులై పరుగులు తీస్తున్నారు.అంతేకాక ఆలయం అభివృద్దిలో మార్పు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. లైటింగ్ పూల అలంకరణలో ప్రత్యేకతను చాటుకోవాలని పరుగులు తీస్తున్నారు.

## బెజవాడలో డిజిటల్ ఎవిడెన్స్‌పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్

### - హాజరుకానున్న హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** నేటి ఉదయం 9.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు లబ్బీపేట, వైవి రావు ఆస్పత్రి రోడ్ లోని ఎస్ఎస్ కన్వెన్షన్ పక్కన ఉన్న జీఆర్‌టి హోటల్స్‌లో డిజిటల్ ఎవిడెన్స్ ప్రాముఖ్యత గురించి రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వ హిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ వర్క్ షాపుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చనున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు గౌరవ అతిథిగా హాజ రవుతారని, సాయంత్రం ఈగిల్ డైరెక్టర్, ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవికృష్ణ కూడ ముగింపు వర్కు షాప్‌కి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ వర్క్ షాపుకు రాష్ట్రం నలుమూలల నుండి 150 మంది ప్రాసిక్యూటర్స్ హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు.

## రంజాన్ మాసం వస్తోంది: ఉపవాసదీక్షలకు సిద్ధం కండి

### హాఫీజే ఖుర్ ఆన్ మౌలానా రేహాన్ సాహెబ్ పిలుపు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ముస్లింలు ప్రపంచ వ్యాప్తంగా పవిత్రంగాను,భక్తి భావానికి నిదర్శనంగా భావించే రంజాన్ మాసం వస్తుందని ఉపవాసదీక్షలకు సిద్దం కావాలని హాఫీజే ఖుర్ ఆన్ మౌలానా రేహాన్ సాహెబ్ పిలుపు నిచ్చారు. షబ్బెబరాత్ సందర్భంగా గురువారం రాత్రి శ్రీకాళహస్తిలోని 14 మసీదుల్లో భక్తి శ్రద్దలతో నమాజులను ఆచరించారు. మసీదులు భక్తులతో కిట కిట లాడాయి. జామియామసీజిద్‌లో మౌలానా రేహాన్,నూర్ఏ మసీజిద్‌లో హాఫీజే ఖుర్ ఆన్ మౌలాన మహమ్మద్ ఆలి సాహెబ్‌లు షబ్బె బరాత్ సందర్భంగా ప్రార్ధన్యతను వివరిస్తూ ఈ రాత్రి అల్లాహ్ ఆ ఏడాదిలో ప్రతి ఒక్కరికి ఏడాదిలో ఇచ్చే వరాలను నిర్ధారిస్తారన్నారు. వ్యాపారాల్లో లాభాలు,కుటుంబానికి సంబం ధించిన అంశాలు,ఆయుషుకు సంబంధించి అల్లాహ్ దైవ దూతలకు సూచిస్తారని వివ రించారు. అంతేకాక ఈ రాత్రి ఎంతో మహోన్నతమైనదన్నారు, భక్తి శ్రద్ధలతో అల్లాహ్ వద్ద కన్నీరుమున్నీరుగా తాము తెలిసి తెలియక చేసిన తప్పులను మరో సారి చేయనంటూ వేడుకుంటే క్షమించే రాత్రిగా వివరించారు. అయి తే ఈ రాత్రి కూడా ఇద్దరి ప్రార్ధనలను అల్లాహ్ ఆమోదించరని వివరిస్తూ విగ్రహారాధన, ఇతరులకు సంబందించి చెడుగా ఆలోచించే వారి ప్రార్ధనలను ఆమోదించరని వివరించారు. కాబట్టి నిత్యం దేవుడు ఒక్కడే అని ఆతనే సర్వం నడుపుతున్న శక్తి అని ఆతనితో సమానంగా మరొకరు లేదని ఆరాధనకు ఆతనొక్కడే అర్హుడని నమ్మాలన్నారు. అంతేకాక పరనిందతో దూరంగా ఉండాలన్నారు. ఈ రాత్రి వరాల జల్లు, పాపవిమోచనానికి సంబంధించి ప్రార్ధించే సుదినంగా వివరించారు. శుక్రవారం మధ్యా హ్నం ప్రార్ధనలకు మసీదులు కిట కిట లాడాయి. ఈ సందర్భంగా హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ జామియా మసీజిద్‌లో ప్రార్ధిస్తూ మనిషి తన జీవిత రహస్యాన్ని తెలుసుకోలేక తల్లడిల్లుతున్నా డన్నారు. ఈ ప్రపంచం మనిషికి ' ఓ మజిలీ' అని మరచిపోరాదన్నారు.మానవుని జీవితం, శరీరం ఆశాశ్వతమైనదనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. మనకు మరణం తథ్యమని మరణం తరువాతిదే శాశ్వత జీవితం అని ఆ జీవితం స్వర్గధామం కావాలని అల్లాహ్‌ను ప్రార్ధించాలని సూచించారు.షాబాన్ తరువాత వచ్చే రంజాన్ మాసం క్రమశిక్షణకు నిదర్శనం అన్నారు. నమాజు,ఉపవాసదీక్షలు త్రికరణశుద్ధిగా ఆచరించాలన్నారు.ఎవరైతే అల్లాహ్ గురించి భయపడతారో వారు మంచివైపే పయనిస్తారన్నారు. మంచిపనులే చేస్తారన్నారు. రోజంతా ఉపవాస దీక్షతో పాటు ఐదుపూటల నమాజును ఆచరిస్తారన్నారు. ఇలాంటి మాసం మరోకటి లేదన్నారు.

## రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలకు రూ.2906 కోట్ల వ్యయంతో ఎడిసిఎల్ టెండర్లు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నా టెండర్ పిల్చేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా శుక్రవారం 2906.06 కోట్లరూపాయల వ్యయంతో టెండర్లు పిలిచింది. ఈ మేరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం 202526 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. రాజధాని నిర్మాణంలో భాగంగా మిగిలిన పనులకు టెండర్లు పిల్చే ప్రక్రియను తాజాగా మరల ప్రారంభించింది. ఇప్పటికే 38 వేల కోట్ల పైబడి నిధులతో టెండర్లు పిలిచారు. రాజధానిలో ఇప్పటికే పిలిచిన వివిధ పనులకు సంబంధించిన టెండర్లు గడువు కూడా దాదాపు పూర్తికా వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల్లో భాగంగా మిగిలిన వాటికి కూడా టెండర్ల ప్రక్రియను చేపట్టింది. తాజాగా పిలిచిన పనుల్లో ఈ2 రోడ్డుకు 151.27 కోట్లు, ఈ4 రోడ్డుకు 496.18 కోట్లు, ఈ7 రోడ్డుకు 354.84 కోట్లు, ఈ 11 రోడ్డుకు 15.38 కోట్లు, ఈ 13 రోడ్డుకు 199.29 కోట్లు, ఈ 15 రోడ్డుకు 186.18 కోట్లు, ఎన్ 8 రోడ్డుకు 581.55 కోట్లు, ఎన్ 13 రోడ్డుకు 245.50 కోట్లు కేటాయించి టెండర్లు పిలిచారు. దాదాపు ఈ టెండర్ పనుల్లో ఉన్నవన్నీ రోడ్లు, డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ ,సైకిల్ ట్రాక్, అవెన్యూ ప్లాంటేషన్ తదితర మోలిక సదుపాయాలు ఉన్నాయి. 2906 కోట్ల అంచనా వ్యయంతో పిలిచిన ఈ టెండర్ పనులు టెండర్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది.టెండర్ లో పాల్గొనేందుకు మార్చి 3 చివరి గడువు. ఇదే రోజున టెక్నికల్ బిడ్లు కూడా ఓపెన్ చేసి టెండర్లను ఖరారు చేస్తారు.

## విజయవాడలో నాబార్డ్ గ్రామీణ భారత మహోత్సవం ఆంధ్రప్రదేశ్ 2025 ఘనంగా ప్రారంభం

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి** నైపుణ్యం కలిగిన కళాకారులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడమే ఆశయంగా గ్రామీణ్ భారత్ మహోత్సవ్ – ఆంధ్రప్రదేశ్ 2025" ను ఏర్పాటు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. విజయవాడ లోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన "గ్రామీణ్ భారత్ మహోత్సవ్ – ఆంధ్రప్రదేశ్ 2025" ను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ జ్యోతి ప్రజ్వలనతో శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాబార్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం విజయవాడ వారు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లే ఈ ఏడాది కూడా గ్రామీణ్ భారత్ మహోత్సవ్ – ఆంధ్రప్రదేశ్ 2025" లో భాగంగా రాష్ట్ర స్థాయి చేనేత మరియు హస్త కళల ప్రదర్శనను ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. కళాకారుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయన్నారు. సాంప్రదాయ చేనేత, హస్తకళలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఆఫ్‌ఫార్మ్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి, నాబార్డ్ మార్కెటింగ్ చేసేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. నాబార్డు గ్రామీణాభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రను ప్రశంసిస్తూ, రైతులు, స్వయం సహాయక బృందాలు, మరియు సూక్ష్మవ్యా పారులు తమ ఉత్పత్తులను విస్తృత మార్కెట్లకు తీసుకెళ్లేందుకు ఇలాంటి ప్రదర్శనలను వినియోగించుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 14 నుండి 23 వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన గ్రామీణ కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అరుదైన అవకాశం పొందు తారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ కాటన్ చీరలు, అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై వీసీశివీ పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు.నాబార్డు సీజీఎం ఎం. ఆర్. గోపాల్ (ఏపీ) మాట్లాడుతూ గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని వివరించారు. గ్రామీణ రైతులు, మత్స్యకారులు, చేనేత కళాకారులు, మరియు చిరు వ్యాపారస్తుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచేందుకు సహకారం అందిస్తూ, కొత్త ఆర్థిక నమూనాలను, సహకార సంస్థల బలోపేతాన్ని, గ్రామీణ మోలిక సదుపాయాల అభివృద్ధిని నాబార్డు ముందుకు తీసుకెళ్తోందన్నారు.



విజయవాడలో నాబార్డ్ గ్రామీణ భారత మహోత్సవం ప్రారంభిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

నాబార్డు (ఏపీ) జనరల్ మేనేజర్, డా. కె.వి.ఎస్. ప్రసాద్ హాజరైన అతిథులకు మరియు కళాకారులకు స్వాగతం పలుకుతూ.. ఈ మహోత్సవం గ్రామీణ కళాకారులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించే వేదికగా నిలుస్తుందన్నారు.

## ఇకపై పర్యాటక శాఖ ద్వారా తిరుమల శ్రీ వారి దర్శన భాగ్యం..

### టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వినతికి స్పందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి దర్శన సౌకర్యాలను గతంలో మాదిరిగా పర్యాటక శాఖ పరిధిలో పునరుద్ధరించేందుకు ఆ శాఖ నిర్ణయించింది,ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో జరిగిన పర్యాటక శాఖ సమీక్షా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శన సౌకర్యాల విషయమై ముఖ్యమైన చర్చ జరిగింది గత కాలంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన ప్యాకేజీలను అందించడం జరిగేది. అయితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు మరియు అవకతవకల కారణంగా ఈ సదుపాయాన్ని రద్దు చేయవలసి వచ్చింది. దీని వలన పర్యాటక శాఖకు గణనీయమైన ఆదాయ నష్టం వాటిల్లింది. ఈ పరిస్థితిని సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ , ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో సమన్వయం చేసుకొని దర్శన ప్యాకేజీలను పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంతో భక్తులకు మరింత సులభంగా శ్రీవారి దర్శనం లభించడమే కాకుండా, పర్యాటక శాఖకు కూడా అదనపు ఆదాయం లభించనుంది. దీనివల్ల రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ఊతం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా: ప్రత్యేక దర్శన ప్యాకేజీల ప్రణాళిక రూపకల్పన భక్తుల సౌకర్యార్థం అదనపు సేవల కల్పన పారదర్శక నిర్వహణ విధానాల అమలు ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ ఏర్పాటు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్

**విజయవాడ, ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రవేశపెడుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కోసం ముందస్తుగా అపాయింట్‌మెంట్ తీసుకునేలా డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆన్‌లైన్ డేటా ఎంట్రీ సిస్టమ్ ద్వారా ప్రజలు వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. ఆన్ లైన్ డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా డిజిటల్‌గా రిజిస్ట్రేషన్ కోసం టోకెన్ తీసుకునే అవకాశం ఉంది. తద్వారా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌లు, లేదా వివాహ రిజిస్ట్రేషన్ లాంటి వివిధ సేవలను ఎంపిక చేసుకునే వీలు ఉంటుంది. ఈ వ్యవస్థ ద్వారా టోకెన్ తీసుకోగానే సబ్ రిజిస్ట్రార్‌కు ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ జనరేట్ అవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. స్లాట్ బుకింగ్ సేవలను ఉచితంగానే అందించనున్నట్టు తెలిపింది. డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా నమోదు అయిన స్లాట్‌ను రద్దు చేసుకుంటే రూ.100, సమయం మార్పు చేస్తే రూ.200 చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకున్న ముందు రోజే ఆన్‌లైన్ ద్వారా డాక్యుమెంట్‌లను అప్లోడ్ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్‌కు సంబధించిన ఫీజులు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాల్లో పేర్కొంది. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ ప్రాతిపదికన ఈ సిస్టమ్ ద్వారా అప్లోడ్ చేసిన డాక్యుమెంట్లను పరిశీలించి ఆమోదం తెలియజేయాలన్నారు.


VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Eoffice No. 11021/10/2025/L8 (c-2710388), తేది.13-02-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా M/s Sri Sai Developers Rep.by its Managing Partners శ్రీ పినిశెట్టి జె.శ్రీనివాసరావు మరియు 2 ఇతరులు మరియు Land owner శ్రీ పి.అప్పలనాయుడు మరియు 3 ఇతరులు, విజయనగరం జిల్లా, పూసపాటిరేగ మండలం మరియు గ్రామం నందలి సర్వే సంఖ్యలు 247/8P, 9P, 10P; 248/1P; 249/20P లో ఎకరములు 7.6645 సెంట్లు గల లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం. 1167/0065/LP/VMRDA/2024 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది. సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం
డి.నెం. 31-31-21, క్రింది & 1వ అంతస్తు నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020.

Case No. O.A. 165/2024

చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని సబ్-రూల్(2ఎ) తో చదవండి.

కెనరా బ్యాంక్, మురళీనగర్ బ్రాంచ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజర్ & ఆథరైజ్డ్ సిగ్నేచరీ ...అభ్యర్ధి

వర్సస్

చంద్రశేఖర్ ముద్దాడ, తండ్రి: పైడి ఎన్ కె ఎం నాయుడు మరియు ఇతరులు

డి1) చంద్రశేఖర్ ముద్దాడ, తండ్రి: పైడి ఎన్ కె ఎం నాయుడు, డి.నెం. 14-25-17/43ఎ, అంగడిదిబ్బ, కెజిహెచ్ దగ్గర, మహారాణిపేట, విశాఖపట్నం - 530002.

డి2) శ్రీమతి కవిత ముద్దాడ, భర్త: చంద్రశేఖర్ ముద్దాడ, డి.నెం. 14-25-17/43ఎ, అంగడిదిబ్బ, కెజిహెచ్ దగ్గర, మహారాణిపేట, విశాఖపట్నం - 530002.

పత్రికా ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు

OA /165/2024, గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి/రిజిస్ట్రార్ ముందు తేది. 01.04.2025న పేర్కొనబడినది.

గౌరవనీయ ట్రిబ్యునల్ సెక్షన్ 19(4) క్రింద పేర్కొన్న దరఖాస్తుపై సమన్లు/నోటీసులు జారీచేయబడ్డాయి. (OA) క్రింద రూ. 29,10,174.00 పై. ఋణాల రికవరీ కొరకు దావా మీకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. (పత్రాల కాపీలతో పాటు దరఖాస్తు మొదలైనవి జతచేయబడ్డాయి).

చట్టంలోని సెక్షన్ 19, సబ్ సెక్షన్ (4) ప్రకారం మీరు, ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు:

(i) సమన్లు పంపిణీ చేసిన ముప్పై రోజులలోగా ప్రతిపాదించిన చర్య ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి;

(ii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలు కాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం. అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కోసం దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది.

(iii) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులపై ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులను విక్రయించరాదు, లీజు లేదా ఇతరాత్ర ద్వారా బదలాయించకూడదు.

(iv) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో జమ చేయాలి.

మీకు దరఖాస్తుదారు అందించిన దావా యొక్క కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయాలని మరియు తేది. 01.04.2025 న ఉదయం 10:30 ని॥లకు ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా మీరు నిర్దేశించబడ్డారు. మీరు దరఖాస్తు చేయుటలో విఫలమైతే మీ గైర్హాజరు సమయంలో నిర్ణయం తీసుకోబడుతుంది.

నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 05.02.2025న జారీచేయబడినది.

సమన్లు జారీ చేసిన అధీకృత అధికారి వారి సంతకం

15-02pg6exHMNWJQE.qxd:15-02pg6exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1



# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ

**ఒంగోలు, ప్రభాతవార్త** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్‌ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరో వైపు కేంద్ర ఉక్కు శాఖమంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీకరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికిభరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. 2019లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అడుగులు పడ్డాయి. ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం.. ఈ సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతే కాకుండా కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. వారికి అండగా నిలబడేందుకు నాటి అధికార ప్రజా ప్రతినిధులు సైతం చొరవ చూపలేదు. అయితే ఒకటి రెండు సార్లు మాత్రం విశాఖపట్నం వేదికగా.. నిరసనలు తెలిపేందుకు గత అధికార పార్టీల నేతలు దీక్షకు దిగి మమ అనిపించారు.

అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అదికాక కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ప్రత్యేక దృటస్టి సారించింది.

అందులో భాగంగా రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా కేటాయింపులు జరుపుతోంది. ఆ క్రమంలో

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం తనదైన శైలిలో ముందుకు వెళ్తోంది.



# రాజకీయ నేతల ముసుగులో నేరస్తులు ప్రజాస్వామ్యానికే ముప్పు

## - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవాక్తప్రతినిధి:** రాజకీయ నేతల ముసుగులో నేరస్థులు ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీలో గత ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తులు ఇప్పుడు కొత్తదారులు వెతుక్కుంటున్నారని ఆయన మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, అలాగే టీడీపీ కార్యకర్తల సంక్షేమంపై పార్టీ నేతలతో ఆయన ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటుకు ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణగుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. కష్టపడి పని చేసి భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే పార్టీ కార్యకర్తల సంక్షేమంపైనా నేతలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకూ కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చు పెట్టింది, చెల్లించాల్సినవి ఇంకెన్ని ఉన్నాయనే అంశాలను నేతలతో చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "నేరస్థులు రాజకీయం ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి ఎంతో ప్రమాదం. అలాంటి వారిని గుర్తించి ఏరివేయాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లపాటు రాష్ట్రం రావణకాష్టంగా మారింది. తప్పులు మీద తప్పులు చేసి ప్రజలు, ప్రతిపక్షాలను హింసించారు. ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి.. అది చాలదన్నట్లు ఇప్పుడు కొత్తదారులు వెతుకుతున్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించాలని తాపత్రయ పడుతున్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నా దళితులు నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు కనిపిస్తున్నారు. ఆటవిక రాజ్యంలో దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యల జరిగాయన్నారు. నేరస్థులు రాజకీయం ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి ఎంతో ప్రమాదం. అలాంటి వారిని గుర్తించి ఏరివేయాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లపాటు రాష్ట్రం రావణకాష్టంగా మారింది. తప్పులు మీద తప్పులు చేసి ప్రజలు, ప్రతిపక్షాలను హింసించారు. ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి.. అది చాలదన్నట్లు ఇప్పుడు కొత్తదారులు వెతుకుతున్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించాలని తాపత్రయ పడుతున్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నా దళితులు నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు కనిపిస్తున్నారు. ఆటవిక రాజ్యంలో దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరిగాయి.

# అమరావతి బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి నిబంధనలు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రబాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని విస్తృతంగా అభివృద్ధిచేయడానికి ,ప్రచారానికి అవసరమైన బ్రాండ్ అంబాసిడర్లను వివిధ దశల్లో నియమించాలని నిర్ణయించినట్లు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎస్.సురేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్లను ఎంగేజ్ చేసుకొనేందుకు సంబంధించిన నియమ నిబంధనలను ఆయన అమరావతిలో విడుదల చేశారు. అందుకు సంబంధించిన జీవో 107ను జారీ చేశారు.అనంతరం ఏపి మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ఏపీ సీఆర్డీయే ఇచ్చిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి ప్రపంచంలో అత్యధిక ఫోకస్ కలిగి ఉండడంతో పాటు అభివృద్ధి, కొత్తదనం తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని వెల్లడిస్తామన్నారు. బ్రాండ్ అంబాసిడర్లు.. గొప్ప కమిట్‌మెంట్‌తోపాటు రాజధాని ప్రాంతంలో స్థానికులతో కలిసి పని చేయాలని చెప్పారు. ఇక అమరావతి బ్రాండ్ అంబాసిడర్లుగా నామినేషన్లను సిఎం చంద్రబాబు నాయుడు, సిఎం కార్యాలయం ద్వారా ఎంపిక జరుగుతోందని వివరించారు. అయితే అమరావతికి అంబాసిడర్‌గా ఎంపికైన వారికి ఏడాది పాటు టర్మ్‌గా నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా.. ఏపీసీఆర్డీఏ, అమరావతిల ఇమేజ్‌ను పెంచేలా బ్రాండ్ అంబాసిడర్ల పాత్ర ఉండాలని అభిప్రాయపడ్డారు.

# కాలినడకమార్గంలో మళ్లీ చిరుత!

## - మొన్న ఘాట్ రోడ్లో ఏనుగులు - భయంతో వణుకుతున్న భక్తులు

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతంలో చిరుతల సంచారం మళ్ళీ మొదలైంది. ఎప్పుడో వస్తాయి పోతాయి అనుకుంటే అంతా పొరబడినట్లే. గత దశాబ్దకాలంగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో తరచూ చిరుతలు సంచరిస్తూ భక్తులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. గత మూడునెలల క్రిందట చిరుతల సంచారంతోఏకంగా రాత్రి 9గంటల తరువాత ఉదయం 6గంటల వరకు ఘాట్‌లో ద్విచక్రవాహనాల ప్రయాణాన్ని నిషేధించిన టిటిడి తాజాగా కాలినడకమార్గంలో గురువారం రాత్రి 7వమలుపు వద్ద చిరుతపులి సంచరించడంతో భక్తులు వణికిపోయారు. చిరుత ఆనవాళ్ళను గుర్తించే పనిలో అటవీశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. కాగా గతంలో కాలినడక మార్గంలో ఏకంగా ఓ చిన్నారిని రెండేళ్ళక్రిందట హతమార్చడం, మరో బాలుడు తీవ్రంగా గాయపడి మృత్యుంజయుడవడం తెలిసిందే. అటవీప్రాంతాన్ని ఆనుకునే ఉన్న చోట చిరుతపులి సంచారం ఉన్నట్లు తెలుస్తోంది. తిరుమల శేషాచలంఅటవీప్రాంతాన్ని ఆనుకునే అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు ఉన్నాయి. ఒక మొదటి,రెండవ ఘాట్‌రోడ్లు చాలావరకు అటవీప్రాంతంలోనే ముడిపడిఉన్నాయి. ఈ నేపథ్యంలో తరచూ ఘాట్‌రోడ్లపై వెళ్ళే ద్విచక్రవాహనదారులను వెంబడించి దాడిచేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. నాలుగేళ్ళక్రిందట రెండోఘాట్‌లో చివరిమలుపు వద్ద తిరుమలకు చెందిన ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు ద్విచక్రవాహనంలో వెళుతుండగా వెంబడించి దాడిచేసిన ఘటన గుర్తుఉంది. అలాగే శ్రీవారిమెట్టుమార్గంలో ఏకంగా బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. మొదటిఘాట్‌లో మోకాళ్ళపర్వతం సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలో నడకదారిలో వస్తున్న భక్తులపై గత ఏడాది దాడికి ప్రయత్నించి వాహనాల రాకతో పరుగులుతీసింది. తిరుమలకు వచ్చే భక్తులకు చిరుతల భయం పట్టుకుంది. శేషాచలం అటవీప్రాంతంలో గత ఏడాది వరకు దాదాపు 300వరకు చిరుతపులులు ఉన్నట్లు వాటి పాదాల అడుగుల ద్వారా అటవీశాఖ గణనచేసింది. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. ఆహారం కోసం అడవిలో దారితప్పి నడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై వస్తుంటాయని, ఆ సమయంలో మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని, అక్కడక్కడా ఇద్దరు ముగ్గురు వస్తుంటే దాడిచేస్తున్నాయనేది టిటిడి అధికారుల, అటవీశాఖ వర్గాల వాదన. నడకమార్గాల్లో చిరుతపులులు, ఏనుగుల సంచారం తీవ్రంగా ఉంది. అటవీప్రాంతాన్ని ఆనుకుని వున్న నడకమార్గాల్లో రక్షణగోడలచుట్టూ ఇనుపకంచె ఏర్పాటుచేస్తే ఇలాంటి ప్రమాదం ఉండదు. అయితే టిటిడి అధికారులు ఆ దిశగా దృష్టిసారించలేదనేది అర్థమవుతుంది. ఇంకా మొదటిఘాట్‌లో అధికభాగం అటవీప్రాంతానికి, నడకమార్గానికి ఆనుకునే ఉన్నాయి.



# 2 కోట్ల 51లక్షల పైన ఖరీదు ఉన్న యాపిల్ ఐ ఫోన్‌లు యాక్సరీస్ స్వాధీనం : సిపి రాజశేఖరబాబు

## - భారీ దోపిడీని పట్టుకున్న అధికారులకు ప్రశంసలు

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** విజయవాడ నగరంలో జరిగిన ఒక భారీ దోపిడీని పోలీసులు ఎట్టకేలకు ఛేధించి యాపిల్ ఐ ఫోన్‌లను పట్టుకున్నారు. వాటి విలువ సుమారు 2 కోట్ల పైనే ఉంటుందని,దానికి సంబంధించిన వివరాలను శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపి రాజశేఖరబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 6న విజయవాడ,ఎనికేపాడు లోని గద్దె దుర్గా ప్రసాదరావుకు చెందిన గోడౌన్ లోని ఇంగ్రం మైక్రో ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వేర్ హౌస్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఐరన్ రూఫింగ్ షీట్‌ను కట్టర్‌తో కట్ చేసి లోనికి చొరబడి సిసి కెమేరా వైర్లను తొలగించి, అట్ట పెట్టెలలో ఉన్న రూ. 2కోట్ల51లక్షల23వేల072 పైన విలువల గల 271 యాపిల్ ఐ ఫోన్‌లను,వివిధ రకాల యాక్సరీస్‌ను చోరీ చేసినట్లు వేర్ హౌస్ ఇంఛార్జి అయిన ఎండి ఫరూక్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యిందని వెల్లడించారు. ఈ కేసును సెంట్రల్ క్రైం పోలీసులకు బదిలీ చేసామన్నారు. వారు సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి దర్యాప్తు ప్రారంభించారని దానిలో భాగంగా సిసిఎస్ బృందాలు నేరస్థలానికి దగ్గరలోని కెమేరాలను పరిశీలించగా, ఒక తెల్ల మారుతీ ఎర్టిగా కారు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లుగా తెలుసుకున్నారన్నారు. కారు గురించి మాట్రిక్స్ సిసి కెమేరాల డేటాను కమాండ్ కంట్రోల్‌లో పరిశీలించగా అది ఉత్తరప్రదేశ్‌కు చెందిన కారు నెంబరు అని తెలిసిందన్నారు. దాంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సదరు కారు,అందులో ప్రయాణించేవారి కదలికలను పసిగట్టామని, అందుబాటులో ఉన్న సాసారం టోల్ ప్లాజా,బీహార్ స్టేట్ వద్ద శివసాగర్ పోలీస్‌స్టేషన్ అధికారి అయిన నితీష్‌కుమార్ సింగ్,డెహ్రి జిల్లా ఎస్‌పి అయిన రోషన్‌కుమార్ ,బీహార్ రాష్ట్ర పోలీసులకు సదరు నిందితుల పరారీ సమాచారాన్ని తెలియపర్చిమన్నారు. వారి సహకారం కోరగా,వారు వెంటనే స్పందించి శివసాగర్ పోలీస్ స్టేషన్ అధికారి అయిన నితీష్‌కుమార్ సింగ్,డెహ్రి జిల్లా ఎస్‌పి,బీహార్ రాష్ట్ర పోలీసులు తమ నుండి పొందిన సమాచారంతో వారిని అదుపులోకి తీసుకొని దోపిడీ చేసిన 271 ఐ ఫోన్‌లను నేరస్థుల నుండి వశపర్చుకొని, స్థానిక కోర్టులో హాజరుపెట్టి, కోర్టు ద్వారా నేరస్థులను దోపిడీ సొమ్మును విజయవాడ పోలీసులకు అప్పగించారన్నారు. సదరు నేరస్థులను, దోపిడీ సొమ్మును,విజయవాడ కోర్టులో హాజరుపెట్టామని తెలిపారు. నేరస్థులు దోపిడీ చేసిన 271 యాపిల్ ఐ ఫోన్‌లు, యాక్సెసరీస్‌లను నేపాల్ లోని ఖాట్మండ్ సిటీ నందు అమ్మకానికి తగిన ఏర్పాట్లు చేసుకున్నా రని, ఈ కేసులో పట్టుబడని నిందితుడైన రంజిత్ దీనికి ఏర్పాట్లు చేసుకున్నాడని వెల్లడించారు. దోపిడీ చేసిన సెల్ ఫోన్‌లను కంపెనీ ద్వారా ఐఎంఇఐలను బ్లాక్ చేస్తే అది ఇండియాకే పరిమితమవుతుందని, దాంతో నిందితులు దోపిడీ చేసిన 271 యాపిల్ ఐ ఫోన్‌లను నేపాల్ లోని ఖాట్మండ్ సిటీ నందు అమ్మకానికి ఏర్పాటు చేసుకున్నారని వెల్లడించారు. ఈ కేసులో మొదటి నిందితుడైన డీప్ చంద్ ప్రజాపతి ఇంటరు వరకు చదువుకొని స్వంతంగా కారు ట్రావెల్స్‌ను పెట్టుకున్నాడు. అతని స్నేహితులైన మాయ జయప్రకాష్,సునీల్‌కుమార్ సరోజ్, బ్రిజేష్‌కుమార్‌లతో కలిసి ఏదైన నేరం చేసి డబ్బు సంపా దించాలని అనుకున్నాడు. దాంతో జయప్రకాష్,సునీల్‌కుమార్ సరోజ్‌లు గత నెల 20 అతని షాపు వద్దకు వచ్చి విజయవాడకు చెందిన ఒక గోడౌన్ లొకేషన్‌ను రంజిత్‌నే స్నేహితుడు తమకు పంపాడని,అందరం వెళ్ళి యాపిల్ ఐ ఫోన్‌లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, అక్కడి గోడౌన్‌లో చోరీ చేస్తే వాటిని రంజిత్ నేపాల్ లోని ఖాట్మండ్ సిటీలో విక్రయిస్తాడని, దాంతో తమకు బారీగా డబ్బు వస్తుందని ఆశ పెట్టారు. దాంతో ప్రజాపతి తన ఎర్టిగా కారును చోరీకి తీసుకువస్తానని ఒప్పుకున్నాడు. ఖర్చులకు కావల్సిన డబ్బును జయప్రకాష్,సరోజ్‌లు సమకూరుస్తామన్నారు. బ్రిజేష్‌కుమార్,మిథిలేష్ కుమార్,సురేంద్ర కుమార్ పటేల్‌లు కూడ ఖర్చులకు తాము కూడ సమకూరుస్తామని చెప్పారు. దాంతో వారందరూ ఉత్తరప్రదేశ్ నుండి బయలుదేరి విజయవాడకు వచ్చి నేరం చేసి తిరిగి వెళ్ళిపోతుండగా బెజవాడ పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు బీహార్ పోలీసులు వారిని పట్టుకొని విజయవాడ పోలీసులకు అప్పగించారని తెలిపారు. కేసులో రెండవ నిందితుడైన జయప్రకాష్ గతంలో అనేక చిల్లర చోరీలు చేసాడు కాని ఇతనిపై ఎక్కడా కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. మూడవ నిందితుడైన సరోజ్ ఆర్టీఓ ఆఫీసులో ఏజెంట్‌గా పనిచేస్తుండేవాడని, 4వ నిందితుడైన బ్రిజేష్ కుమార్ ఉగ్ర ఆర్టీఓ ఆఫీసులో ఎజెంటా పనిచేస్తుండేవాడని రెండవ నిందితుడైన సరోజ్‌కు అత్యంత సన్నిహితుడని పేర్కొన్నారు. 5వ నిందితుడైన మిథిలేష్‌కుమార్ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడని, 6వ నిందితుడైన సురేంద్ర కుమార్ పటేల్ కూడ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు.


స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు యాపిల్ ఐ ఫోన్‌లతో సిపి రాజశేఖరబాబు

# పోలవరం, అమరావతికి భారీగా నిధులు

## బడ్జెట్‌లో కేటాయింపు: ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,ఫి బ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రాధాన్యతరంగాలకు, సంక్షేమాభివృద్ధికి,ఆర్థికార్జనకు ప్రాముఖ్యతను ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలిసారి ప్రవేశ పెట్టనున్న పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ కసరత్తు తుదిదశకు చేరుకుంది. బడ్జెట్ కేటాయింపులపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాఖల వారీ సమీక్షలు నిర్వహించారు.శుక్రవారం పరిశ్రమలు, హోం, పౌరసరఫరాల శాఖల మంత్రులతో పయ్యావుల సమావేశం అయ్యారు.ఇప్పటికే సీఎం చంద్ర బాబుతో పయ్యావుల కేశవ్ సమావేశమయి,బడ్జెట్ రూపకల్పనపై కీలకంగా చర్చించారు.ఈ క్రమంలో తమ తమ శాఖల కేటాయింపులపై టీజీ భరత్, అనిత, నాదెండ్ల మనోహర్ లు ఆర్థిక మంత్రికి ప్రతిపాదనలు అందజేసారు.. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూనే మేనిఫెస్టోలో అమలు చేయాల్సిన అంశాలు, ఇతర ప్రభుత్వ ప్రాధాన్యతలతో బడ్జెట్ రూపకల్పన పూర్తికావొచ్చింది. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లుగా బడ్జెట్ రూపకల్పన సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28వ తేదీన ఉభయసభల్లో ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్‌కు సంబంధించి ఇప్పటి వరకూ 28 శాఖల సమీక్షలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పూర్తి చేశారు. బడ్జెట్ రూపకల్పనపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముమ్మర కసరత్తు కొనసాగిస్తున్నారు. వివిధ శాఖల మంత్రులు, కార్యదర్శులతో ప్రీబడ్జెటరీ సమావేశాలు నిర్విరామంగా చేపట్టారు. ఉదయం నుంచి అర్థరాత్రి వరకు వివిధ శాఖల మంత్రులు, కార్యదర్శులతో సాగిన వరుస భేటీల్లో తమతమ శాఖలకు కావాల్సిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు ఆర్థిక మంత్రికి సమర్పించారు. ఆయా శాఖలు ఇచ్చిన ముఖ్యమైన బడ్జెట్ ప్రతిపాదనలను పరిగణ నలోకి తీసుకోవాలని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు పయ్యావుల సూచించారు. విద్యా, వైద్యారోగ్య శాఖల్లో కేంద్రం నుంచి నిధుల లభ్యత ఎక్కువగా ఉండే అవకాశం ఉందనే అంశాన్ని ఆర్థిక శాఖ పరిశీలిస్తోంది. కేంద్ర పథ కాలను సద్వినియోగం చేసు కునేలా బడ్జెట్ కసరత్తులు చేప ్డుతున్నారు. ఖర్చు పెట్టిన కేంద్ర నిధులకు యూసీల జారీ ప్రక్రియను త్వరితగతిన చేపట్టా లని మంత్రి పయ్యావుల అధికారులకు సూచిం చారు. కేంద్రం నుంచి నిధులను రాబట్టుకునేలా కేంద్ర బడ్జెట్‌ను అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఆర్థిక శాఖ ముందు మంత్రి నారాయణ ప్రతిపాదనలు: ఇప్పటికే దేవాదాయ, క్రీడలు, వ్యవసాయ, పంచాయతీ రాజ్, కాలుష్య నియంత్రణ, సెర్ప్, ఎంఎస్ఎమ్ఈ, మున్సిపల్, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గృహ నిర్మాణం, ఐ అండ్ పీఆర్, ఇంధన శాఖలతో పయ్యావుల వరుస సమీక్షలు నిర్వహించారు. మున్సిపల్ శాఖలోని అన్ని విభాగాలకు సంబంధించి మంత్రి నారాయణ ఆర్థిక శాఖ ముందు ప్రతిపాదనలు ఉంచారు. అమరావతితో పాటు పట్టణాల అభివృద్ధికి సంబంధించిన కీలక శాఖ కావడంతో కేటాయింపుల విషయంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అత్యంత కీలకమైన విద్యుత్ శాఖకు కేటాయింపుల పరంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి రవి పయ్యావులను కోరారు. విద్యుత్ శాఖ అనుబంధ విభాగాలకు సంబంధించిన కేటాయింపుల ప్రతిపాదనలను ఈ సందర్భంగా ఆర్థిక శాఖ అధికారులకు అందజేశారు. మేనిఫెస్టో హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం కేటాయింపులు జరగాలని మంత్రి గొట్టిపాటి కోరారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన రీసర్వే ఇతర ప్రాజెక్టుల కోసం కేటాయింపులు చేయాల్సిందిగా రెవెన్యూ శాఖ కోరింది. మంత్రుల ప్రతిపాదనలన్నింటిని పరిగణనలోకి తీసుకుంటామని ఆర్థిక మంత్రి పయ్యావుల స్పష్టం చేసారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణాలకు సంబంధించి బడ్జెట్‌లో నిధులు ఉంటాయని తెలిపారు.


బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయింపుపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

# ఎర్రచందనం ముద్దాయికి ఐదేళ్ల జైలు

## - రూ. 6లక్షల జరిమానా

**తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన ముద్దాయికి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహ మూర్తి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబరు 25/2016 కేసులో ముంగిలిపట్టు బీటు పరిధిలో తమిళనాడు విల్లుపురం జిల్లాకు చెందిన జయపాల్‌ను టాస్క్ ఫోర్సు అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణతో, ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కేసు విచారణ దశలో ఉండగా, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ప్రాసిక్యూషన్ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి, శిక్ష పడేలా చేయడానికి దోహద పడ్డారు. దీంతో న్యాయమూర్తి ముద్దాయికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.6లక్షలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ముద్దాయిలకు శిక్ష పడే విధంగా కృషి చేసిన కోర్టు సిబ్బందిని టాస్క్ ఫోర్సు అధికారులు అభినందించారు. రిజర్వు అటవీ ప్రాంతంలోని విలువైన సహజ సంపదైన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేసే నేరస్థులకు ఇది ఒక హెచ్చరికగా ఉంటుందని ఎస్పీ తెలిపారు.

# నాణ్యతా ప్రమాణాలపై విశాఖలో బిఐఎస్ శిక్షణా కార్యక్రమం

**విజయవాడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లాల్లోని పాఠశాలల్లో ప్రామాణిక క్లబ్‌లకు మార్గదర్శకత్వం వహిస్తున్న దాదాపు 40 మంది సైన్స్ ఉపాధ్యాయులకు విశాఖలో లెర్నింగ్ సైన్స్ వయా స్టాండర్డ్స్ అనే అంశంపై ఒక రోజు శిక్షణా కార్యరకమాన్ని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ శాఖ నిర్వహించింది. విశాఖపట్నం పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ బి విజయ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ వర్క్‌షాప్‌లో సాధారణంగా వుపయోగించే ఉత్పత్తుల ఉదాహరణలతో శాస్త్రీయ చట్టాలు మరియు సూత్రాల ఆచరణాత్మక అనువర్తనాలను వివరించారు. ప్రామాణిక క్లబ్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు మరియు మార్గదర్శకులు విద్యార్థులకు పాఠ్య ప్రణాళికలను అందించేలా బోధిస్తూ సమాజ అవగాహన కల్పించడానికి మరింత దోహదం చేస్తుందన్నారు. మరో ముఖ్య అతిథి శ్రీకాకుళం విద్యాశాఖాధికారి ఎస్ తిరుమల చైతన్య మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు నాణ్యత, ప్రమాణాల ప్రాముఖ్యతలను వాటి ఆవశ్యకతను తెలుసుకోవడం ద్వారా నిజజీవిత పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోడానికి వారికి పాఠ్యప్రణాళికలు ఒక సాధనంగా ఉపయోగపడతాయన్నారు. బిఐఎస్ విజయవాడ సైంటిస్ట్ సి/ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్‌వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ విధానం ద్వారా విద్యార్థులు సైన్స్ రంగంలో రాణించడానికి మరింత సమాజానికి అర్థవంగా దోహదపడుతుందన్నారు. ప్రామాణీకరణ, సర్టిఫికేషన్ పథకాలు, పరీక్ష, శిక్షణ మరియు ప్రమాణాల ప్రమోషన్ కార్యకలాపాలను బిఐఎస్ ఏవిధంగా నిర్వహిస్తుందో ఆహుతులకు వివరించారు. జివిపి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, స్టాండర్స్ క్లబ్, ప్రొఫెసర్, మెంటర్, డా మంచికంటి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలల పిల్లల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచడానికి బిఐఎస్ అభివృద్ధి చేసిన వివిధ ఉత్పత్తుల పాఠ్యప్రణాళికలను వివరించారు. బిఐఎస్ స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ డి కృష్ణవీర్ వర్మ, బిఐఎస్ అధికారి జి అనిల్ కుమార్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి బిఐఎస్ వెబ్‌సైట్, ఇ-బిఐఎస్, కేర్‌యాప్, సమాచారాన్ని యాకె స్స్ చేయడానికి ఉపయోగించడానికి ఆన్‌లైన్ ఎక్స్చేంజ్ ఫోరం అయిన మనక్‌రథ్ వివరాలు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు, శాస్త్రీయ చట్టాలు, సూత్రాలపై వివరణాత్మక ప్రదర్శనలు, ఉదాహరణలతో నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు.



శిక్షణా కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న బిఐఎస్ అధికారులు

# తులసిబాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ - రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు!

**విజయవాడ.ఫి బ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** నర్సాపురం మాజీ ఎంపిగా ఉన్న సమయంలో ఏపీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగం కేసులో కామేపల్లి తులసిబాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తులిసిబాబు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఈ కేసులో కీలక నిందితులు అరెస్ట్ కావాల్సి ఉండటంతో బెయిల్ ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ ఇరవై రోజుల క్రితం తులసిబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టులో కాకుండా హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు తులసిబాబు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు రాగా.. ఈ కేసులో కీలక నిందితులను అరెస్ట్ చేయాల్సి ఉన్నందున బెయిల్ ఇవ్వలేమని హైకోర్టు అభిప్రాయపడింది. మరికొంతమంది కీలక నిందితులు కూడా అరెస్ట్ కావాల్సి ఉంది. ఇందులో అప్పటి ఇంటలిజెన్స్ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులుతో పాటు అప్పటి సీఐడీ డీజీ పీవీ సునీల్ కుమార్, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన విజయ్ పాల్‌కు మాత్రం జిల్లా కోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. అంతకు ముందు విజయ్ పాల్‌కు కూడా జిల్లా కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టు కూడా బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఆయన మరలా జిల్లా కోర్టులో బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసారు. దాదాపు రెండు నెలల తర్వాత విజయ్ పాల్‌కు బెయిల్ మంజూరు అయింది. ప్రస్తుతం కీలక నిందితుడిగా ఉన్న తులసిబాబును కూడా ఒంగోలు పోలీసులు అరెస్ట్ చేశారు. ఒంగోలు ఎస్పీ ఇప్పటికే రెండు సార్లు విచారణ జరిపారు. ఈ విచారణలో ఆయన ఎటువంటి సహకారం అందించలేదని, అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదని పోలీసులు పిటిషన్ ఫైల్ చేశారు. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా తులసిబాబును ఒంగోలు ఎస్పీ విచారించారు.

# పేపర్ మోడలింగ్‌పై గీతం వర్క్‌షాప్



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

పాఠశాల స్థాయి విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, ఆర్కిటెక్చర్ పట్ల అవగాహన పెంచడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పేపర్ మోడలింగ్‌పై ప్రత్యేక వర్క్‌షాప్‌ను శుక్రవారం నిర్వహించారు. ప్రముఖ ప్యాకేజింగ్ డిజైన్ నిపుణుడు జాతీయ స్థాయి సంస్థలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం గల అరుణ్‌దేశాయ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పేపర్ మిగతా 8లో

# నగరంలో బ్రౌన్ షుగర్ కలకలం

## 2 గ్రాముల బ్రౌన్ షుగర్‌స్వాధీనం -ముగ్గురిని అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరిలోవ పోలీసులు కేసు నమోదు





విశాఖ క్రైం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

నగరంలో మాదక ద్రవ్యాల అక్రమ సరఫరా, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి మాదక ద్రవ్యాలను నగరంలోకి అక్రమ మార్గం ద్వారా తీసుకొస్తున్నారు. వీటిని నగర శివారు ప్రాంతాలతో పాటు కొన్నిచోట్ల నిలువచేసి ఆ తర్వాత నిర్దేశిత ప్రాంతాలలో గుట్టుగా వీటిని అమ్మకాలు చేస్తున్నారు. నగరంలోకి మాదక ద్రవ్యాలు రాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నా పూర్తి స్థాయి ఫలితాలు కనిపించడం లేదు. తాజాగా నగరంలో బ్రౌన్ షుగర్ లభించడం కలకలం రేపుతోంది. పక్కా సమాచారంతోటాస్క్ ఫోర్స్ సీఐ భాస్కర్ టీం రంగులకు దిగడంతో ఈ వ్యవహారం బయటపడింది. గత కొన్నాళ్లుగా గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యవహారం నడుస్తున్నట్టు తేలింది. రుషికొండ సమీపంలో మాదకద్రవ్యాలు కలిగి ఉన్నట్లు భావించి ముగ్గుర్ని టాస్క్ ఫోర్స్ మిగతా 8లో

### ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతే

# అధికారులపై చర్యలు తప్పవు

విశాఖ డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ 8లో




# రేషన్ బియ్యం కల్తీపై జెసి జాహ్నవి విచారణ..


8లో

డిపో డీలర్, ఎండియు ఆపరేటర్ తక్షణమే తొలగించాలని ఆదేశించిన జెసి..

### పూర్ణా మార్కెట్లో చిరు వ్యాపారుల

# సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

## స్వేచ్ఛాయుత వ్యాపారానికి చర్యలు


8లో

### మాడవీధుల్లో సిసి రోడ్డు నిర్మాణానికి

# ముందుకొచ్చిన హెటిరో

సంతోషం వ్యక్తం చేస్తున్న ఉపమాక గ్రామస్తులు 8లో




# భర్త వికృత చేష్టలకు భార్య బలి


8లో

గోపాలపట్నంలో దారుణం -పోర్న్ వీడియోలు చూపించి భార్యకు వేధింపులు -వేధింపులు తాళలేక ఆత్మహత్య -పోలీసుల అదుపులో భర్త

# గ్రూప్-2 నోటిఫికేషన్‌పై హైకోర్టులో విచారణ

## వచ్చే వారం కేసు విచార ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభ్యర్థులు

విశాఖ క్రైం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 ప్రకటన పై నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, ఉద్యోగాల కోసం తమ వయసు కోల్పోతూ మరోపక్క అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతు సిద్ధం అయిన అభ్యర్థులకు తప్పులు ఉన్న నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురయ్యా యని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టును న్యాయం కోసం ఆశ్రయించారు. ఈ కేసు ఈనెల 17 లేదా 18 తేదీల్లో విచారణకు రావడంతో అభ్యర్థులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. సుదీర్ఘ కాలం తరువాత గత వైసీపీ ప్రభుత్వం గ్రూప్ 2 నియామకాలపై 2023 డిసెంబర్‌లో 905 పోస్టులతో విడుదల చేసిన నోటిఫికేషన్‌పై పలువురు అభ్యర్థులు కోర్టుకు వెళ్ళడంతో ఆ కేసు హైకోర్టులో విచారణ జరిగింది. గత ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 నోటిఫికేషన్‌లో జి.ఓ.నెం.77ను పాటించక పోవడం, రోస్టర్ తప్పులు, అనేక పొరపాట్లు ఉన్నాయని అభ్యర్థులు న్యాయం కోరుతూ హైకోర్టులో వాజ్యం దాఖలు చేశారు. ఈ పిటిషన్ల ప్రముఖ సీనియర్ న్యాయవాది బొడ్డులూరి శ్రీనివాస్, జి.వి.ఎన్. శివాజీ వాదిస్తున్నారు.

### పోర్ట్‌ను సందర్శించిన

# నాగాలాండ్ విద్యార్థులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

అధ్యయన యాత్రలో భాగంగా నాగాలాండ్ విశ్వవిద్యాలయం, కోహినూర్ క్యాంపస్, వాణిజ్య విభాగం విద్యార్థులు శుక్రవారం విశాఖపట్నం పోర్ట్ ను సందర్శించారు. విద్యార్థులను పోర్ట్ అధికారులు సాదరంగా స్వాగతించారు. పోర్ట్‌లో ఉన్న ఆర్థిక అవకాశాలు, దిగుమతిఎగుమతి సౌకర్యాలు, పోర్ట్ నిర్వహణ విధానాలు గురించి అధికారులు వివరించారు. ప్రపంచ వాణిజ్యంలో పోర్ట్ పాత్ర, మౌలిక వసతులు, సముద్ర అనుసంధానం, ఆధునిక మౌలిక సదుపాయాలు, కార్గో హ్యాండ్లింగ్ సామర్థం తదితర అంశాలను పోర్ట్ అధికారులు విద్యార్థులకు వివరించారు. కస్టమ్స్ క్లియరెన్స్, గోదాముల నిర్వహణ, షిప్పింగ్ విధానాలు వంటి ముఖ్యమైన రంగాలకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అంతర్జాతీయ వాణిజ్యం, పోర్ట్ నిర్వహణపై అవగాహన పెంచే విలువైన సమాచారాన్ని పోర్ట్ అందించింది. పోర్ట్ అధికారులు ఇచ్చిన ఆతిథ్యం అందించిన విలువైన సమాచారం పట్ల విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.




### సామాన్యుల ఆర్థిక అభ్యున్నతికి

# సహకారం అందించాలి

## జిల్లా బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ సూచన



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

సామాన్యులు, రైతుల ఆర్థిక అభ్యున్నతికి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని, రుణ మంజూరు ప్రక్రియలో సరళతర విధానాలు పాటించాలని బ్యాంకర్లను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. జిల్లాలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు అందించే రుణాలను సకాలంలో రెన్యువల్ చేయాలని, రైతులకు, ఎం.ఎస్.ఎం.ఈ. ఔత్సాహికులకు అండగా నిలవాలని సూచించారు. రుణ ప్రక్రియలో సరళతర విధానాలు అవలంబించాలని, దరఖాస్తుదారుకు వీలైనంత త్వరగా సమాధానం చెప్పాలని, పదేపదే బ్యాంకుల చుట్టూ తిప్పించుకోరాదని హితవు పలికారు. ఏదైనా సందర్భంలో దరఖాస్తును తిరస్కరిస్తే దానికి గల కారణాలను దరఖాస్తుదారుకు వివరించాలని సూచించారు. వ్యవసాయ, విద్యా సంబంధిత రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. పారిశ్రామిక ఔత్సాహికులకు, స్వయం ఉపాధి పొందే వారికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో భాగంగా వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల గురించి సమీక్షించారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నాబార్డు ద్వారా అందే ఆర్థిక సాయం, అమలయ్యే ప్రాజెక్టులు, గృహ రుణాల మంజూరు, బ్యాంకు లింకేజీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్.బి.ఐ. ప్రతినిధులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, వ్యవసాయ, పశుసంవర్ధక అధికారులు, డీఆర్డీఏ, యూసీడీ పీడీలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో బ్రౌన్ షుగర్ కలకలం

7వ పేజీ తరువాయి..

పోలీసులు బుధవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. వీరిని పోలీసులు విచారించగా కొన్ని నిజాలు వెలుగు చూశాయి వారి వద్ద రెండు గ్రాముల బ్రౌన్ షుగర్ ను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఈ ముగ్గురు ఒడిశాకు చెందిన వారిగా గుర్తించారు.ఈ ముగ్గురు ఈ బ్రౌన్ షుగర్ ను ఎక్కడ నుంచి తీసుకొచ్చారు? ఎవరికి విక్రయిస్తున్నారు? అనే కోణంలో ఆరా తీస్తున్నారు. ఆరిలోవ స్టేషన్ కు నిందితుల తరలింపుబ్రౌన్ షుగర్ కేసులో అదుపులోకి తీసుకున్న ఒడిస్సాకు చెందిన ముగ్గురు నిందితులనుఆరిలోవ స్టేషన్ కు టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించారు. బ్రౌన్ షుగర్ కేసులో ప్రధాన నిందితుడు వివరాలను రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. వారి నుంచి స్వాధీనం చేసుకున్న రెండు గ్రాముల బ్రౌనగర్ విలువ రూ.15 వేల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను రాబట్టేందుకు పూర్తి స్థాయిలో ఆరిలోవ పోలీసులు విచారణ చేపట్టారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతే..

**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు తగిన జాగ్రత్తలు వహించాలని, పటిష్టమైన పరిరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు సకాలంలో సమాధానం చెప్పాలని, సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సులభతర రీతిలో, స్నేహపూర్వక వాతావరణంలో రెవెన్యూ సేవలను అందించాలని హితవు పలికారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం జరిగిన విశాఖ డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్ లో ఫ్రీహోల్డ్, భూముల క్రమబద్ధీకరణ, ఆక్రమణల తొలగింపు, ఎన్.ఓ.సి. పత్రాల జారీ, సర్వే, మ్యుటేషన్ ప్రక్రియ, 22ఎ డీనోటిఫికేషన్, కోర్టు కేసులపై స్పందన, కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాల జారీ, ధృవీకరణ తదితర రెవెన్యూ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక వాతావరణంలో సేవలను అందించాలని సూచించారు. ప్రజలు పెట్టుకునే అర్జీలను తిరస్కరించినట్టయితే అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాలయాపన చేయకుండా పనులు చేయాలని చెప్పారు. భూముల క్రమబద్ధీకరణ విషయంపై ప్రజల్లో వివిధ అవగాహన కల్పించాలని సూచించారు. కోర్టు కేసుల విషయంలో త్వరితగతిన స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువల ఆక్రమణ ప్రాంతాలన్ని గుర్తించి తగిన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. కొత్తగా ఒక్క అడుగు స్థలం ఆక్రమణకు గురైనా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సర్వే, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖపట్నం ఆర్డీవో పి. శ్రీలేఖ, కలెక్టరేట్ ఏవో, ఇతర విభాగాల సూపరింటెండెంట్లు, వివిధ మండలాల తహశీల్దార్లు, డీటీలు పాల్గొన్నారు.

# మాడవీధుల్లో సిసి రోడ్డు నిర్మాణానికి..

**నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు సందర్భంగా రథోత్సవం జరిగే మాడవీధుల్లో భక్తుల సౌకర్యార్థం సిసి రోడ్ నిర్మాణానికి మండలంలోని ఎన్. నరసాపురం వద్ద ఉన్న హెటిరో యాజమాన్యం ముందుకు వచ్చింది. చైర్మన్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి దృష్టికి గ్రామస్తులు అలయ పెద్దలు తీసుకువెళ్లడంతో స్పందించిన ఆయన 30 లక్షల రూపాయలతో 650 మీటర్లు సిమెంట్ రోడ్ నిర్మించేందుకు అంగీకరించారు. ఈ మేరకు శుక్రవారం హెటిరో పెద్దలు సేఫ్టీ విభాగం ఉపాధ్యక్షులు ఎస్. కుల్లయ్య రెడ్డి, ఆపరేషన్స్ జీఎం ఎం.సుబ్బారెడ్డి, హెచ్ఆర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం. రాజారెడ్డి చేతుల మీదుగా ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమంలో అనంతరం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అనేక ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం ఆ గ్రామ ప్రజల అవసరాలు రీత్యా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించడం జరిగిందని చెప్పారు. విద్యా వైద్య త్రాగునీటి రంగాలతో పాటు రహదారి నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మండలంలోని ప్రజల అవసరాలను గుర్తించి అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రావడం జరుగుతుందని అన్నారు. నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికంగా నిధులు కేటాయిస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని చెప్పారు. రానున్న కాలంలో చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి నక్కపల్లి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కంపెనీ సహకారంతో సీఎస్ఆర్ నిధులు ద్వారా గ్రామాల అవసరతలను గుర్తించి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. అటు ఉద్యోగులు కార్మికులు భద్రత తోపాటు అన్ని రంగాలను సక్రమమైన రీతిలో నడిపించడం జరుగుతుందని, అందుకు చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి నిత్యం ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, ఎంపిటిసి కొలనాటి బుజ్జి, కొప్పిశెట్టి వెంకటరమణ, తోట అప్పారావు, తోలేటి శీను, కొంకుపూడి దొరబాబు, కక్కిరాల శ్రీను కోరుకొండ వరహాలు, సి ఎస్ ఆర్ ప్రతినిధి చింతల శ్రీను, తదితరులు ఉన్నారు.

# పూర్ణా మార్కెట్లో చిరు వ్యాపారుల..

**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

దక్షిణ నియోజకవర్గంలో పూర్ణా మార్కెట్లో ఈరోజు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక చిరు వ్యాపారస్తులను స్వయంగా వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి సమస్యలు పట్ల ఆరా తీశారు. చిరు వ్యాపారస్తుల సమస్యలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడంతో పాటు జరుగుతున్న పరిణామలపై వారితో చర్చించారు. ప్రభుత్వ అధికారులు సమూలంగా దుకాణాలను ఖాళీ చేయడం పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వ సిబ్బంది చేపట్టిన చర్యలు పట్ల ఎమ్మెల్యే వంశీ వివరణ కోరారు. అధిక ఆశీలు వసూళ్లు, పలువురు గుత్తాధిపత్యం చేస్తున్న అంశాలు ఎమ్మెల్యే దృష్టికి పలువురు వివరించారు. కొంతమంది చేతుల్లో అనేక షాపులు కేంద్రీకృతం కావడం వంటి అనేక అంశాలను ఎమ్మెల్యేకి స్థానిక వర్తకులు వివరించారు. పూర్ణ మార్కెట్ నుంచి రామకృష్ణ జంక్షన్ వరకు పాదయాత్రగా వెళ్లి ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యాపారస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరిస్తానని, వ్యాపారస్తులకు ఎటువంటి ఆటంకం కలగాకుండా, అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై, తమపై ఉందని అన్నారు. స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.కార్యక్రమంలో స్థానిక జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు ,వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# భర్త వికృత చేష్టలకు భార్య బలి

**విశాఖ క్రైం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త**

విశాఖలో దారుణ ఘటన వెలుగుచూసింది.భర్త నీచక వేదింపులు తాళలేక నవవధువు చిక్కాల వసంత (24) ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన గోపాలపట్నం నందమూరి కాలనీలో చోటుచేసుకుంది.అశ్లీల వీడియోలు చూపించి తీవ్రంగా టార్చర్ చేశాడు భర్త నాగేంద్రబాబు(26).దీంతో తట్టుకోలేక ఉరివేసుకుంది వసంత. నాగేంద్రబాబును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు.ఈ నేపథ్యంలోనే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.2024 లో వీరికి వివాహం జరిగింది.పెళ్లి జరిగిన నెల రోజుల నుంచే అతని నుంచి భార్యకు వేధింపులు మొదలయ్యాయని.మానవ మృగంగా మారి భార్యను వేధించాడు నాగేంద్ర.ముఖ్యంగా పోర్న్ వీడియోలకి బానిసగా మారి భార్యతో వికృత చేష్టలకు పాల్పడ్డాడు. రోజూ ట్యాబ్లెట్లు వేసుకుని భార్యకు నరకం చూపించాడు.తనకు లైంగిక సామర్థం కోసం పసరు మందులతో పాటు ప్రైవేట్ మందులను కూడా నాగేంద్ర వాడే వాడు.ఇలా రోజు అతను లైంగిక సామర్థం కోసం మెడిసిన్ వాడుతూ ఉండటంతో నాగేంద్రలో పొట్టిత్వ సామర్థం లోపించిందని సందేహ పడటం జరిగింది.అతని వికృతి చేష్టలకు ప్రతిరోజు భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతూ ఉండేవి.రాను రాను అతని కామ క్రోష్టి చేష్టలు మరింత పెరగడంతో ఆమె విసిగిపోయింది.తీవ్ర మనస్థాపానికి గురైంది. ఈ క్రమంలోనేఆమె ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇదిలా ఉండగా అత్తింటివారే తన కూతుర్ని చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని మృతురాలి తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. రోజు మాదిరిగానే గత రాత్రి కూడా ఫోన్ చేసిందని, అయితే రేపు వచ్చి మాట్లాడాతామని చెప్పామని, ఇంతలోనే వారి కుటుంబ సభ్యులు ఫోన్ చేసి ఆమె చనిపోయిందని చెప్పారని వెల్లడించింది.గోపాలపట్నం సీఐ గోలగాని అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు భర్త నాగేంద్రను అదుపులోకి తీసుకున్నారు.


ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖ జిల్లా గాజువాక స్టాఫ్ రిపోర్టర్, పెదగంట్యాడ, అక్కిరెడ్డిపాలెం, స్టీల్‌ప్లాంట్, అగనంపూడి, లంకెలపాలెం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 20-02-2025 గురువారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట విశాఖపట్నం, ఫోన్ నెం. 98483 06312


# కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం..

**పాడేరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త**



ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖరం గెలుపు కు కృషి చేయా లనీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధ కృష్ణ తణుకు నియోజకవర్గం అత్తిలి మండలం బుల్లిపాడు, గుమ్మం కోట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కోరారు, చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని అందుకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మేధావులు గెలిపించాలని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరి ఉన్నారని. ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పెరబత్తుల రాజశేఖర్%శీ% ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు నియోజకవర్గ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధ కృష్ణ వెంట మండల అధ్యక్షులు రాజశేఖర్ బిజెపి టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి పాసవ్వాలి - ఇతర మార్గాలు అన్వేషించవద్దు

**పాడేరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త**



రానున్న పదవ తరగతి రెగ్యులర్, ప్రైవేటు, సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలు మరియు ఇంటర్మీడియట్ రెగ్యులర్, సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలలో విద్యార్థులందరూ కష్టపడి చదివి పాసవ్వాలని, ఇతర మార్గాలు అన్వేషిం చవద్దని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పరీక్షార్థులకు హితబోధ చేసారు. శుక్రవారము కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా పరీక్షలు అత్యంత పకడ్బందీగా, ఎటువంటి లోటు పాట్లకు ఆశ్కారం లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక పరీక్షా కేంద్రాలలో సిసి కేమరాల నిఘా ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల ఫరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని, ఇంటర్నెట్ కేంద్రాలు, జిరాక్ష్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలోనికి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎవ్వరూ ఎలెక్ట్రానిక్ పరికరాలను తీసుకు వెళ్లరాదని, ముందుగానే పోలీస్ తనిఖీ చేసి, ఎలెక్ట్రానిక్ పరికరాలైన బ్లూ టూత్, స్మార్ట్ ఫోన్, తదితర వస్తువులు డిపాజిట్ చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలోను మాస్ కాపీయింగ్ కు ఆశ్కారం లేకుండా చూడాలని, పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల భవనాలపై కూడా నిఘా పెట్టాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలని, సమయం మించిన పిదప అనుమతించరాదని పేర్కొన్నారు. అవసరమైన ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను, నియమించాలన్నారు. సిసి కెమెరాల ఫీడ్ జిల్లా ప్రధాన కేంద్రంలోనే ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో వివిధ యాజమాన్యాల ఆధ్వర్యంలో ఉన్న 258 పాటశాలలకు చెందిన 11,766 మంది (బాలురు 5,476 ం బాలికలు 6,290) పదవ తరగతి పరీక్షకు హాజరు కానున్నారని అందులో తెలుగు మీడియం కు చెందిన 8,140 మంది, ఆంగ్ల మీడియం కు చెందిన 3,626 మంది ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ విధానంలో పదవ తరగతి పరీక్షకు మరో 1,297 మంది హాజరు అవుతున్నారని వివరించారు. వీరందరికీ ఒకే సారి మార్చ్ 17 నుండి 31 వరకు ఉదయం 09.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. అందుకు గాను 71 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో 18 కేంద్రాలలో ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా జరుగుతాయని వివరించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 6,518 మంది ఒకేషనల్ పరీక్షలకు 1,545 మంది, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలకు 5,335 మంది ఒకేషనల్ పరీక్షలకు 1,322 మంది కలిపి మొత్తం 15,055 మంది హాజరు కానున్నారని తెలిపారు. సార్వత్రిక విద్యా విధానంలో (ఓపెన్ స్కూల్) 1,699 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. అయితే ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు మార్చ్ ఒకటవ తేదీ నుండి 20 వ తేదీ వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని, అందుకు జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మాత్రం మార్చ్ మూడవ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగుతాయని, అందుకు గాను ఎనిమిది కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య తరలించాలని ఆదేశించారు. ముందుగానే ప్రతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి తగు త్రాగు నీటి సదుపాయం, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్లు పరిశీలించాలన్నారు. అదేవిధంగా కేంద్రం పరిసరాలు శుభ్రపరచాలన్నారు. డి.ఇ.ఓ కార్యాలయంలో ఇంటర్మీడియట్ కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలన్నారు. నిరంతర విధ్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. డిఆర్ఓ పద్మలత, డిఇఓ పి.బ్రహ్మాజీ రావు, గిరిజన సంక్షేమ డిడి ఎల్.రజని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.అప్పల రాము, సహాయ కమిషనర్ (పరీక్షలు) శశికుమార్, డిపిఓ లవరాజు, డివిజినల్ పిఒ పిఎస్ కుమార్, ఇపిడిసిఎల్ ఇఇ అప్పారావు, ఆర్టిసి డిఎం ఉమామహేశ్వర రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. దీనబంధు, వైద్యశాఖ, పోస్టల్ శాఖ, తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ సంఘాల ఐక్య వేదిక (యూఎఫ్‌బియు) ఆధ్వర్యంలో నిరసన

**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

బ్యాంక్ సంఘాల ఐక్య వేదిక యుఎఫ్ బియు ఆధ్వర్యంలో ఎల్ ఐ సి భవనం వద్ద అపరిష్కృత సమస్యల పరిష్కారం త్వరితగతిన చేపట్టాలని ఐబిఏ మరియు కేంద్ర ప్రభుత్వాలకు తెలియజేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ రంగ బ్యాంక్ ఉద్యోగులందరూ పాల్గొన్న ఈ కార్యక్రమం యూ ఎఫ్ బి యు కన్వీనర్ కామ్రేడ్ సుష్మా (ఎన్ సిబిఈ)ఆధ్వర్యంలో జరిగింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక విధానాల నిర్మూలన, ప్రభుత్వ రంగ బ్యాంకు లపై కేంద్ర ప్రభుత్వ మైక్రో మేనేజ్మెంట్ నివారణ, 5 రోజుల పనిదినాలు క్రొత్త ఉద్యోగుల నియామకం..ఫ్రీక్విజిట్ పన్ను..తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణ.. గ్రాట్యూటి మొదలగు అపరిష్కృత సమస్యల గురించి సభ్యులకు వివరించి ..వీటికి పరిష్కారం త్వరితగతిన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. మార్చి 24,25 తేదీలలో చేపట్టనున్న స్ట్రైక్ కోసం నేతలు కార్యాచరణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంక్ సంఘాల నాయకులు కామ్రేడ్ రమేష్ నాయుడు, కామ్రేడ్ ఈస్వర్, కామ్రేడ్ శ్రీనివాసరావు మరియు కామ్రేడ్ గిరి గార్లు పాల్గొని సభ్యుల నుద్దేశించి ప్రసంగించారు. 2019 ఫిబ్రవరి 14 పుల్వామ ఆత్మాహుతి దాడిలో మరణించిన 40మంది జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించారు. ఈనెల 21న మరోసారి చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున సభ్యులు విచ్చేసి జయప్రదం చేయాలని వక్తలు కోరారు.



# రేషన్ బియ్యం కల్తీపై జెసి జాహ్నవి విచారణ..

**ఎలమంచిలి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

మండలంలోని జంపపాలెం గ్రామంలో నెల పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం కల్తీ చేసి సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించడంతో స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం జాయింట్ కలెక్టర్ జాహ్నవి జంపపాలెం గ్రామంలో రేషన్ డీలర్ సరఫరా చేస్తున్న కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దారును మీరు తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నారా లేదా అంటూ ప్రశ్నించారు. 12వ తారీఖున ఫిర్యాదు వస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పంపిణీ చేసే కేంద్రాన్ని తనిఖీ చేసి తక్షణమే డీలర్ను, ఎం డి యు ఆపరేటర్ను తక్షణమే తొలగించి బ్లాక్లిస్టులో పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తుందని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని రేషన్ బియ్యం కలిపి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో వరహాలు, సివిల్ సప్లై డిటి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పేపర్ మోడలింగ్‌పై గీతం వర్క్‌షాప్

7వ పేజీ తరువాయి..

మోడలింగ్‌పై అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థులతో ఆసక్తి కలిగించేలా పేపర్ మోడలింగ్‌లను దగ్గర ఉండి తయారు చేయించారు. నౌసేనాబాగ్ కేంద్రీయ విద్యాలయంతో పాటు పొలాక్స్, ఇంటెలి తదితర పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. పేపర్ ఉపయోగించి వివిధ రకాల ఆకృతులు, నిర్మాణాలను రూపొందించడం ద్వారా ఆర్కిటెక్చర్‌పై కొత్త అవగాహన పొందారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ ప్రొఫెసర్ విభూతి సత్యదేవ్ మాట్లాడుతూ ఈ తరహా వర్క్‌షాప్‌ల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయవచ్చునన్నారు.

# బయో టెక్నాలజీ విభాగంలో విజయశ్రీ కి ఏయూ డాక్టరేట్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



ఆంధ్ర విశ్వవిద్యాలయం సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల బయో టెక్నాలజీ విభాగ పరిశోధక విద్యార్థిని యేనుగుపల్లి విజయశ్రీ కి ఏయూ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఈ ఎన్ ధనుంజయ్ రావు చేతుల మీదుగా ఆమె పీహెచ్ డీ పట్టా పొందారు. " గ్రీన్ సింథసిస్ అండ్ కేరెక్టరైజేషన్ అఫ్ మాగ్నీషియమ్ ఆక్సైడ్ నానోపార్టికల్ విత్ ఏన్ ఎంఫాసిస్ ఆన్ ది ఎఫెక్ట్ అఫ్ సీడ్ జర్మినేషన్, ఫిషియో లాజికల్, బయో మోలెక్యూలర్ అండ్ ప్రోటీఓమిక్ రెస్పాన్సస్ ఇన్ రెడ్ చిల్లీ కల్టివేర్స్" అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను విజయశ్రీ డాక్టరేట్ పొందారు. బయో టెక్నాలజీ విభాగ ప్రొఫెసర్ ఆచార్య జి. సుధాకర్ పర్యవేక్షణలో ఆమె పరిశోధనలు కొనసాగాయి. ఆమెను ఆచార్యులు పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

# వైభావోపేతంగా రాధా కృష్ణ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

**ఆనందపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠం మందిరంలో శుక్రవారం రాధా కృష్ణ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభావోపేతంగా నిర్వహించారు. ఉదయం వాస్తు యజ్ఞంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ హెూమం చేయడం వలన ఇంట్లో ఐశ్వర్యం, ఆరోగ్యం, శాంతి చేకూరుతుందని వేద పండితులు తమ ప్రవచనలో తెలిపారు.ఈ కార్యక్రమము హరే కృష్ణ మూవ్మెంట్ ప్రధాన పూజారి గుణ భద్ర దాస, వైస్ ప్రెసిడెంట్ (ఇస్కాన్ బెంగళూరు) కులశేఖర దాస, శ్రీవాస దాస, హరే కృష్ణ మూవ్మెంట్ ప్రెసిడెంట్ భక్త దాస ఆధ్వర్యంలో నిర్వహించగా 300 మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. విశ్వక్సేన ఆరాధన, శ్రీ సంగ్రహరణ, మట్టి తవ్వడం, వాస్తు మండల పూజ, హెూమం ద్వారా కరణ్యాస, అగన్యాస, ఆచారాలు నిర్వహించారు.

# రెవెన్యూ డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 ఏడాది రెవెన్యూ డైరీని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేసీ కె. మయూర్ అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ప్రెసిడెంట్, సెక్రటరీలతో కలిసి సంబంధిత డైరీని ఆవిష్కరించి అందుబాటులోకి తీసుకొచ్చారు. జిల్లాలోని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాల అధికారుల ఫోన్ నెంబర్లు, ఎమెర్జెన్సీ నెంబర్లు, పరిపాలనాపరమైన అంశాలపై సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర వివరాలను డైరీలో పొందుపరిచినట్లు రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవో పి.శ్రీలేఖ, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ త్రినాథరావు, కార్యదర్శి రమేశ్, స్టేట్ సెక్రటరీ డి.రాజేందర వర్మ, జిల్లా వైస్ ప్రెసిండెంట్లు శ్యామ్ ప్రసాద్, శైలజ, సిటీ ప్రెసిడెంట్ నియోగ్, హౌస్ బిల్డింగ్ సొసైటీ రవిశంకర్ హౌస్ ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామయ్యవలస వద్ద గంజాయితో పట్టుబడ్డ వ్యక్తి అరెస్టు

**పద్మనాభం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలో సామయ్యవలస గ్రామంలో స్థానికుల సమాచారం మేరకు శుక్రవారం దాడిచేసి గంజాయితో పట్టబడ్డ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన జె.పుటేల్‌ను అరెస్టు చేసి రిమాండుకి పంపినట్లు సి.ఐ.సి.హెచ్.శ్రీధర్ చెప్పారు. పుటేల్ వద్ద నుండి కేజీ గంజాయి,సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.జామి సరేష్ పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా విశాఖ ఆపరేషనల్ సర్కిల్

**మాధవధార, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ 2024-25 ఫిబ్రవరి 2 నుండి 8 వరకు నెల్లూరులో గల క్రికెట్ మైదానంలో నిర్వహించారు. ఈ పోటీలలో మెత్తం 33 జట్లు పాల్గొన్నాయి. హెూరా హెూరిగా జరిగిన ఈ పోటీలలో ఫైనల్స్‌లో ఎస్పీడీసీయల్ నెల్లూరు జట్టు పై ఏపి ఈపిడీసియల్ విశాఖ ఆపరేషన్ సర్కిల్ జట్టు హెూరాహెూరిగా తలపడి 6 వికెట్‌లతో విశాఖ ఆపరేషన్ సర్కిల్ టోర్నమెంట్ కైవాసం చేసుకుంది. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో గెలుపొందిన విశాఖ జట్టును పర్యవేక్షణ ఇంజనీర్ శ్యామ్ బాబు, జోన్ -3 ఈఈ పోలాకి శ్రీనివాస్ రావు, జోన్ - 1 ఈఈ బి ఎస్ నాయుడు, జోన్-2 ఈఈ బి కె నాయుడు మరియు ఇతర అధికారులు జట్టును సన్మానించారు.శ్యామ్ బాబు జట్టు ను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# హెచ్‌పిసిఎల్ సొసైటీ కార్మికుడు దారుణ హత్య

**గాజువాక,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**



ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య జరిగిన వివాదంలో కత్తిపోట్లకు గురైన శ్యామ్ (31)చికిత్స పొందుతూ మృతి చెందాడు. మల్కాపురం పోలిస్టేషన్ పరిధి మల్కాపురం ఆటో స్టాండ్ వద్ద గురువారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. మల్కాపురం సి ఐ విద్యా సాగర్ తెలిపిన వివరాలు ప్రకారం....మల్కాపురం పల్లి వీధిలో కుటుంబంతో నివాసం ఉంటున్న శ్యామ్ హెచ్ పి సి ఎల్ సొసైటీలో కార్మికుడుగా గత కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తూ ఖాళీ సమయంలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అదే ప్రాంతంలోని జనతాకాలనీ లో నివసిస్తున్న ఆటో డ్రైవర్ సి హెచ్ అప్పలరెడ్డిల మధ్య గురువారం అర్ధరాత్రి మల్కాపురం ఆటో స్టాండ్ ప్రాంతంలో స్వల్ప వివాదం జరిగింది. దింతో ఆటోలో నిద్రిస్తున్న శామ్యూల్‌ను అప్పలరెడ్డి తన వద్ద ఉన్న కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరిచి పరారైయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానికులు వైద్యంకోసంమొదట స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి కి అనంతరం మెరుగైన వైద్యం కోసం కె జి హెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతిని కుటుంబం ఫిర్యాదు మేరకు పోలీసులు నిందుతున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని మల్కాపురం పోలిస్టేషన్ సి ఐ విద్యాసాగర్ తెలిపారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పీఠాపురం కాలనీ బ్రాంచ్.
విశాఖపట్నం-530003. ఫోన్: 9642655553.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 24.02.2025 సోమవారం మ॥ 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం పీఠాపురం కాలనీ బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 024516630001000 | శ్రీ చొప్పవట్ల శ్రీధర్, తండ్రి: అప్పారావు, 52-7-10, పాతరేసపువానిపాలెం, విశాఖపట్నం-530013. | 17.9 గ్రాములు |
| 024516630000343 | శ్రీ గోగర సాయి పవన్ కుమార్, తండ్రి: రామకృష్ణ, 54-1-14/4, 2వీధి, ఒంగోలు, ప్రకాశం - 523001. | 10.2 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 24.02.2025 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "పీఠాపురం కాలనీ బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 15.02.2025 సం/- బ్రాంచ్ మేనేజర్, ఫోన్: 9642655553

## డి-ఫారం రైతులకు చెట్లు పరిహారం ఇప్పించాలి: హోం మంత్రి అనితకు వినతి



నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని ఏపీఐఐసీ భూసేకరణ చేసిన భూములకు సంబంధించి కిరాయితీదారులకు ఏ విధంగా చెట్లు పరిహారం ఇచ్చారో ఆ విధంగానే డి- ఫారం రైతులకు చెట్లు పరిహారం ఇవ్వాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు వినతి పత్రం అందజేశారు. నక్కపల్లి వచ్చిన సందర్భంగా మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ విధంగా చెట్లు పరిహారం అందజేస్తే సుమారు 2000 మంది రైతు కుటుంబాలకు న్యాయం చేసిన వారు అవుతారని వెంకటరమణ హోంమంత్రికి తెలియజేశారు. ఆయనతోపాటు జనసేన మండల పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పాత్రికేయుడికి తీవ్ర గాయాలు -పలువురు పరామర్శ.!

నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



నక్కపల్లి వెదుళ్ళ పాలెం జాతీయ రహదారిపై ఎలమంచిలి విశాలాంధ్ర సీనియర్ పాత్రికేయుడు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మెల్ల గోవిందు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మండలంలోని కాగిత గ్రామానికి చెందిన గోవిందు తన పని ముగించుకొని ఇంటికి వస్తుండగా లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అనకాపల్లి ప్రైవేట్ ఆసుపత్రికి తర లించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు శేఖర్‌తో పాటు ఎలమంచిలికి చెందిన యూనియన్ నాయకులు శ్రీమాన్, సుబ్బరాజు, చిట్టిబాబు, గంగాధర్, సంతోష్ తదితరులు చేరుకొని కుటుంబ సభ్యులను పరా మర్శించి ధైర్యం చెప్పారు. విశాలాంధ్ర మేనేజర్ నరసింహులతో పాటు పలువురు పాత్రికేయులు చేరు కొని వైద్యులతో మెరుగైన వైద్యం కోసం మాట్లాడారు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర నాయకులు సిహెచ్ఎల్ బి.స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల కిషోర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు లు ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులతో మాట్లాడి వైద్యుల్ని సంప్రదిస్తున్నారు. ప్రస్తుతం గోవిందు ఐసీ లో ఉన్నారు. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## క్రికెట్ పోటీలు ప్రారంభం..!



నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యం లో మండలంలోని రాజయ్యపేటలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు శుక్రవారం ప్రారం భించారు. పోటీల్లో అనేకమంది జట్లు పాల్గొంటు న్నారు. విజేతలకు మహాశివరాత్రి రోజున బహుమ తులను పంపిణీ చేస్తామని జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిక్కి స్వామి తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పద్మావతి విస్తృత ప్రచారం.!

నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎస్ఎస్ పద్మావతి శుక్రవారం వివిధ మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలపై పనిచేస్తానని వారితో మాట్లాడి హామీ ఇచ్చారు. ఆమెతో పాటు పలు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఇంటర్మీడియెట్, పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ విజయకృష్ణన్



అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

జిల్లాలో ఇంటర్మీడియెట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బం దీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పా ట్లలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరం లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వ హించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారు లందరూ సమన్వయంతో పనిచేసి, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పక్కాగా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసారు. రైల్వే గేట్లు గల గ్రామాల నుంచి విద్యార్థులు ముందుగా బయలు దేరేటట్లు చూడాలని తెలిపారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు ఏర్పాటు చేయాలని అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు దగ్గరలోని జెరాక్స్ సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయాలని తెలిపారు. పరీక్షా పత్రాలకు, తనిఖీ బృందాలకు ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేయుటకు సిట్టింగు, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని, పరీక్షల నిర్వహణ అనంతరం జవాబు పత్రాల బండిల్స్ సకాలంలో పంపించుటకు పరీక్షల నిర్వహణ అధికారులకు తపాలా శాఖ సిబ్బంది సహకరించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఆయా శాఖలకు కేటాయించిన పనులను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. జిల్లా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషను అధికారి బి.సుజాత ఇంటర్మీడియెట్ పరీక్షల వివరాలు తెలియజేస్తూ 01.03.2025 నుండి 20.01.2025 వరకు ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లాలో 34 సెంటర్లు ఏర్పాటుచేయడం జరిగిందని విద్యార్థులు పరీక్షా సమయానికి ముం దుగా చేరుకోవాలని కోరారు. దేవరపల్లి, కె.డి.పేట పరీక్షా కేంద్రాలలో అదనపు భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి జి.రవికుమార్, ఆర్.టి.సి. డిపో మేనేజరు కె.పద్మావతి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. ఇంద్రావతి, గ్రామవార్డు సచివా లయ అధికారి బి.నాగలక్ష్మి, పోలీసు, ఎలక్ట్రికల్, ట్రెజరీ, పంచాయతీ శాఖల అధికారులు హాజరైనారు.

## సంజీవయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



దామోదరం సంజీవయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. దామో దరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలను జిల్లా సాం ఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యా లయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దామో దరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా, దేశంలోనే తొలి దళిత ముఖ్య మంత్రిగా దామోదరం సంజీవయ్య పనిచేయడం గర్వకారణమని అన్నారు. ఆ పిన్నవయసులో ముఖ్య మంత్రి అయిన ఘనత ఈయనకే దక్కిందన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి పరిస్థితులను ఎదుర్కొని, కష్టపడి చదువుకొని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అనేక పదవులు నిర్వహించి దేశానికి విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, ఇంచార్జి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె.రాజేశ్వరి, కె.ఆర్.ఆర్.సి ప్రత్యేక ఉపకలెక్టర్ సుబ్బలక్ష్మి, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, సాంఘిక సంక్షేమ వసతి గృహసంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, సంక్షేమ సహాయకులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన పెద్దపాడు

ముంచింగిపుట్, రూరల్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త



మండలంలోని కొత్త పంచాయతీ కేంద్రంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ రెండు రోజులుగా నిర్వహిం చారు. ఆ పంచాయతీ సర్పంచ్ లకే అర్జున్ ఆధ్వ ర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 10 వాలీబాల్ టీములు పాల్గొనగా పంచాయతీ పెద్దపాడు గ్రామ వాలీబాల్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో గెలుపొందిన పెద్దపాడు వాలీబాల్ టీంకు రూ. 20, 000, రెండో స్థానంలో గెలుపొందిన కొత్త జీసిబి టీం రూ.10,000 శనివారం బహుమతులు ప్రధానం చేస్తామని ఆ పంచాయతీ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గణపతి, ఎంపీటీసీ విజయ, సీనియర్ నాయకులు చిరంజీవి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్యకి ఘన నివాళులు అర్పించిన జిల్లా అదనపు ఎస్పీ దేవ ప్రసాద్

అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి అయిన దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులర్పించారు. దామోదరం సంజీవయ్య సంయుక్త మద్రాసు రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వంలో అనేక పదవులను నిర్వహించి ప్రజా సేవలో తమదైన ముద్ర వేశారు. 38 ఏళ్ల పిన్న వయసులో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన ఘనత ఆయనదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు, ఎస్సైలు వెంకన్న, విశ్వనాథం, అలాగే జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్‌పై అవగాహన సదస్సు




అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

స్థానిక హెూటల్ సన్ క్యాస్ట్‌లో శుక్రవారం పీఎం సూర్య ఘర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకంపై అవగాహన, సత్ఫలితాలు, బ్యాంకు రుణాలు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాలో అన్ని బ్రాంచ్‌ల బ్యాంక్ మేనేజర్లు, శాఖల నిర్వహకులు, డీఆర్ డీఏ పీడీ శచీ దేవి, స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్, ఏపీజీవీబీ ఆర్ ఎం, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ, అన్ని మండలాల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, అనకాపల్లి సర్కిల్ సూపరింట్ ఇంజనీర్ జి. ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె. రాజశేఖర్, నర్సీపట్నం డివిజన్, కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు పాల్గొన్నారు. పీఎం సూర్యఘర్ పై ఓరియంటేషన్ కం కోఆర్డినేషన్ మీటింగ్ ను నిర్వహించారు. దీనిలో సోలార్ ప్యానల్స్ వండర్స్ పాల్గొనడం జరిగింది. బ్యాంకుల నుండి రుణాలు మంజూరు కోసం డీఆర్ డీఏ 10% మార్జిన్ మనీ నిధులు సమర్పించడంపై సమావేశం నిర్వహించడం జరిగినది.

## తహశీల్దార్ కార్యాలయంలో డిఆర్ఓ తనిఖీలు

గొలుగొండ ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



గొలుగొండ తాహశీల్దార్ కార్యాలయంలో డిఆర్ఓ జిల్లా రెవెన్యూ అధికారి వైఎస్‌వికెజి ఎస్ఎల్ సత్యనారాయణరావుతో పాటు డిఎస్ఓ కెవిఎల్ మూర్తి, వై.శివకుమార్, జివి రామకృష్ణ అన్ని విభాగల్లో రికార్డులు తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ తనిఖీలు కొనసాగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాదిలో జరిగే కార్యక్రమంలో భాగంగానే ఇతనికి నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యాలయం పనితీరు, ఫిర్యాదులు, పరిష్కారం తోపాటు భూ సమస్యల, మ్యుటేషన్, వివాదాలు, సర్వే విభాగం తోపాటు అన్ని విభాగాలపై రికార్డులు పరిశీలిస్తున్నామని అన్నారు. తహశీల్దార్ సాంబార్, డిప్యూటీ తాసిల్దార్, జూనియర్ అసిస్టెంట్, ఆర్ ఐ లు తో పాటు అన్ని రికార్డులను పరిశీలించారు. తహశీల్దార్ శ్రీనివాసరావు,డిప్యూటీ తాహశీల్దార్ చైన్లు కార్యాలయం సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు గాడిలో పడిన గోవాడ షుగర్ క్రషింగ్

చోడవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఈ యాడాది సీజనకు సంబంధించి ఎట్టకేలకు గోవాడ సుగర్స్ గానుగాట గాడిలో పడింది 2024–25 సీజనుకు సంబంధించి జనవరి 21న గానుగాట ప్రారంభించారు. ప్రారంభ దశలో ఫ్యాక్టరీ బాయిలర్, టర్బైన్ వద్ద కొంత అవాంతరాలు రావటం వలన, రైతులకు ఇచ్చిన కటింగ్ ఆర్డర్స్ ప్రకారము చెరకు గానుగాట జరగక పోవడం వలన రైతు సభ్యులకు కొంత అసౌకర్యం ఏర్పడిందని ఫ్యాక్టరీ ఎండి వి సన్యాసినాయుడు శుక్రవారం తెలిపారు.వెనువెంటనే ఫ్యాక్టరీ మెషినరీ లోపాలు సరిదిద్ది, సిబ్బంది కొరతను అదిగమించి క్రషింగ్ గాడిలోపడే విధంగా చేసి యార్డులో వచ్చిన చెరకు వచ్చినట్లు ఈనెల 13 నుండి రెండు బాయిలర్లను లైన్లోకి తీసుకొని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయగలగుతున్నామన్నారు. క్షేత్ర స్థాయి అధికారులతో విస్తృతముగా చర్చించి అటు కేన్,ఇటు ఇంజనీరింగ్, ప్రోసెస్ డిపార్ట్మెంట్లను సమన్వయం చేసి ఫ్యాక్టరీని పూర్తి గాడిలో పెట్టడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీ లో నైపుణ్యం గల కార్మికులు,ఉద్యోగులు పదవీ విరమణ తరువాత వున్న కార్మికులతో నైపుణ్య పని చేయిస్తూ ఫ్యాక్టరీని ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. కాబట్టి సభ్య రైతులు అధైర్యపడకుండా వారి వారి చెరకు నాట్లు కార్శిల తేదీలను బట్టి కటింగ్ ఆర్డర్ తీసుకొని ఫ్యాక్టరీకి సరఫరా చేయాలని కోరుతున్నారు. అలాగే రానున్న సీజనుకు ఇప్పటి నుండే పొలం తయారు చేసుకొని చెరకు నాట్లు విరివిగా నాటి సభ్య రైతులందరూ ఫ్యాక్టరీ అభివృద్ధికి చేయుదు నివ్వాలని ఎండి కోరుతున్నారు.

## విధి నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

మాకవరపాలెం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



సచివాలయాల పరిధిలోని ప్రజలకు అందవలసిన సేవలు సత్వరమే అందేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు శు క్రవారం మండలంలోని జి.కోడూరు,రాచపల్లి సచివాలయా లను ఎంపీడీవో సందర్శించి, అక్కడ పరిస్థితులను సమీక్షించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ భారత్, కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది హాజరుకావాలని ఆదేశించారు. ప్రభుత్వ సంబంధించి, వివిధ సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు : చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత



చింతపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ చింతపల్లిలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టి, మరమ్మతులకు గురైన నీటి గొట్టాలను గుర్తించి వాటిని మరమ్మత్తులు చేయించడం జరుగుతుందని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. శుక్రవారం ఆమె ఆర్.డబ్ల్యు.ఎస్.ఏ.ఈ.స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌లతో కలిసి నీటి సమస్య ఉన్న ప్రాంతాలకు తిరిగి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరమ్మత్తులకు గురైన నీటి గొట్టాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త పైపులు వేయడం జరుగుతుందన్నారు. నీటి సమస్య ఉన్న ప్రాంతంలో తిరిగి అదే సమస్య పునరువృతం కాకుండా పరిష్కార మార్గం చూపించాలని ఆర్డబ్ల్యుఎస్.జే.ఈ.స్వర్ణలతను ఆమె కోరారు. అలాగే జిల్లా పరిషత్ నిధులతో చైర్మన్ జల్లిపల్లి సుభద్ర మంజూరు చేసి, గతంలో తవ్వించిన బోర్లకు మోటార్ల లను అమర్చాలని కార్యదర్శి శ్రీధర్‌కు జె.ఈ.స్వర్ణలత సూచించారు. ఇందులో భాగంగా పంచాయతీ నుంచి నీళ్ల ట్యాంకును నీటి సమస్య గల ప్రాంతాలకు పంపించడం జరుగుతుందన్నారు. ప్రజలు నీటిని సద్వినియోగం చేసుకోవాలని, నీటిని వృధా చేయవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ,ఆర్డబ్ల్యుఎస్ సిబ్బంది, వైకాపా నాయకులు ముత్త శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి: సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్

పాడేరు,ఫిబ్రవరి14, ప్రభాతవార్త



ప్రముఖ శైవ క్షేత్రం మత్స్యగుండం మహాశివరాత్రి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ పేర్కొన్నారు. ఈనెల 25, 26, 27 తేదీలలో మూడు రోజులు పాటు నిర్వహించనున్న మత్స్యగుండం జాతర ఏర్పాట్లపై శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులు, ఉత్సవ కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మూడు రోజులు తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నిరంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని హుకుంపేట వైద్యాధికారికి చెప్పారు. మెరుగైన పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని పంచాయితీ అధికారులకు చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మత్స్య గుండం సమీపంలో గజ ఈత గాళ్లను నియమించాలని మత్స్యశాఖ అధికారులకు చెప్పారు. జిసిసి స్టాల్ ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులకు రవాణా ఇబ్బందులు లేకుండా బస్సులు నడపాలన్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు మరమ్మతులు చేపట్టాలన్నారు. అధికారులందరూ ముందుగా మత్స్యగుండం సందర్శించి పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కార్యాలయపు పరిపాలనాధికారి పోల రాజు, హుకుంపేట తాహశీల్దారు కె.జయ ప్రకాష్, గిరిజన సంక్షేమ శాఖ డి.ఇ. దృవ, పంచాయితీ రాజ్ ఎ ఇ సంజీవరావు, ఉత్సవ కమిటీ చైర్ పర్సన్, సర్పంచ్ ఎస్. శాంతకుమారి, అధ్యక్షులు మినుముల గోపాల పాత్రుడు, ప్రధాన కార్యాదర్శి. పాంగి కొండబాబు, కోశాధికారి చెట్టి హరినాథ్ ఆలయ కమిటీ సభ్యులు తమర్బ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పీసా చట్టంపై అందరూ అవగాహన పెంచుకోవాలి - పరిశీలన అధికారి రమేష్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



అందరూ అవగాహన పెంచుకోవాలని ఏ పి ఎస్ ఐ ఆర్ డి పరిశీలన అధికారి రమేష్ అన్నారు. శుక్రవారం పీసా చట్టంపై రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాల యంలో జరుగుతున్న పీసా శిక్షణ కార్యక్రమాన్ని అధి కారులు ఆకస్మిక తనిఖీ చేసారు. పిసాచట్టంపై శిక్షణ తరగతుల కార్యక్రమానికి అందరూ హాజరయ్యి, పిసా చట్టం అమలుకు సహకరించాలని ఈ రోజు వార్డు సభ్యుల శిక్షణ తరగతులలో ఏపియస్ఐఆర్ డి పరిశీలన అధికారి రమేష్ కోరారు. ఆయన మాట్లాడుతూ పిసా చట్టం అంటే పంచాయితీ రాజ్ చట్టానికి ఎక్సెంప్షన్ అని, షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులు సొంత ఆలోచనలతో స్వయం పరిపాలన చేసుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ చట్టం ద్వారా గిరిజనులకు ఎంతో మేలు కలుగుతుందని, విద్య, వైద్యం, ఉపాధి, త్రాగునీరు, అభివృద్ధి తదితర అంశాలలో పిసా గ్రామసభలు ద్వారా స్వయం నిర్ణయాలు తీసుకుని అభివృద్ధి ప్రణాళిక తయారు చేసి అమలు చేయవచ్చని అన్నారు. ఈటిసి సామర్లకోట నుండి వచ్చిన పద్మజ మాట్లాడుతూ పిసాచట్టం పై అవగాహన కల్పించుకోవాలని తెలిపియున్నారు. మండల అభివృద్ధి అధికారి ఎల్.యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ పిసాచట్టం ఆవశ్యకతను వివరిస్తూ షెడ్యూల్ ప్రాంతంలో పిసాచట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఎంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరరావు, ఇ.టి.సి. సామర్లకోట పద్మజ ఎమ్ఓటిలు ఎ.కోటేశ్వరరావు ఇన్చార్జి (ఈఓఆర్‌టి), పంచాయితీ కార్యదర్శులు కోనేటి రాంబాబు, రొంగల కిషోర్, సుమర్ల రాంబాబు, గోవిందరాజు, కె.బాలురెడ్డి, 66 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు మృతి.. ఎమ్మెల్యే దంపతులు సంతాపం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



లాగరాయి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పూసం సత్యనారాయణ శుక్రవారం ఇంటివద్దే మరణించారు. ఇదే మండలం గింజర్తి ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, యం.విజయ్ భాస్కర్ దంపతులు ఉపాధ్యాయులు సత్యనారాయణ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. మరణించిన ఉపాధ్యాయుని భార్య ఎమ్మెల్యే శిరీషాదేవికి సోదరి. ప్రభుత్వ మట్టి ఖర్చులు నిమిత్తం రూ. 25 వేలు యం.ఇ.ఓలు కె.వి.వి. సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి కుటుంబీకులకు అందించారు. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల యు. టి. ఎఫ్ అధ్యక్షులు పి. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను సంతాపం తెలిపారు.

## ముర్లవానిపాలెంలో అడవిరాజులు పండుగ



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

రాజవొమ్మంగి పంచాయితీ ముర్ల వానిపాలెం గ్రామం లో శుక్రవారం అడవిరాజులు బాబు పండుగను చేసు కొన్నారు. గ్రామానికి చెందిన సోముల పెద గంగమ్మ, ఇరటా అప్పలరాజు ఆధ్వర్యంలో దప్పులు తో అడవి రాజులు వేషాలతో చిన్నారులు గ్రామమంతా తిరగటం జరిగింది. ప్రతీ ఇంటి ముందు నీటితో వారదిగా వేసి పూజలను చేశారు. అక్కడనుండి సమీప గ్రామం లో ఉన్న అడవి రాజులు గుడికి వెళ్లి మొక్కులను తీర్చుకొన్నారు. అన్నదానం కార్యక్రమం జరిగింది.

## పీసాపై కమిటీ సభ్యులకు అవగాహన అవసరం

కొయ్యూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



పీసాచట్టం పై కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని, ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పెసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, స్థానిక సర్పంచ్ లకు శుక్రవారం శిక్షణతరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తొలిరోజు శిక్షణ లో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీవో ప్రసాద్, మాట్లాడుతూ పీసా చట్టాన్ని పటిష్టంగా చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అందరి సమిష్టి సహకారం ఉంటేనే గ్రామాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధ్యం అవుతుందని, అందుకోసం అంతా కలిసి కట్టుగా కృషి చేయాలని ఎంపీపీ రమేష్ బాబు అన్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డిప్యూటీ డైరక్టర్ జి. రామనాథం పరిశీలకులుగా హాజరై పీసా చట్టంపై శిక్షణ తరగతులు ప్రారంభించి గిరిజన ప్రాంతంలో సక్రమంగా వినియోగించు కోవాలని, పలు విధి విధానాలను అనుసరించి అవగాహన కల్పించారు. ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ– ఈ శిక్షణ తరగతులకు షెడ్యూల్ ప్రకారం అంతా హాజరై పూర్తిగా అవగాహన పర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసా నూతన ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## పారదర్శకంగా మెడికల్ కళాశాల ఖాళీల భర్తీ : కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 34 కేటగిరీలలో ఖాళీగా ఉన్న 244 పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చెయడ0 జరుగుతుదని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. పోస్టులు అమ్ముకుంటున్నారన్న వదంతులు తన దృష్టికి వచ్చిందని, అటువంటి వదంతులు ఎవ్వరూ నమ్మవద్దని, ఎవరూ ఎవరికీ డబ్బులు ఇచ్చి మోస పోవద్దని సూచించారు. ప్రభుత్వ నిభంధనల ప్రకారం నోటిపై చేసిన పోస్టులను రోస్టర్ అనుసరించి మాత్రమె ఖాళీలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. నియామక0, ధృవపత్రాల పరిశీలనకు ఒక నోడల్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్ధుల మార్కు లిస్టులు, అనుభవం తదితర అంశాల ఆధారంగా మెరిట్ లిస్టు ప్రకటించడం జరుగుతుందని, మెరిట్ లిస్టు ప్రకారమే తుది జాబితా ప్రకటించి భర్తీ చెయడ0 జరుగుతుందని కలెక్టర్ వివరించారు. వదంతులను, రూమర్లను నమ్మవద్దని, ఎవరైనా డబ్బులు అడిగినట్లు తెలిస్తే కళాశాల ప్రిన్సిపాల్‌కు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారిపై కటిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## ప్రజా ప్రతినిదులు సమస్యలు పరిష్కరించే బాధ్యత అధికారులదే..

పాడేరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త




గ్రామ పంచాయితీ స్థాయిలో నెలకొని ఉన్న సమస్యలు ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టిలో పెడితే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచించారు.పాడేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి సోనారి రత్నకుమారి అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు గ్రామాలు అభివృద్ధి కోసం అలాగే స్థానిక సమస్యలు సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తారని ఆ సమస్యలు పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.తాను ఈ గ్రామానికి వెళ్ళినా త్రాగునీటి సమస్యలు కోసమే ప్రజలు చెబు తున్నారని జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో త్రాగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కేంద్రం లైన్ ఇలా ఉంటే గ్రామాల్లో నీటి సమస్యలు ఈ విధంగా ఉంటాయో అధికారులు అర్థం చేసుకొని వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా అధి కారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆదేశించారు.సమావేశానికి వచ్చే అధికారుల వద్ద పూర్తి స్థాయిలో సమాచారంతో రావాలని గత సమావేశంలో వచ్చిన సమస్యలు ఎంత వరకు పరుస్కరించారో ప్రజా ప్రతినిధులకు స్పష్టం చేయాలని అర్ డబ్ల్యు అధికారులను ఎమ్మెల్యే సూచించారు.అలాగే సర్పంచులు,ఎంపి టిసిలు మాట్లాడుతూ సమస్యలు తెలియ జేయడానికి కార్యాలయాలకు వెళితే కనీసం గౌరవం ఇవ్వకుండా సమస్యలు పరిష్కరించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని గ్రామాల్లో సి సి రోడ్లు నిర్మాణాలు చేపట్టటం లేదని రోడ్ల కోసం అడిగితే అధికారుల నుంచి సరైన సమాధానం రావటం లేదని గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు,సి సి రోడ్ల నిర్మాణాలు జరగటం లేదని ఇలా ఐతే స్థానిక ప్రజలకు ఏం సమాధానం చెప్పాలంటూ..అలాగే గతంలో చేపట్టిన త్రాగునీటి పనులకు బిల్లులు చెల్లించలేదని పలు సమస్యలపై సర్వసభ్య సమావేశంలో సర్పంచులు,ఎంపీటీసీలు సమస్యలు పరిష్కరించాలని అధికారులను నిలదీశారు.ఈ సర్వసభ్య సమావేశంలో పాడేరు ఎం పి డి ఓ డేవిడ్ రాజు,ఈఓఅర్డి రమేష్,ఎం ఈ ఓ విశ్వప్రసాద్,హౌసింగ్ ఎ ఇ ఈశ్వరరావు,వివిధ శాఖల మండల అధికారులు,సర్పంచులు,ఎంపీటీసీలు,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం

పాడేరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయంలో కుంతూరు తౌడయ్య, కనకాలమ్మ దంపతులు ఆర్థిక సహాయంతో కుమారుడు డాక్టర్ వెంకట సత్య వరప్రసాద్ హిందూ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శ కిల్లు కోటిబాబు,ఆలయ కమిటీ సభ్యులు సల్లా రామకృష్ణ,బి. వెంకటరమణ, దన్నేటిపలాసి రాము, తమర్భప్రసాద్ నాయుడు, కొణతాల సతీష్, లకే రత్నబాయి, కిల్లు చంద్రమోహన్, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, దంపతులు కారు రాము,బి.హరి బాబు,కిల్లు శ్రవణ్ కుమార్, పలాసి రమణమ్మ,మహిళా సేవకులు సల్లా లింగమ్మ, అప్పలమ్మ, వరలక్ష్మి, గంగ పూజారి వెంకటలక్ష్మి, తిరుపతి బాలనాగమ్మ, వేణి, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్యప్రకాష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలి



చీపురుపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

వచ్చే నెల 2,3,4 తేదీలలో చీపురుపల్లిలో ఘనంగా జరగనున్న శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి జరిపి విజయవంతం చేయాలని చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిణి జి.వి సత్యవాణి సూచించారు. శుక్రవారం నాడు చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో చీపురుపల్లి మండలంలోని అధికారులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రజాప్రతినిధులతో, జాతర ఏర్పాట్లుపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసరావు సారథ్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆర్డీవో సత్యవాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చీపురుపల్లిలో మూడు రోజులు పాటు జరగనున్న జాతర మహోత్స వాలకు లక్షలాది మంది భక్తులు హాజరు కానున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకరా ్యలు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రత్యేకించి పారిశుద్ధ్యం, వైద్యం, తాగునీటి ఇబ్బంఉలు లేకుండా సంబంఇత శాఖాదికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విద్యుత్‌శాఖకు సంబందించి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అవసరమైన చోట్ల విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ ఎస్.రాఘవులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు చీపురుపలి ప్రధాన కేంద్రంలో జరగనున్న సుమారు 700 మంది సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. జాతర జరిగే ప్రాంతంలో యాభై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీతో పాటు అధికారులకు డిఎస్పీ సూచించారు. జాతర జరిగే ప్రాంతంలో ప్రైవేటు వ్యక్తులు డోను ఎగురవేయకూడదని వాటిని నిషేదిస్తున్నామని ఈ సందర్భంగా డిఎస్పీ వివరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పక్షాలకు సంబందించి ఎటువంటి ప్రచార హోర్డింగ్‌లు గాని బ్యానర్లు గాని ఏర్పాటు చేయకూడదన్నారు. ఉత్సవాల్లో ఎటువంటి అశ్లీల ప్రదర్శనలు జరపరాదని అదేవిధంగా బోకాటలు పేకాటలు నిషేదించడం జరుగుతుందన్నారు. ప్రదానంగా జాతర జరిగే ప్రాంతాల్లో ఎటువంటి బెల్ట్‌షాపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మందుబాబులు ఆకతాయిల కారణంగా జాతరలో ఎటుంటి అల్లర్లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిఎస్పీ కోరారు. సుమారు వందమంది వరకు ప్రత్యేక వాలంటీర్లను ఏర్పాటు చేయనుననట్లు వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు కూడా జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.రాజారావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకరరావు, స్థానిక నాయకులు రౌతు కామునాయుడు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, విసనగిరి శ్రీనివాసరావు, గద్దె అనురాగ్, ఎస్.ఐ ఎల్.దామోదరరావు, అగ్నిమాపక, పంచాయతీ, విద్యుత్ వైద్యశాఖాధికారులతో పాటు పలువురు సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## సారా కేసులు ఎక్కువ ఉంటే రౌడీషీటర్ : టౌన్‌సిఐ

సాలూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



నాటుసారా కేసుల్లో పట్టుబడిన వారిపై ఎక్కువ కేసులు ఉంటే వారిపై రౌడీషీటర్ ఓపెన్ చేస్తామని పట్టణ సిఐ అప్పలనాయుడు తెలిపారు. శుక్రవారం ఉదయం పట్టణంలో ఉన్న ఎరుకులవీధి, చిన్నవీధి అలాగే పెద్దవీధిలో ఇంతకుముందు సారా కేసుల నిందితులను టౌన్ పోలీస్టేషన్‌కు తీసుకొచ్చి అవగాహన కల్పించారు. ఇక నుంచి ఒకరిపై ఒక సారా కేసు కన్నా ఎక్కువ కేసులు ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని రౌడీషటర్ ఓపెన్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా సారా కేసుల్లో మహిళలు పట్టుబడిన వారిపై కూడా రౌడీషీటర్ ఓపెన్ చేస్తామని అలాగే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. సుమారు 25 మందికి ఫొటోలు తీయించి తహశీల్దార్‌తో బైండోవర్ చేస్తామని స్థానిక విలేకర్లకు తెలిపారు. ఎ.ఎస్.ఐ వల్లి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో 543 మంది ఎమ్మెల్సీ ఓటర్లు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఈ నెల 27వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి ఎస్.కోట నియోజకవర్గంలో 543 మంది ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును వినియోగించు కోనున్నారని ఎలక్షన్ డీటీ సునీత తెలిపారు. నియోజకవర్గంలో మండలాల వారీగా ఉన్న ఉపాధ్యాయ ఓటర్లను పరిశీలిస్తే ఎస్.కోట మండలంలో 189 మంది ఉపాధ్యాయులు, కొత్తవలసలో 132, జామిలో 111, లక్కవరపుకోటలో 63, వేపాడలో 48 మంది ఇంఉదలో పురుషులు 381, మహిళలు 162 కలిసి మొత్తం 543 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. ఇక ఎస్.కోట మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్ లోనూ, కొత్తవలస, జామి, లక్కవరపుకోట, వేపాడ మండలాల కేంద్రాల్లో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లోనూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని ఆమె తెలిపారు. ఇక జిల్లా మొత్తం మీద 5,223 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నట్లు సమాచారం.

## పల్లెనిద్ర చేసిన కలెక్టర్ శ్యాంప్రసాద్



కురుపాం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

కురపాం మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ శ్యాంప్రసాద్ పల్లె నిద్రలో భాగంగా పాఠశాలను పరిశీలించారు. గురువారం రాత్రి పాఠశాల విద్యార్థులకు బోధన చేశారు. పదోతరగతి విద్యార్థులకు లెక్కలను బోదించే వారితో ముఖాముఖిగా సంభాషణ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అక్కడును వైద్య అధికారులకు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం ఉదయం కురుపాం మండలం నేరేడువలస సందర్శించి గ్రామస్తులతో ముచ్చటించిన కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ గ్రామంలో జరుగుతున్న 14 హౌసింగ్ గ్రౌండింగ్ పనులు పరిశీలించారు. గ్రామంలో విడివికె ద్వారా జీడి పిక్కలు మహిళా సంఘాలు ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. మండలం జియ్యమ్మవలస పంచాయతీ దురిబిలి గ్రామంలో యూత్ ఎంపవర్‌మెంట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సందర్శించారు. ఇక్కడ 42 మంది ఆదివాసీ విద్యార్థులు డిఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ స్టాఫ్ సెలక్షన్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న గిరిజన విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలను కలెక్టర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఉమామహేశ్వరి, తహశీల్దార్ రమణరమ్మ, ఉపాధిహామీ ఏపీఓ బాబాజీ రావు, హౌసింగ్ శాఖ సిబ్బంది, మండలంలోని అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

## పొదుపు డబ్బులు ఇవ్వటానికి ఇబ్బందులు

రామభద్రపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన సన్యాసమ్మ మహిళా సంఘం సభ్యులకు పొదుపులో ఉన్నటువంటి డబ్బులు ఇవ్వటానికి ఆరికతోట గ్రామీణ బ్యాంకు మేనేజర్ పలు ఇబ్బందులు పెడుతున్నారని సంఘ సభ్యులు మరిపి పార్వతమ్మ, మరిపి అక్కమ్మ, మరిపి అప్పలనర్సమ్మ మరిపి ఇందిరా తదితర సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ మా పొదుపు అకౌంట్లో లక్ష 42 వేలు రూపాయలు ఉన్నాయని అందులో లక్ష రూపాయలు ఆవుల కొనుగోలు నిమిత్తం ఇవ్వాలని అడుగ్గా తిప్పుతున్నారని తీరా లక్ష రూపాయలు ఓచర్ రాయని తీర్మానం కాపీ రాయమని చెప్పి యాభై వేలు ఇస్తామని యాభై వేలు ఇస్తే వడ్డీ రాయితీ రాదని, మీరు ఏం పొదుపు చేశారని మాట్లాడారన్నారు. అలాగే వెలుగు సంబందించి అధికారులు తీసుకురావానలి వళ్లచే సంతకాలు ఉండాలని చెప్పగా వారు వచ్చి సంతకాలు పెట్టి వీళ్లకి పొదపులో డబ్బులు ఇవ్వవద్దని చెప్పినప్పుఇకీ ఇవ్వలేదు. మహిళా సంఘ సభ్యుడు, గ్రామ సర్పంచ్ కోట వెంకట నాయుడు తెలిపారు.

## తెర్లం హత్య కేసుని ఛేదించిన పోలీసులు

విజయనగరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో సంచలనం రేపిన తెర్లం హత్య కేసుని పోలీసులు చేదించారు. ఈ కేసుకి సంబంధించిన వివరాలు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ వెల్లడించారు. అక్రమ సంబంధం ఈ సంఘటనకు కారణం అని ఆయన తెలిపారు.



## బడ్నాయక వలసలో గ్రామ సందర్శన



పాచిపెంట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలంలోని బడ్నాయకునివలస గిరిజన గ్రామంలో రైతు గ్రామ సందర్శన శుక్రవారం నిర్వహించారు. ఏపీ సీఎంఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో రైతు ఆడారి ప్రదీప్ 200 లీటర్ల దృవ జీవామృతం తయారు చేశారు. పెరటి తోటలు ఎక్కువగా కనిపిస్తున్నాయని దృవ జీవామృతం వేసుకోవడం ద్వారా ఆరోగ్య వంతమైన దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బివిజె పట్నాయక్ మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయకపోతే అసెంబ్లీ ముట్టడి

గజపతినగరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక సిపై పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు భూమి ఇస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్న దీనికి సంబందించి ఎటువంటి కార్యాచరణ రూపొందించలేదని విమర్శించారు. ఇప్పటికైనా కాలయాపన చేయకుండా సమగ్ర సర్వే చేసి అర్హులైన నిరుపేదల అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలు అమల చేయకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పురం అప్పారావు, ఆదినారాయణ, శ్రీను, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరసన తెలిపిన పశువైద్య విద్యార్థులు



గరివిడి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

గరివిడి పశువైద్య కళాశాల విద్యార్థులు నిరాహారదీక్ష శిబిరంలో రక్తదానం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. గత పదకొండు రోజులుగా స్టయిఫండ్ పెంచాలని కోరుతూ రిలే నిరాహారదీక్షలకు ఉపక్రమించిన పశు వైద్య విద్యార్థులు శుక్రవారం నిరాహారదీక్ష శిబిరంలో 36 మంది రక్తదానం చేశారు. విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిరాహారదీక్ష శిబిరంలో విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. తమ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని విద్యార్థులు కోరారు. ఎంబిబిఎస్ విద్యార్థులకు ఇచ్చే విధంగానే తమకు స్టయిండ్ ఇవ్వాలని వారు ముక్తకంఠంతో కోరారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఎంఎస్ఎంఈ చైర్మన్

మక్కువ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలంలోని ఎ.వెంకంపేట గ్రామంలో జనసేన నాయకులు పెంట తిరుపతిరావు వ్యవసాయ క్షేత్రాన్ని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ శుక్రవారం సందర్శించారు. ఆయన పెంట తిరుపతి రావు వ్యవసాయ క్షేత్రం తాలూకా వివరాలు, సాగు పద్దతులు, బిందు సేద్యం వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం పిఏసి మర్రపు సురేష్, పార్వతీపురం పిఏసి ఆదాడ మోహనరావు, స్థానిక ఎంపిటిసి దొడ్డి సాయిబాబా పలువురు నాయకులు పాల్గొన్నారు.


## మరిడమాంబకి తొలి పూజ చేసిన మాజీ జడ్పీటీసీ దంపతులు



లక్కవరపుకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలంలోని రంగరాయపురంలో వెలసిన శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థం శని, ఆదివారాలలో జరగనుండగా అమ్మవారి ఆలయ అలంకరణ ఇప్పటికే పూర్తయింది. ఈ సందర్భంగా గ్రామ పెద్ద ఆలయ దర్మకర్త టీడీపీ పార్టీ మాజీ జడ్పీటీసీ అయిన కరెడ్ల ఈశ్వరరావు దంపతులు కుటుంబ సభ్యులు అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు సహకారంతో తీర్థాన్ని ఎన్నో ఏళ్ళుగా వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ ఏడాది కూడా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గుర్రపు పందెం, ఎడ్ల పందెలతో పాటు శనివారం డాన్స్ పోగ్రాం ఆదివారం మావూరి ప్రేమ కథ అను సాంఘిక నాటకం గ్రామ యువత ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. చుట్టు పక్కల ఊర్లకి ఇదే పెద్ద తీర్థం అని అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరెడ్ల రామలక్ష్మి, అప్పన్నదొర దంపుతుల వారి వంశీయులు పాల్గొన్నారు.

## ఎంవిజిఆర్ కళాశాలలో ఇంటరాక్టివ్ సెషన్స్





విజయనగరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఎంవిజిఆర్ కళాశాలలో ఎఐసిటిసి డిస్టింగ్విస్డ్ ప్రొఫెషనల్ స్కీం కింద పరిశోధన, అభివృద్ధికి నిధులు అవకాశాలపై ఒక ఇంటరాక్టివి సెషన్స్ నిర్వహిస్తున్నామని ఎఐసిటిసి విశిష్ట నిపుణుడు డాక్టర్ దండు రాధ ప్రసాదరాజు తెలిపారు. విద్య, పారిశ్రామిక పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు వివిధ నిధుల మార్గాలపై అద్యాపకులు, విద్యార్థులకు అంతర్దృష్టులను అందించడం ఈ సెషన్ లక్ష్యమన్నారు. ఉన్నవిద్యలో పరిశోధన ఆవిష్కరణ, సహకారం ప్రాముఖ్యతను డాక్టర్ ప్రసాద్ నొక్కిచెప్పారు. పరిశోధన సంస్కృతిని పెంపొందించడానికి అద్యాపకులు, విద్యార్థుల పరస్పర చర్యలు, విద్య, పరిశ్రమలను వారిధిగా కనెక్ట్ కార్యక్రమాలు పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం వంటి కీలక అంశాలను సెషన్‌లో తెలియజేశారు. ఈ సెషన్‌లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమేష్, ఆర్అండ్‌డి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.శివ, సుబ్రహ్మణ్యం విభాగాధిపతులు వివిధ విభాగాల నుంచి అధ్యాపకులు విద్యార్థులతో పాటు చురుకుగా పాల్గొన్నారు.

## డ్రం సీడర్‌తో పంట దిగుబడి పెరుగుతుంది

దత్తిరాజేరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



దత్తిరాజేరు డ్రం సీడర్‌తో వరినాట్లు వేసినట్లయితే పంట దిగుబడి అధికంగా పెరుగుతుందని వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. దారిపేట గ్రామంలో వరి పంట పొలాలను శుక్రవారం పరిశీలంచారు. వరిలో జింకులోపం ఉందని ఎకరానికి 200 గ్రాములు చేలాటెడ్ జింకును పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. రబీ పంట కాలంలో సాగు చేస్తున్న అన్ని పంటలకు ఈ క్రాప్ ఈకైవేసి చేయించుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో గల అన్ని రైతు సేవా కేంద్రాల్లో జరుగుతున్న భూ ఆధార్ రిజిస్ట్రేషన్‌పై రైతులకు అవగాహన కల్పిస్తూ వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు విధిగా భూమి వివరాలను ఆధార్ అనుసంధానం చ్సేఉకుని రైతు యూనిక్ ఐడి పొందాలని దానివల్ల ఉపయోగాలు రైతులు సంబందించి పథకాలు వర్తించాలన్న సిఎం కిసాన్ పొందాలన్న ఈ క్రాప్ లోన్స్ క్రాప్ ఇన్సూరెన్స్ అన్నదాత సుఖీభవ పంటల కొనుగోలు రైతులకు వ్యవసాయ పరికరాలు ఇలా అనేక రకాలైన పథకాలు రైతులకు వర్తిస్తాయన్నారు. ఈ నెల 28తేదీ లోపు రైతులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్ తిరుపతి రైతులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## వ్యవసాయంపై విద్యార్థినులకు అవగాహన



గజపతినగరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రదనోపాధ్యాయులు సి.హెచ్.రమేష్‌కుమార్ సూచనల మేరకు పాఠశాల వ్యవసాయ ఉపాధ్యాయిని ఝాన్సీ విద్యార్థినిలను గజపతినగరంలో గల పలు ఫెర్టిలైజర్స్ దుకాణాలకు ఫీల్డ్ విజిట్లో భాగంగా తీసుకెళ్ళారు. అక్కడ వ్యవసాయ పంటలకు ఉపయోగించే ఎరువులు వాడకంపై అవగాహన కల్పించారు. అలాగే విత్తనాలు, సస్యరక్షణ చర్యలు పై బోదించారు.

## పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



శృంగవరపుకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పోస్టల్ బీమా పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలోని సబ్ పోస్టాఫీస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 19వతేదీన జరగబోయే సిపిఐ, ఆర్పీఎల్ఐ గురించి ఆయన ప్రజలకు వివరించారు. బీమా పథకాలను ఎల్.కోట, దర్మవరం, వేపాడ, బోనంగి పరిధిలో ఉన్న సిబ్బంది తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రతీ ఒక్కరూ బీమా సేవలను వినియోగించుకునేలా చూడాలని ఆయన తెలిపారు. సబ్‌పోస్టు మాస్టర జె.హర్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ వి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి



రామభద్రపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రైతు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయడానికి రైతులు నమోదు ప్ర క్రియ వేగవంతం చేశామని ఈ నెలాఖరులోగా శతశాతం పూర్తి చేయడానికి మా సిబ్బంది కృషి చేస్తున్నారని స్థానిక మండల వ్యవసాయశాఖాధి కారి ఎ.వెంకటయ్య తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రాయితీలు పారదర్శకంగా అమలు చేయాలని ప్రభుత్వ కృతనిశ్చయంతో ఉందని, అందుకోసం ప్రతీ రైతు ఇకెవైసి పాటు పార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. మండలంలో ఇప్పటికి నలభై శాతం మాత్రం నమోదు పూర్తయిందని ఈ నెలాఖరులోగా పూర్తి చయడానికి సిబ్బంది పని చేస్తున్నామన్నారు. కొన్ని సాంకేతిక ఇబ్బందులు రైతులు ఆధార్ కార్డులో పోన్ నెంబర్ లింకు అవ్వకపోవడం రైతుల్లో అవగాహన లేకపోవడం తదితర కారణాల వల్ల కొంత జాప్యం జరుగుతోందని, మా సిబ్బంది సహకారంతో శతశాతం నమోదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఎఎ సునీత తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

చీపురుపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



చీపురుపల్లిలో గల డా.బి.ఆర.అంబేడ్కర్ గుకులంలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబందించిన ఐదోతరగతితో పాటు ఇంటర్మీడియట్ ఫస్టయిర్ ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని శుక్రవారం నాడు ఆమె విలేకర్లకు వివరించారు. చీపురుపల్లి డాక్టర్ బి.ఆర .అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదోతరగతి సంబందించి 80 సీట్లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి సంబందించి 80 సీట్లు ట్రిబుల్ ఐటి, నిట్‌లకు ఈ నోటిపికేషన్ ద్వారా ప్రవేశం కల్పించనున్నామన్నారు. గురుకులాలలో ప్రవేశాల కోసం ఎటువంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆమె వివరించారు.

## ఆర్టీసీ డిపోలో రహదారి భద్రత అవగాహన : ఎం.వి.ఐ




సాలూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర అలాగే రవాణాశాఖాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.వి.ఎస్.ఎస్.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు, ప్రయాణీకులకు రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లకు బస్సులో ప్రయాణీకుల భద్రతే ముఖ్యమని నిదానమే ప్రధానమని పలు సూచనలు చేశారు. అలాగే ప్రయాణీకుల పట్ల ఆ మర్యాదగా నడుచుకూడదని వారి గమ్యానికి తీసుకెళ్ళే బాధ్యత మీపై ఉందని పలు విషయాలపై మాట్లాడారు. పట్టణ సిఐ అప్పలనాయుడు, ఆర్టీసీ ఎం.డి బాస్కర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ పి.నారాయణ, రవాణా, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తే చర్యలు : సీఐ

సోంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ప్రభుత్వ నిషేధిత మాదక ద్రవ్యాలు, గంజాయి విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని సోంపేట సీఐ మంగరాజు అన్నారు. సోంపేట, జింకిభద్ర, కవిటి రోడ్డు పలు దుకాణాల్లో పోలీస్ జాగిలాలతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిషేదించిన మాదక ద్రవ్యాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హోంగార్డు పైడి రాజు మృతి



రేగిడి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు పైడి రాజు గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. హోంగార్డు పైడి రాజు స్వగ్రామం అక్కన్న అగ్రహారం. మృతుడు పైడి రాజుకు భార్య పిల్లలు ఉన్నారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఉన్నాడని శుక్రవారం గుండెపోటు రావడంతో మృతిచెందాడని కుటుంబీకులు కన్నీరు మున్నీరు అయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై నీలావతి సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఏ సహాయానికైనా ముందుంటామని అధైర్యం పడద్దని మృతుడు పైడిరాజు భార్య పిల్లలకు ఎస్సై లీలావతి ధైర్యాన్నిచ్చారు.

# ఉపాధ్యాయుల్లో నైపుణ్యానికి ప్రత్యేక కార్యక్రమం

టెక్కలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలను మరింత వృద్ధి చేసేందుకు ప్రత్యేక విద్యా కార్యక్రమం కింద గెలాక్సీ ఎంపవర్డ్‌ను ప్రారంభించినట్లు శామ్‌సంగ్ ప్రతినిధి రాజు పుల్లన్ తెలిపారు. విద్యారంగంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులను శక్తివంతం చేయడం ద్వారా భారతదేశంలో విద్యను మార్చడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమం 'గెలాక్సీ ఎంపవర్డ్'ను అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. సామ్‌సంగ్ గ్యాలెక్సీ ఎంపవర్డ్ కింద డిసెంబర్ 2024 నుంచి ప్రత్యక్ష శిక్షణ సెషన్ల ద్వారా భారతదేశం అంతటా 2,700 మందికి పైగా ఉపాధ్యాయులకు సర్టిఫికేట్లు ప్రధానం చేయబడ్డాయన్నారు.

# ఫారిన్ ట్రేడింగ్ ప్రణాళికలు

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

భారతదేశం నుంచి ఈ-కామర్స్ ఎగుమతులను వేగవంతం చేయడానికి అమెజాన్ మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (బిజీ ఎఫ్ టి) ఈ రోజు తమ భాగస్వామ్యాన్ని పొడిగించినట్లు ప్రకటించాయి. ఇది నవంబర్ 2023లో సంతకం చేసిన వారి ప్రారంభ అవగాహన ఒప్పందంపై నిర్మితమై ఉంటుంది. ఇది సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు ఎగుమతులను పెంచడానికి ప్రభుత్వం జిల్లాలను ఎగుమతి కేంద్రాలుగా ప్రకటించిన కార్యక్రమాన్ని ఉపయోగించుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. పునరుద్ధరించబడిన ఈ భాగస్వామ్యం భారతదేశం అంతటా ఎంఎస్‌ఎంఈలను ఈ-కామర్స్ ఎగుమతుల్లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు వనరులతో సన్నద్ధం చేయడంపై దృష్టి పెడుతుంది.

# దామోదరం సంజీవయ్య జయంతి ఉత్సవం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఫిబ్రవరి 14 శుక్రవారం దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ వర్మ అహ్మద్‌ఖాన్‌తో కలిసి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ జయంతోత్సవ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి శాంతిశ్రీ, ఎస్‌డిసి పద్మావతి, అప్పారావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు విశ్వమోహన్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

సీతంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం అందించాలని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పల్లెనిద్ర కార్యక్ర మంలో భాగంగా సోమగండి గ్రామాన్ని సందర్శించారు. అంగ న్వాడీ కేంద్రంలోని చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార మెనూను పరిశీలించారు. అదే విధంగా చిన్నారుల ఎత్తు, బరువుకు సంబంధించిన రికార్డులను, స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. నెలకు ఒకసారి విద్యార్థుల ఎత్తు, బరువులను చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ఎప్పటికప్పుడు స్టాక్ చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సీడీపీఓకు సూచించారు. సీతంపేట ఎంపీడీఓ గీతాంజలి, సీడీపీఓ రంగలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ పాపారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న కిడ్నీ బాధితున్ని ఆదుకున్న శ్రీకాళీమాత సేవా సమితి

కవిటి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన బచ్చల తేజా గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో పోరాడుతూ ప్రస్తుతం వారానికి మూడుసార్లు డయాలసిస్ తప్పనిసరి. ఇతనికి 5 మంది ఆడ బిడ్డలు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. విషయాన్ని తెలుసుకున్న కేశుపురం గ్రామానికి చెందిన శ్రీకాళీమాత సేవా సమితి తక్షణ సహాయం కింద రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు మరియు గ్రామపెద్దలు పాల్గొన్నారు. మానవతా దృక్పథంతో మన చుట్టుప్రక్కల ఉన్న సేవా సంస్థలు ముందుకొచ్చి మీకు తోచిన రీతిలో సహకరిస్తారని ప్రార్థించారు.



# పాలకొండలో మెగా రక్తదాన శిబిరం

పాలకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పాలకొండ పట్టణంలోని శ్రీసత్యసాయి విద్యాసంస్థ ప్రాంగణంలో శుక్రవారం మెగా రత్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని పాల కొండ ఏరియా హాస్పిటల్ చిన్న పిల్లల డాక్టర్ రవీంద్రకుమార్, హాస్పిటల్ ఆర్ఓ డాక్టర్ చిరంజీవిలు ప్రారంభించారు. పల్సస్ సీఈఓ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గేదెల శీనుబాబు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని 48 మంది రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల్లో సామాజిక స్ఫూర్తిని కల్పించేందుకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసరావు అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాలకొండ రక్తదాన కేంద్ర సిబ్బంది నాయుడు, సాయి, కళాశాల అకడమిక్ అడ్వైజర్ బి.లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ డి.వెంకటరమణ, ఏఓ కైలాసరావు, సత్యం, రామకృష్ణ, కేశవరావులు పాల్గొన్నారు.

# ఆముదాలవలసలో ఆర్‌కెఎస్‌కె సర్వే



ఆముదాలవలస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్రీయ కిషోర్ స్వచ్ఛత సర్వే కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఇంటింటా సర్వే నిర్వహించి దివ్యాంగులను గుర్తించేందుకు ప్రభుత్వం ఆర్‌కెఎస్‌కె కార్యక్రమాన్ని ఏర్పా టు చేసిందని ప్రోగ్రాం అడ్వకేట్ తమ్మినేని అన్నమనా యుడు తెలిపారు. ఆముదాల వలస ప్రాంతంలోని అన్ని ప్రాంతాల్లో సర్వే నిర్వ హించి దివ్యాంగులు వారికి ప్రభుత్వ రాయితీలు అందే స్థితిగతులు పరిశీలించనున్నామన్నారు. అలాగే వారికి అవసరమైన ధృవీకరణపత్రాలను ప్రభుత్వం ద్వారా కల్పించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని వివరించారు. హెల్త్ వర్కర్లు, అంగన్వాడీలు ఈ సర్వేలో పాల్గొని దివ్యాంగులను గుర్తించి వారికి అవసరమైన ధృవీకరణపత్రాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే రాయితీలను వారికి అందేలా చర్యలు చేపట్టనున్నారు.పట్టణంలోని ఐజే నాయుడు కాలనీ, చంద్రయ్యపేట, విద్యానగర్ ప్రాంతాల్లో శుక్రవారం 80 కుటుంబాలను సర్వే చేశారు. ఇందులో 16 మంది వివిధ రకాలైన వైకల్యంతో బాధ పడుతున్న వారిని గుర్తించి వారి వద్ద ఉన్న ధృవీకణపత్రాలను పరిశీలించారు. ఇందులో నాయుడు కాలనీకి చెందిన దివ్యాంగునకు 75% వైకల్యం ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి రావల్సిన ఏ రాయితీ కూడా అందడం లేదని గుర్తించారు. అలాగే ప్రభుత్వం అందించిన పింఛను కూడా రాలేదని వివరాలు సేకరించారు. సంబంధిత వివరాలతో అధికారులకు నివేదికను సమర్పించనున్నారు. దివ్యాంగుల పూర్తి సమాచారాన్ని సర్వే సంస్థకు అందించాలని కోరారు. కూన రాము, సర్వేలో హెచ్‌వి జ్యోతి, హెల్త్ అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# మండపల్లి సర్పంచ్ చెక్‌పవర్ రద్దు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండపల్లి సర్పంచ్ పిట్ట శేషమ్మ (శశిరేఖ) చెక్‌పవర్‌ను జిల్లా పంచాయతీ అధికారి గోపిబాల రద్దు చేసినట్లు ఎంపీడీఓ కె.రామారావు చెప్పారు. 2021 నుంచి 2025 వరకు పంచాయతీలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో, పారిశుధ్య పనుల్లో సుమారు 85లక్షల రూపాయల వరకు నిధులు లెక్క తేలకపోవడంతో అందిన ఫిర్యాదు మేరకు పంచాయతీ అధికారి గోపిబాల, పీఓఆర్‌డి కృష్ణ రికార్డులు పరిశీలించారు. తీర్మానాలు లేకుండా నిధులు ఖర్చు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు చెక్‌పవర్ రద్దు చేసినట్లు చెప్పారు.

# జీడీఎస్ ఉద్యోగులను 8వ వేతన సంఘంలో కలపాలి

ఆముదాలవలస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



జీడీఎస్ ఉద్యోగులను ఎనిమిదవ వేతన సంఘంలో కలపాలని పోస్టల్ జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక పోస్టల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. అలాగే పోస్టల్ యాక్ట్ 2023 విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఓపిఎస్ అందించాలని కోరుతూ నినాదాలు చేశారు. పోస్టర్ యాక్టర్ 2023లో పొందుపర్చిన అంశాలను తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్ఎఫ్‌పిఈ ఏ శ్రీరామ్మూర్తి, ఏఐ డిఎస్‌యు నాయుడు, ఎస్పీ ఎం.జి.శ్రీనివాస్, ఆర్‌ఎం ఎస్.హెచ్.అచ్యుతరావు, పోస్టాఫీసు ఉద్యోగులు మరియు ఆర్‌ఎంఎస్ ఉద్యోగులు నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రవీంద్రభారతి విద్యార్థికి యంగ్ జీనియస్ అవార్డు



పాలకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పాలకొండ పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాల విద్యార్థికి యంగ్ జీనియస్ అవార్డు లభించిందని పాఠశాల ప్రిన్సిపాల్ పి.భవాని ప్రసాద్ శుక్రవారం తెలిపారు. స్థానిక రవీంద్ర భారతి పాఠశాలలో సుచరి ఇండియా సంస్థ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో నిర్వహించిన సర్ సివిరామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రతిభ పరీక్షల్లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి బి.సాయిప్రమోద్ పాత్రో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినిని శుక్రవారం డివిజినల్ ఇన్‌చార్జ్ చుక్క శ్రీనివాసరావు మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

# విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలి

పాలకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తే అనుకున్న లక్ష్యాలను సాధిచవచ్చని జీవ నైపుణ్యాల మార్గదర్శక అధ్యాపకులు దూబ సురేష్ అన్నారు. శుక్రవారం పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి జీవ నైపుణ్యాల మార్గదర్శనం తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్ విద్యార్థులకు ఒత్తిడి తగ్గించుట లక్ష్య నిర్దేశము, సర్దుబాటు, వ్యక్తిత్వ నిర్మాణం, నాయకత్వ లక్షణాలు, సమయ వినియోగం, పరీక్షల్లో ఒత్తిడి లేకుండా ఎక్కువ మార్కులు తెచ్చుకునే విధానం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సురేష్‌కుమార్‌ను పాఠశాల హెచ్‌ఎం మీసాల సూర్యనారాయణ, అనంతరావు, బాబూరావు, నారాయణరావు,అనుష్‌బాబు బౌరోతు శంకరరావులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

# కొత్తమ్మతల్లిని దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీకొత్తమ్మతల్లిని నరసన్నపేట జూనియర్ కోర్టుకు చెందిన జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కమ్మకట్టు రాజేష్ న్యాయమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదం, ఫోటోను అందజేసి ఆలయ విశిష్టతను ఆమెకు వివరించారు.

# 18 కిలోల గంజాయితో ఇద్దరు బెంగుళూర్ యువకులు అరెస్ట్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో 18 కిలోల గంజాయి తరలిస్తున్న బెంగుళూర్‌కు చెందిన ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ డీఎస్పీ వి.వి.అప్పారావు చెప్పారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కర్ణాటక బెంగుళూరునకు చెందిన ముజామిల్ మరియు మహమ్మద్ సురాజ్దిన్‌లు గంజాయిని తరలిస్తుండగా టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వీరిద్దరు గంజాయికి అలవాటు పడి ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో గంజాయి రవాణాకు పాల్పడుతున్నట్లు చెప్పారు. వీరికి పరిచయమైన విజయ్‌కుమార్‌కు ఒడిశా కందమాల్ జిల్లా ఫుల్‌బాన్ ప్రాంతానికి చెందిన భరత్ ఢిగాల్ వద్ద గంజాయి కొని బస్సులో ఇచ్ఛాపురం వచ్చి రైలులో బెంగుళూరు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా అరెస్ట్ చేసి గంజాయి సీజ్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. ఈ విలేకర్ల సమావేశంలో సీఐ ఎం.చిన్నంనాయుడు, టౌన్ ఎస్సై ముకుందరావు పాల్గొన్నారు.

# మండల డిజిటల్ అసిస్టెంట్ నూతన కార్యవర్గం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. గ్రేడ్ 6 పంచాయతీ సెక్రటరీ డిజిటల్ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్షులుగా దుర్గాశి లోకేష్, ప్రధాన కార్యదర్శిగా సాడి కృష్ణారావు, ట్రెజరర్లుగా కుర్మాన నీరజ, దున్న తారకేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్య దర్శులుగా చుక్క దీపికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని ఎంపీడీఓ రామారావు అభినందించారు.

# పీసా శిక్షణలు సద్వినియోగం చేసుకోండి

సీతంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



పీసా శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ గీతాంజలి స్పష్టం చేశారు. శుక్రవారం ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పీసా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఆ గ్రామానికి అవసరమైన మౌళిక వసతులు అభివృద్ధి కార్యక్రమాలు అటవీ ఫలసాయాలు అమ్మకాలు వంటి వాటిపై గ్రామసభలు తీర్మానం చేసుకుని గ్రామాల అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ, ఈఓపీఆర్‌డి కె.సత్యం, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# 700 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం

వీరఘట్టం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలంలోని బట్టిగూడ గ్రామ సమీపంలో 700 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేసినట్లు ఎస్సై జి.కళాధర్ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని వీటిని పూర్తిగా ధ్వంసం చేశామని ఆయన తెలిపారు. ఎవరైనా నాటుసారాను తయారుచేసినా, విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

శ్రీకాకుళం వార్త



# మీ వీర మరణాలు మరువం

కంచిలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



2019వ సంవత్సరంలో ఫిబ్రవరి 14న భారతీయ సిఆర్‌పిఎఫ్ జవాన్లపై టెర్రరిస్టులు దాడి చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ బస్సులో ఉన్న 40మంది జవాన్లు వీరమరణం పొందారు. ఈ సందర్భంగా బూరగాం ఉన్నత పాఠశాల విద్యార్థులు మీ వీరమరణాలు మరువమంటూ నినాదాలు చేసి దేశభక్తిని చాటారు. ఈసందర్భంగా 40 మంది సీఆర్‌పిఎఫ్ జవాన్ల చిత్రపటాలకు పూలాభిషేకం చేస్తూ కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంచిలి మండల డిజిటల్ అసిస్టెంట్స్ అధ్యక్షునిగా జగదీష్





కంచిలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

కంచిలి మండలంలో పంచాయతీ సెక్రటరీ గ్రేడ్-6 (డిజిటల్ అసిస్టెంట్స్) మండల స్థాయి యూనియన్‌ను ఏర్పర్చడం జరిగింది. అధ్యక్షులుగా పసుపులేటి జగదీష్, జనరల్ సెక్రటరీగా లంక ప్రశాంత్, ట్రెజరర్‌గా చింతాడ రాజ్‌కిషోర్, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా మాదిన నవీన ఏకగ్రీవంగా ఎన్నుకో బడ్డారు. నాయకులు మాట్లాడుతూ మండలంలోని డిజిటల్ అసిస్టెంట్స్ సమస్యలను పరిష్కరించడం, వారి సంక్షేమం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్స్ ఎదుర్కొనే ప్రతి సమస్యకు యూని యన్ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. వీరిని ఎంపీడీఓ తిరుమలరావు అభినందించారు.

# ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం : యుటిఎఫ్

కంచిలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాల మీద తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించాలని, విద్యార్థులందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించడం కోసం ప్రత్యేక కార్యక్రమం కార్యాచరణ ఉపాధ్యాయులు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. కంచిలి మండలంలో యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బడి మానవత్వపు విలువలను పెంచే గుడి లాంటిదని, అలాంటి బడి కనుమరుగు కాకుండా రక్షించుకోవల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. పాలకవర్గాలు ఎవరైనా ప్రభుత్వ విద్యారంగాన్ని సంస్కరణ పేరుతో విద్యను ప్రైవేటీకరణ చేసే పని చేపడుతున్నారని, దాన్ని తిప్పి కొడుతూ తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ బడిని రక్షించుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీన జరిగే ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్, వివిధ అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలు బలపర్చిన ఉద్యమ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరిని గెలిపించుకోవాలని, తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఓటర్లుకు విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్.బాబూరావు మాట్లాడుతూ విద్యారంగంలో జరుగుతున్నటు వంటి సంస్కరణ వలన ఇప్పటికే పేద విద్యార్థులు పాఠశాలకు దూరమవ్వడం తద్వారా అనేక రకాలైన మార్పులు జరుగుతున్నాయని తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు, రాష్ట్ర కార్యదర్శులు సంపతిరావు కిషోర్‌కుమార్, జైచంద్రరెడ్డి, జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, మండల అధ్యక్షులు మురళినాయక్, మండల కోశాధికారి టి.త్రినాధ్, గౌరవ అధ్యక్షులు త్రిలోచనా ప్రధాన్, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ సమల్లా వెంకటరావు, పురుషోత్తమరెడ్డి, భగవతిరావు, జిల్లా కౌన్సిలర్లు హేమసుందర్, చంద్రమౌళిలు పాల్గొన్నారు.

# శ్రీముఖలింగంలో మహాశివరాత్రికి పక్కా ఏర్పాట్లు చేయాలి

## రెవెన్యూ డివిజనల్ అధికారిణి సాయిప్రత్యూష


జలుమూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



శ్రీ ముఖలింగేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పక్కాగా చేయాలని, గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని రెవెన్యూ డివిజనల్ అధికారిణి సాయి ప్రత్యూష అధికారులను ఆదేశించారు. శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఫిబ్రవరి 26, 27, 28 తేదీల్లో మూడు రోజులు నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవాల ఏర్పాట్లుపై శ్రీముఖలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ భక్తులు స్వామి దర్శనం సమయంలో సమస్య లేకుండా చూడాలన్నారు. భక్తులు స్నానాలు చేయడానికి సరపడిన నీటి నిల్వ చేయాలని, అలాగే త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముందుగానే అంతా వైరింగ్‌పరిశీలన చేసుకోవాలని ఆదేశించారు. ఉత్సవాలు విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌అండ్‌బి రహదారులపై రోడ్డుకు ఇరువైపులా తుప్పలు సరిచేయాలని ఆదేశించారు. సిబ్బందికి ఇప్పటి నుంచే విధులు కేటాయించాలన్నారు. 104, 108 వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచ ఏయాలని, అలాగే అవసరమైన మందులు, సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్యంపై దృష్టి సారించి కావల్సిన పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని డివిజినల్ పంచాయతీ అధికారికి ఆదేశించారు. మీమీ శాఖలకు సంబంధించి యాత్రకు అవసరమైన సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయాశాఖల నుంచి ఏర్పాట్లు చేయాలని కోరారు. శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిందేనని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆర్డీవో ఆదేశించారు. భక్తులకు తాగునీరు ఏర్పాట్లు చేయాలన్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ బి.ఆర్.బి.వి.ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎస్సై మాట్లాడుతూ రోప్ పార్టీ లోపల నిర్దేశించిన వాళ్ల మాత్రమే ఉండేలా చూడాలన్నారు. త సమావేశంలో తహశీల్దార్ జె.రామారావు, ఎంపీడీఓ అప్పలనాయుడు, శ్రీముఖలింగేశ్వరస్వామి దేవాలయం ఈఓ ప్రభాకరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ, ఆయా శాఖల మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరీని గెలిపించండి

జలుమూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీని మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించవల్సిందిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర ఉపాధ్యాయులను కోరారు. నరసన్నపేట మండలంలో ఉన్న హైస్కూల్ ఉపాధ్యాయులను, కళాశాలలో ఉన్న లెక్చరర్లను, అధ్యాపకులను శుక్రవారం కలిశారు. ప్రభుత్వ రంగంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ఎన్నో పోరాటలు చేసినా, అలుపెరగని పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరీని గెలిపించా లని కోరారు. అదే విధంగా జలుమూరు మండలంలో జిల్లా యుటిఎఫ్ ప్రతినిధి పొందూరు అప్పారావు, పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరీ గెలుపునకు ప్రచారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజాపు దమయంతి, జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంతరావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధీర్, ఆదినారాయణ, కోశాధికారి పూతి కృష్ణారావు, తిరుమలరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, SURADA HARI SHANKAR (OLD NAME) S/o Laxmana Rao D.NO.13-21-98/2 Dammala veedhi, Srikakulam Town, Srikakulam District, Andhra Pradesh.I HAVE CHANGED MY NAME AS SURADA HARISANKAR (New Name). HEREAFTER MY NAME IS KNOWN AS SURADA HARISANKAR (NEW NAME) FOR ALL PRACTICAL PURPOSES.

# కొత్త ఇసి నియామకానికి కమిటీ భేటీ!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ మంగళవారం తన బాధ్యతలనుంచి వైదొలుగుతుండటంతో కొత్త ఎన్నికల కమిషనర్ నియామకానికి సెర్చ్‌కమిటీ సమావేశం అవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీలు సభ్యులుగా ఉన్న కమిటీ కొత్త ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను ఎంపికచేస్తుంది. సుప్రీం కోర్టులో ఇప్పటికే ఈ నియామకాలకు సంబంధించి పిటిషన్లు దాఖలయ్యాయి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాలపై వచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వమే అత్యధిక ఆధిపత్యంతో ఉంటుందని దీనివల్ల పారదర్శకత కొరవడుతుందని చెపుతూ ఈ పిటిషన్లు దాఖలు చేసారు. ఎన్నికల సంఘంలో నియామకాలపై దాఖలయిన ఈ పిటిషన్లను సుప్రీంకోర్టు ఈనెల 19న విచారణచేపట్టనున్నది. ప్రస్తుత ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజీవ్‌కుమార్ మంగళవారం పదవినుంచి దిగిపోతున్నారు. దీనితో రానున్న

## వచ్చేవారం రాజీవ్ కుమార్ పదవీకాలం పూర్తి

ఎన్నికల కొత్త ఛీఫ్ బీహార్ అసెంబ్లీ, వచ్చే ఏడాదిజరిగే బెంగాల్, తమిళనాడు ఆ తర్వాత వచ్చే అస్సాం, కేరళ అసెంబ్లీల ఎన్నికలను పర్యవేక్షిస్తారు. సెలక్షన్‌కమిటీ ఇప్పటికే ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు సమాచారం. రాజీవ్ కుమార్ 2022 మేనెలలో నియమితుల య్యారు. అప్పటినుంచి అనేక అసెంబ్లీ, పార్ల మెంటుఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసారు. జమ్ముకాశ్మీర్ తొలి అసెంబ్లీ ఎన్నికలను కూడా గత ఏడాది ఏప్రిల్ జూన్‌లో పూర్తిచేసారు. అలాగే రాష్ట్రపతి ఎన్నికను కూడా 2022, 2023లో నిర్వహించారు. కర్ణాటక, తెలంగాణెన్నికలతోపాటు మధ్యప్రదేశ్; రాజస్థాన్ ఎన్నికలు కూడా ఆయన ఆధ్వర్యంలోనే పూర్తి అయ్యాయి. గతవారంలోజరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఆయన పదవీకాలంపూర్తయింది. జనవరిలోనే ఢిల్లీ ఎన్నికల తేదీలు ప్రకటిసూనత రాజీవ్‌కుమార్ పదవినుంచి వెళ్లిన తర్వాత హిమాలయాల్లో కొంతకాలం విశ్రాంతి తీసుకోవా




లనిపిస్తోందని అన్నారు. రాజీవ్‌కుమార్ హయాం లో ఆయనపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఎక్కువగా కాంగ్రెస్‌పరంగానే వచ్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ కూడా భారీ ఎత్తున విమర్శలు చేసింది. విపక్షాలు నిరంతరం సిఇసి అధికార బిజెపివైపే సానుకూలంగా వ్యవహరిస్తున్నారని, అలాగే ఈవిఎంల పని తీరుపైనా విమర్శలు చేసారు. వీటిని హ్యాక్‌చేసే అవకాశం కూడా ఉందని ఆరోపణలు వచ్చాయి. అలాగే ఓటింగ్‌రోజువిడుదలచేసిన పోలింగ్ డేటాపైనా విమర్శలు వచ్చాయి. హర్యాన ఎన్నికల పరంగా గత ఏడాది ఈ విమర్శలు వచ్చాయి. ఓట్ల లెక్కింపులో వివరాలను ప్రకటించడంలో కావాలనే జాప్యం చేసారని ఆరోపించారు. రాజీవ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వం మధ్య క్విడ్‌ప్రోకో ఉందని కేజ్రీవాల్ భారీగానే ఆరోపించారు. వీటన్నింటినీ రాజీవ్‌కుమార్ నిర్ద్వందంగా కొట్టిపారేసారు. ఎన్నికల వ్యవస్థకు సంబంధించి పోల్‌డేటాను ఎవ్వరూ తారుమారుచేయలేరని ఎన్నికల్లో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోలేదన్నారు. ఎవరైనా చేయాలని చూసినాసిస్టమ్ అంగీకరించదని అన్నారు. ఈవీఎంలు హ్యాక్ చేయడానికి వీలులేనివని, వీటిపై వచ్చిన ప్రతి ఆరోపణ, ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించామని ఈ టెక్నాలజీ హ్యాక్‌చేయడం ఎవరితరం కాదని స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకే తాము కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేసారు.



## ఎలాన్ మస్క్ పిల్లలకు ప్రధాని మోడీ బహుమతులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా పర్యటనలో భాగంగా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బ్లెయిర్ హౌస్‌లో ప్రపంచ కుబేరుడు, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌తోనూ మోడీ భేటీ అయ్యారు. బ్లెయిర్ హౌస్‌లో మస్క్ తన సహజీవన భాగస్వామి షివోన్ జిలిస్ ముగ్గురు పిల్లలతో మోడని కలిశారు. ఈ సందర్భంగా టెస్లా అధినేత పిల్లలకు ప్రధాని కొన్ని పుస్తకాలను బహుమతులుగా ఇచ్చారు. వీటిలో నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన 'ది క్రెసెంట్ మూన్', విష్ణుశర్మ రచించిన పంచతంత్ర, ఆర్‌కె నారాయణ్ పుస్తకాలు ఉన్నాయి. దీనికి సంబంధించిన చిత్రాలను మోడీ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ మస్క్ కుటుంబాన్ని కలవడం సంతోషంగా ఉందని అన్నారు. అందులో మస్క్ పిల్లలు ఈ పుస్తకాలు చదువుతున్నట్లు కనిపించారు. మస్క్‌తో జరిగిన సమావేశంలో స్పేస్, మొబిలిటీ, టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్థిరమైన అభివృద్ధి మొదలైన విషయాల్లో భారత్ యుఎస్‌కు చెందిన సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం గురించి చర్చించినట్లు ప్రధాని వెల్లడించారు. కాగా వీరి సమావేశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ మస్క్ భారత్‌లో వ్యాపారం చేయాలనుకుంటున్నారని అన్నారు. అయితే అధిక సుంకాల కారణంగా భారత్‌లో వ్యాపారాలు చేయడం కష్టమని పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంలో ప్రపంచ కుబేరుడు కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డిఒజిఇ) శాఖ సారథిగా ట్రంప్ పాలక వర్గంలో కీలక బాధ్యతలు చేపట్టారు. డోజ్ విభాగానికి వివిధ ప్రత్యేక అధికారాలిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడు తాజాగా సంతకం చేశారు. ఇటీవల కాలంలో ట్రంప్ పాల్గొంటున్న పలు కీలక భేటీల వేళ మస్క్ ఆయన వెంటే కనిపిస్తున్నారు. అయితే, ట్రంప్ ప్రభుత్వంలో మస్క్ జోక్యం ఎక్కువగా ఉంటుందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

# నేనూ ప్రేమలో పడ్డా..

## వాలెంటైన్స్‌డే సందర్భంగా తన ప్రేయసిని పరిచయం చేసిన లలిత్ మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సృష్టికర్త, మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ మరోసారి ప్రేమలో పడ్డారు. వాలంటైన్స్ డే సందర్భంగా తన ప్రేయసిని పరిచయం చేస్తూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఎన్నో ఏళ్ల తమ స్నేహ బంధం ప్రేమగా మారినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అదృష్టం ఒక్కసారే వరిస్తుందని అంటారు. నిజమే కానీ నేను మాత్రం రెండుసార్లు అదృష్టవంతుడిని అయ్యా. 25 ఏళ్ల స్నేహం ప్రేమగా మారడమే అందుకు కారణం. మీరు కూడా ఈ అనుభూతిని పొందాలని కోరుకుం టున్నా. మీ అందరికీ ప్రేమికుల దినోత్సవ శుభాకాంక్షలు అని ఆయన పేర్కొన్నారు. స్నేహం నుంచి ప్రేమ వరకూ తమకు సంబంధించిన అపురూప క్షణాలతో రూపొందించిన ఓ స్పెషల్ వీడియోను ఆయన పంచుకున్నారు. అయితే తన ప్రేయసికి సంబంధించిన వివరాలను మాత్రం బయటపెట్టలేదు. పన్ను ఎగవేత, మనీలాండరింగ్ కేసులో దేశం విడిచి పారిపోయిన లలిత్ మోడీ 2010 నుంచి లండన్‌లో ఉంటున్నారు. మాజీ విశ్వసుందరి, బాలీవుడ్ నటి సుస్మితాసేన్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు 2022 జులైలో ఆయన ప్రకటించడం సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమెను పెళ్లి చేసుకోలేదని, భవిష్యత్‌లో చేసుకునే అవకాశముందంటూ అప్పట్లో వ్యాఖ్యానించారు. ఆమెతో దిగిన ఫొటోలు కూడా పంచుకున్నారు. సుస్మితాసేన్ మాత్రం ఈ ప్రేమ వ్యవహారం గురించి ఎక్కడా క్లారిటీ ఇవ్వలేదు. లలిత్ మోడీ ప్రకటన తర్వాత తనపై వచ్చిన విమర్శల గురించి మాత్రమే ఆమె ఓ సందర్భంలో మాట్లాడారు. విమర్శలను నేను పెద్దగా పట్టించుకోను. ఎందుకంటే, ఇది నా జీవితం. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలు అందరితో చెప్పాల్సిన అవసరం లేదు అని ఆమె బదులిచ్చారు. 61 ఏళ్ల లలిత్ మోడీకి గతంలో వివాహమైన విషయం తెలిసిందే. ఆయన సతీమణి మిలాన్ మోదీ 2018లో క్యాన్సర్‌తో కన్నుమూశారు.

## ప్రేమికుల రోజున అభ్యంతరకంగా కనిపించొద్దు

### పాట్నాలో హిందూశివభవాని కార్యకర్తల హెచ్చరికలు

**పాట్నా, ఫిబ్రవరి 14:** ప్రేమికులరోజు సందర్భంగా పాట్నానగరంలోని పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో అభ్యంతరకరరీతిలో కనిపించవద్దని హిందూ శివభవాని సేవ కార్యకర్తలు కర్రలు రాడ్లు చేతబట్టి వివిధ స్థలాల్లో తిరుగుతూ కనిపించారు. వలండేన్స్‌డేను పార్కుల్లోను, బహిరంగ ప్రాంతాల్లో నిర్వహించవద్దంటూ వారు హెచ్చరించారు. నగరంలోని వివిధ పార్కుల్లో తిరుగుతూ బహిరంగ ప్రాంతాల్లో అభ్యంతరకర అశ్లీలతను ప్రదర్శించవద్దని వ్యాప్తిచేయవద్దని హెచ్చరికలుజారీచేసారు. యువకులు, యువతులవద్దకు వెళ్లి పదేపదే హెచ్చరికలుచేయడం కనిపించింది. వలంటైన్స్‌డే అనేది పాశ్చాత్య సంస్కృతి అని హిందూదేశంలో ఎంతమాత్రం కొనసాగనీయబోమని వారు స్పష్టంచేసినట్లు సమాచారం. జైషేమహ్మద్ ఆత్మాహుతి బాంబర్ కారణంగా సిఆర్‌పిఎఫ్ కాన్వాయ్‌లోని 40 మంది సజీవదహనం అయ్యారని వారి స్మృతివనాన్ని సందర్శించాలని సూచించారు. మేం ప్రేమికులకు వ్యతిరేకం కాదని, అశ్లీలతకు వ్యతిరేకమని, ప్రేమపేరుతో అశ్లీలతను ఎంతమాత్రం సహించేదిలేదని వారు చెపుతుండటం కనిపించింది. యుపిలోని మొరాదాబాద్‌లోకూడా భజరంగ్‌దళ్, భారతీయ సూఫీ ఫౌండేషన్‌లు కూడా వలంటేన్‌డే పాశ్చాత్య సంస్కృతికి నిదర్శనమని భారత్‌లో ఇలాంటి వాటికి తావు లేదని ఖండించాయి. వాటిని అమలుచేయనీయమని ఖరాఖండిగా చెప్పాయి. భజరంగ్‌దళ్ నాయకులు 12 బృందాలను ఏర్పాటుచేసి నగరంలో పెట్రోలింగ్ నిర్వహించాయి. 20 అదనపు బృందాలు కూడా ఇరుగుపొరుగు జిల్లాల్లో తనిఖీలు చేయడం ప్రారంభించాయి. భారతీయ సూఫీ ఫౌండేషన్ వలైంటేన్స్‌డే వేడుకలను వ్యతిరేకించింది. ఇలాంటి వాటివల్ల పిల్లలు పాడవుతారని పేర్కొంది.

## నేరస్తులతో అంటకాగిన ఆర్జేడీ సర్కార్

### లాలూ ప్రసాద్ యాదవ్‌పై బావమరిది ఆరోపణలు



**పాట్నా, ఫిబ్రవరి 14:** ఆర్జేడి అధినేత లల్లూప్రసాద్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నేరస్తులకు ఆశ్రయం ఇచ్చారని ఆయన స్వీయ బావమరిది సుభాష్ యాదవ్ సంచలన ఆరోపణలు చేసారు. కిడ్నాపర్లు, నేరస్తులతో సీఎం అధికార నివాసంలో ఒప్పందాలు చేసుకునేవారని ఆరోపించారు. వచ్చే అక్టోబరు నవంబరులో అసెంబ్లీ ఎన్నికలకు వెళుతున్న తరుణంలో సాక్షాత్తూ తన బావ, ఆర్జేడి అధినేత అయిన లాల్లూప్రసాద్‌పై సుభాష్‌యాదవ్ ఆరోపణలు చేయడాన్ని రాజకీయపార్టీలు విస్మయం వ్యక్తంచేస్తున్నాయి. బీహార్‌లో వచ్చే ఎన్నికల తర్వాత తాము ఎట్టి పరిస్థితుల్లోను బిజెపిని ప్రభుత్వం ఏర్పాటు చేయనీయబోమని లాల్లూ యాదవ్ ప్రకటించిన తర్వాత ఆయన బావమరిది ఈ వ్యాఖ్యలు చేయడం పార్టీవర్గాల్లో చర్చనీయాంశం అయింది. రబ్రీదేవి ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేసిన తన సమీప బంధువు శంకర్‌ప్రసాద్ టేక్రీవాల్‌ను కిడ్నాప్‌చేసిన సంఘటనను ఈసందర్భంగా సుభాష్‌యాదవ్‌ప్రస్తావించారు. 2001లో కతిహార్‌నుంచి ఆయన్ను కిడ్నాప్ చేసారని, లాలూ విధేయుడు ప్రేమ్‌చంద్‌గుప్తా ఇందుకు సంబంధించి కిడ్నాపర్లతో డీల్ కుదిర్చి కిడ్నాపర్‌ల చెరనుంచి నాటి ఆర్థికమంత్రిని విడిపించారని గుర్తు చేసారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన టేక్రీవాల్ ఈ ఉదంతంతో రాజీనామాచేసారని అన్నారు. అవినీతి, కిడ్నాపులతోనే లాలూ, రబ్రీల హయాం నడిచిందని మాజీ ఎంపి కూడా అయిన సుభాష్ ఆరోపించారు. మాజీ సివాన్ ఎంపి మహ్మద్ షాబుద్దీన్ ఆనాటి ఫోర్బ్స్‌గంజ్ ఎమ్మెల్యే జకీర్ హుస్సేన్‌ఖాన్‌ను ఎంతో వత్తిడితెచ్చారని టేక్రీవాల్ బంధువును కిడ్నాపర్లనుంచి విడిపించేందుకు ఎంతో శ్రమపడ్డారన్నారు. లల్లూజీ ఇందులో మధ్యవర్తిగా వ్యవహరించారని, ప్రేమ్‌చంద్‌గుప్తా కిడ్నాపర్లతో డీల్ ఖరారు చేసారని ఆరోపించారు. వ్యక్తిగత కక్షతోనే సుభాష్ ఇలా ఆరోపణలు చేస్తున్నారని ఆర్జేడి ప్రతినిధి మృత్యుంజయ్ తివారి ఈ ఆరోపణలను కొట్టిపారేసారు. సుభాష్ ఏంచేసారనేది అందరికీ తెలిసిందేనని, సుభాష్‌తోపాటు ఆయన పెద్దన్న అనిరుద్ధప్రసాద్ యాదవ్ అలియాస్ సాధు యాదవ్‌లు అనేక అవకతవకలకు పాల్పడి నేరస్తులతో అంటకాగారని ఆరోపించారు. రానున్న ఎన్నికలకు సుభాష్ కుమారుడు చిరాగ్ పాస్వాన్ పార్టీనుంచి టికెట్ ఆశిస్తున్నారని అందుకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

# కేంద్ర మంత్రి నేతృత్వంలో రైతునేతలతో చర్చలు

### వేదిక ఛండీఘర్‌లోని ఎంజి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

**ఛండీఘర్, ఫిబ్రవరి 14:** పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించాలని, కనీస మద్దతుధరలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నిరవధిక నిరసన తెలుపుతున్న రైతు సంఘాల నాయకులతో కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి చర్చలు జరపనున్నారు. ఇందుకు సంబంధించి ఈరోజే వారిని సంప్రదించే ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. 28 మంది ప్రతినిధులున్న రైతునాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ప్రహ్లాద్‌జోషితో పాటు పంజాబ్ వ్యవసాయ మంత్రి గుర్మీత్‌సింగ్ ఖుద్దియాన్ కూడా ఈ చర్చల్లో పాల్గొంటారు. ఛండీఘర్‌లోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సంస్థలో ఈ చర్చల జరుగుతాయి. ఏడాదికాలంగా నిరవధిక నిరసన తెలుపుతున్న రైతులు తమ పంటలకు కనీస మద్దతుధరను ఇవ్వాలని, అందుకుచట్టబద్ధత కల్పించాలని కోరుతూ వస్తున్నారు. సంయుకనత కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సంఘాలకు సంబంధించిన 28 మంది సభ్యుల ప్రతినిధిబృందం ఈచర్చల్లో పాల్గొంటున్నది. రైతునేత జగ్‌జీత్‌సింగ్ ధల్లేవాల్ నిరవధికదీక్షను కొనసాగించిన సంగతి తెలిసిందే. తాను కూడా ఈ చర్చల్లో పాల్గొంటానని, ఖన్నౌరి సరిహద్దునుంచి ఆయన్నుకూడా చర్చల వేదికకు అంబులెన్స్‌లో తీసుకువెళతామని నాయకులు చెప్పారు. గత ఏడాది నవంబరు 26వ తేదీనుంచి కూడా కన్నౌరి సరిహద్దులో దల్లేవాల్ నిరవధిక నిరాహారదీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. రైతునాయకులు సర్వన్‌సింగ్ పందేర్, అభిమన్యు కోహర్; కాకాసింగ్ కోట్రా, సుఖ్‌జీత్ సింగ్;పిఆర్ పాండియన్, అరుణ్‌సిన్హా, లఖ్వీందర్ సింగ్, జస్వీందర్ లాంగోవాల్, ఎంఎస్ రాయ్, నంద్‌కుమార్, బల్వంత్‌సింగ్ బెహ్రాంకే, ఇందర్‌జీత్‌సింగ్ కోట్‌బుద్దాలు పాల్గొంటున్నట్లు తెలిపారు. గతనల 18వ తేదీ కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాయింట్ కార్యదర్శి ప్రియారంజన్ ఆద్వర్యంలోని ప్రతినిధిబృందం రైతు నాయకులను చర్చలకు ఆహ్వానించింది. కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పియూష్ గోయల్; నిత్యానంద్‌రాయ్‌లు గత ఏడాది ఫిబ్రవరి 18వ తేదీ రైతునేతలతో చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. ఐదేళ్లపాటు ప్రభుత్వ



ఏజెన్సీలు పత్తి, పప్పుదినుసులు, మొక్కజొన్న వంటి పంటలను కొనుగోలు చేస్తాయన్న ఆఫర్‌ను రైతులు తిరస్కరించారు. పంటలకు కనీస మద్దతుధరను చట్టబద్ధం చేయాలని రుణమాఫీ, రైతులు, వ్యవసాయ కూలీలకు పింఛన్ ఇవ్వాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు వ్యవసాయానికి పెంచవద్దని, 2021 లఖింపూర్‌ఖేరిహింసలోని బాధితులకు న్యాయం చేయాలని, ఆందోళన చేసిన వారిపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని ప్రధాన డిమాండ్లుగా రైతునేతలు చెపుతున్నారు. 2013 భూసేకరణచట్టాన్ని పునరుద్ధరించి ఆందోలనలో చనిపోయిన రైతులు, రైతు కార్మిక కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### భారత్-యుఎస్ సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదం

## అది పూర్తిగా ఏకపక్షం : పాక్ గగ్గోలు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 14:** సీమాంతర ఉగ్రవాదంపై భారత్-అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షమంటూ దాయాది దేశం పాకిస్థాన్ గగ్గోలు మొదలుపెట్టింది. ట్రంప్-మోడీ విడుదలు చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. అయితే ఈ ప్రకటనతో పొరుగు దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆ దేశ విదేశాంగ శాఖ స్పందిస్తూ ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉందని ఆరోపించింది. ముంబయి దాడుల కుట్రదారు తహవూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో అతడు కూడా ఒకడు. భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రకటనలో పాక్ ఉగ్రవాదాన్ని తప్పుపట్టారు. దీనిపై ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. 'ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పట్టించేంది. దౌత్య నిబంధనలకు పూర్తి విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండా దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు' అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో రక్షణపరంగా భారత్‌కు టెక్నాలజీ, ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. భారత్‌కు ఎఫ్-35 విమానాలు సహా పలు ఆయుధాలు విక్రయించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు శుక్రవారం ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే.

# రాకెట్ల ఘన ఇంధన దశల కోసం ఇస్రో ముందడుగు

### 10 టన్నుల సాలిడ్ ప్రొపల్లెంట్ మిక్సర్ అభివృద్ధి

### స్వదేశీ పరిజ్ఞానంలో సత్తాచాటిన శాస్త్రవేత్తలు



ఇస్రో అభివృద్ధి చేసిన 10 టన్నుల సామర్థ్యం కలిగిన సాలిడ్ ప్రొపల్లెంట్ మిక్సర్, ఇస్రో ఛైర్మన్ నారాయణన్ చేతులు మీదుగా మోడల్ అందుకుంటున్న షార్ డైరెక్టర్ రాజరాజన్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాకెట్ల తయారీలో ఘన ఇంధన దశల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 10 టన్నుల ఇంధన సామర్థ్యంతో మిక్సర్ ప్లాంట్‌ను అభివృద్ధి చేసింది. రాకెట్ జీరో దశలోని స్ట్రాపాన్లు, మొదటి దశలోని ఘన ఇంధన మోటార్లకు ఇంధనం సరఫరా చేసేందుకు ఈ భారీ ప్రొపల్లెంట్ మిక్సర్ ఉపయోగపడనుంది. ఒకేసారి ఎక్కువ రాకెట్ల తయారీ సమయంలో ఈ ఘట్టం కీలకం కానుంది. అంతరిక్షంలో ఆత్మ నిర్భరతలో భాగంగా భారత అంతరిక్ష శాఖ బెంగళూరులోని సెంట్రల్ మానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఎంటిఐ) భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఒక ప్రధాన పరిశోధన మరియు అభివృద్ధి సంస్థతో కలిసి ఈ ఘన ఇంధన ఎర్తికల్ ప్లానిటరీ మిక్సర్‌ను అభివృద్ధి చేసింది. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ దీన్ని శ్రీహరికోటలోని సతీష్‌థవన్ స్పేస్ సెంటర్‌కు డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ద్వారా అందజేశారు. 10 టన్నుల నిలువు మిక్సర్ 5.4 మీటర్లు కాగా, వెడల్పు 3.3 మీటర్లు, ఎత్తు 8.7 మీటర్లతో సుమారు 150 టన్నుల బరువు కలిగి ఉంటుంది. రాకెట్ల తయారీ, ప్రయోగాలలో ఇది శాస్త్రవేత్తలకు బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సాలిడ్ మోటార్ ఉత్పత్తిలో ఎర్తికల్ మిక్సర్ కీలకమైన పరికరాల్లో ఒకటిగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. రాకెట్‌లోని మోటార్లకు ఈ ఘన ఇంధన దశ వెన్నుముకగా ఉంటుందని వారు తెలిపారు. దీని ఉత్పత్తికి అత్యంత సున్నితమైన మరియు ప్రమాదకరమైన పదార్థాలను కలపడం అవసరమని తెలిపారు. దీనికి సంబంధించి పరిశ్రమల సహకారం, ఫ్యాక్టరీ స్థాయి అంగీకార పరీక్షలను విజయవంతంగా పూర్తి చేశామని, ఈ అధిక సామర్థ్య మిక్సర్ భారీ సాలిడ్ మోటార్ల ఉత్పత్తికి ఉత్పాదకత, నాణ్యత, మెరుగుదలకు ఇది కారణమవుతుందన్నారు. దీనివలన ఒకే బ్యాచ్‌లో సాలిడ్ ప్రొపల్లెంట్ పదార్థాలను అధిక సామర్థ్యంతో కలపడం, నాణ్యత స్థిరత్వం పని తీరు కోసం ఖచ్చితత్వం మరియు నియంత్రణ, అత్యంత ప్రమాదకరమైన పదార్థాలను నిర్వ హించడానికి భద్రత, విశ్వసనీయతలను ఇస్రో మెరుగుపరిచిందని ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను పలువురు అభినందించారు.



## ర్యాగింగ్ సీనియర్లపై బహిష్కరణవేటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** కేరళ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు రాగింగ్‌కు పాల్పడిన ఉదంతంపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ప్రస్తుతం ఈ సంఘటనపై విచారణ జరుగుతోంది. ఈలోపు కళాశాల యాజమాన్యం ఈ ఐదుగురు విద్యార్థులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే జాతీయ మానవహక్కుల కమిషన్ రాష్ట్రపోలీస్ నుంచి పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని కోరింది. ఐదుగురు మూడో సంవత్సరం విద్యార్థులను ఇప్పటికే పోలీసులు అరెస్టుచేసారు. మొదటి సంవత్సరం విద్యార్థులను తీవ్ర స్థాయిలో ర్యాగింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై వీరిని అరెస్టు చేసారు. రాహుల్ రాజ్, ఎన్ఎస్‌జీవ, ఎన్‌పి వివేక్, రిగిల్ జీత్, సామ్యూల్ జాన్సన్‌లు జూనియర్లపై ర్యాగింగ్‌కు పాల్పడినట్లురుజువు కావడంతో వీరిని అరెస్టు చేసారు. జూనియర్లను మంచాలకు కట్టివేసి వారి మర్మావయవాలపై డంబెల్స్ వేలాడదీసి పైశాచికానందం పొందే వారని, కంపాస్ సాయంతో వారికి గాట్లుపెట్టి ఆనందించేవారని జూనియర్లు వాపోయారు. మూడునెలలనుంచి ఈ అకృత్యాలు కొనసాగుతున్నట్లు వారు ఆరోపించారు. సీనియర్లు రెగ్యులర్‌గా జూనియర్లనుంచి సొమ్ములు గుంజుతూ వస్తున్నారని కూడా పోలీసులకు సమాచారం అందింది. కేరళ ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్ బిందు మాట్లాడుతూ నిందితులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేసారు. నిందితులతో తమకు ఎలాంటిసంబంధాలు లేవని తమపై వచ్చిన ఆరోపణలు అర్థరహితమని విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ స్పష్టంచేసింది. అరెస్టుచేసిన విద్యార్థులపై ర్యాగింగ్ నిషేధ చట్టం, భారతీయ న్యాయసంహిత బిఎన్ఎస్ 2023 పరిధిలో వివిధ సెక్షన్లకింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## చెర్నోబిల్ అణుప్లాంట్‌పై రష్యా దాడి: ఉక్రెయిన్ ఆరోపణ

**కీవ్, ఫిబ్రవరి 14:** ఒకప్పుడు అణు సంక్షోభానికి కారణమైన చెర్నోబిల్ న్యూక్లియర్ ప్లాంట్‌పై రష్యా డ్రోన్లతో దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మేరకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. కాకపోతే అక్కడ రేడియేషన్ స్థాయిలో పెద్దగా మార్పు లేదని స్టేట్ ఎమర్జెన్సీ సర్వీస్ పేర్కొన్నట్లు వెల్లడించారు. 'చెర్నోబిల్‌లో దెబ్బతిన్న నాలుగో రియాక్టర్ నుంచి వెలువడే రేడియేషన్ వ్యాపించకుండా ప్రపంచాన్ని కాపాడుతున్న షెల్టర్‌పై డ్రోన్‌తో రష్యా దాడిచేసింది. ఈ ఘటనలో కాంక్రీట్ షెల్టర్ కొద్దిగా దెబ్బతిన్నది. మంటలను ఆర్పేశారు. రేడియేషన్ స్థాయి పెరగలేదు. అక్కడి పరిస్థితిని నిరంతరం గమనిస్తున్నాం. అంచనాల ప్రకారం ఆ షెల్టర్ చెప్పుకోదగ్గ స్థాయిలోనే దెబ్బతిన్నది' అని ఆ పోస్టులో జెలెన్‌స్కీ వెల్లడించారు. పుతిన్ చర్చలకు సిద్ధం కాలేదనడా నికి ఈ దాడులే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మరోవైపు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ కూడా ఎక్స్ వేదికగా స్పందించింది. నాలుగో రియాక్టర్ ఉన్న న్యూ సేఫ్ కన్‌ఫైన్ మెంట్‌పై పేలుడు చోటు చేసుకున్నట్లు వెల్ల డించింది. ఉక్రెయిన్‌లోని బెలారస్ సరిహద్దుల్లో ఈ రియాక్టర్ ఉంది. దీనిలో 1986లో భారీ పేలుడు జరిగింది. ఇక్కడి రేడియేషన్‌తో కూడిన అణుమేఘాలు సోవియట్ యూనియన్, ఐరోపాలోని పలు ప్రాంతాల్లో వ్యాపించాయి. ఆ తర్వాత ఎంతో శ్రమించి స్టీల్, కాంక్రీట్‌తో దీనిని మూసివేశారు. ఉక్రెయిన్ సంక్షోభంపై జర్మనీలో మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ మొదలు కావడానికి కొన్ని గంటల ముందు ఈ దాడి చోటు చేసుకోవడం గమనార్హం.

## డ్రాప్‌బాక్స్ నిబంధనలు కఠినతరం చేసిన అమెరికా

### 12 నెలల్లో గడువు తీరిన వీసాలు మాత్రమే ఇంటర్వ్యూలేకుండా రెన్యువల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** అమెరికా వీసా రెన్యువల్ చేయాలనుకునే వారికి చేదు వార్త. వీసాల పునరుద్ధరణ కోసం తీసుకొచ్చిన డ్రాప్‌బాక్స్ నిబంధనలు అగ్రరాజ్యం కఠినతరం చేసినట్లు తెలుస్తోంది. ఇకపై ఈ విధానం కింద గత 12 నెలల్లో గడువుతీరిన వీసాలను మాత్రమే ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్ చేసుకునే అవకాశం ఉంటుంది. అంతకుముందు 48 నెలల కాలానికి ఈ సదుపాయం అందుబాటులో ఉండేది. తాజా నిబంధనలను తక్షణమే అమల్లోకి తెచ్చినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ ఇప్పటికే వీసా అప్లికేషన్ కేంద్రాల్లో కొత్త రూల్స్‌ను అమలు చేస్తున్నట్లు పలు మీడియా కథనాలు వెలు వడ్డాయి. తాజా నిబంధనలతో హెచ్1 బి సహా బి/2వంటి నాన్‌ఇమిగ్రెంట్ వీసాదారుల దర ఖాస్తులపై తీవ్ర ప్రభావం పడనుంది. వీరు వీసా రెన్యువల్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఉన్న నిబంధన ప్రకారం గత 48 నెలల్లో వీసా గడువు ముగిసిన వారు రెన్యువల్ కోసం డ్రాప్ బాక్స్ విధానంలో దరఖాస్తు చేసుకునే వీలుం డేది. అలాంటి వారికి ఇంటర్వ్యూఎలాంటి ఇం టర్వ్యూ ఉండదు. ఇప్పుడీ నిబంధనను మారు స్తూ గత 12 నెలల్లో వీసా గడువు ముగిసిన వారికి మాత్రమే డ్రాప్‌బాక్స్‌లో రెన్యువల్ చేసేందుకు అనుమతి కల్పిస్తున్నారు. అంటే వీసా గడువు తీరి సంవత్సరం దాటినవారు రెన్యువల్ కోసం మళ్లీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలకు హాజర వ్వాల్సిందే! వాస్తవానికి కొవిడ్ ముందు వరకు ఇంటర్వ్యూ లేకుండా వీసా పునరుద్ధరణ కోసం ఈ 12 నెలల నిబంధనే అమల్లో ఉండేది. ఆ తర్వాత వీసా మంజూరు, రెన్యువల్‌కు పడుతున్న సమయాన్ని దృష్టిలో పెట్టుకుని 2022లో ఈ డ్రాప్‌బాక్స్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. అప్పటి నుండి గత 48 నెలల్లో గడువు పూర్తయిన వారు కూడా ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. ఇప్పుడు ట్రంప్ సర్కార్ దీన్ని మళ్లీ పాత పద్ధతికి తీసుకొచ్చింది. తాజా మార్పులతో భారత దరఖాస్తుదారులకు వీసా రెన్యువల్ మరింత ఆలస్యం కానుంది.



# ఆడియన్స్‌కి 'తండేల్' థాంక్స్

అక్కినేని నాగచైతన్య

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి మ్యూజికల్ బ్లాక్ బస్టర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ అంచనాలతో ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ఈ చిత్రం అన్ని చోట్ల దుల్లగొట్టే రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని సొంతం చేసుకుంది. ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకులు సినిమాపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన 'తండేల్' హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా 'తండేల్' టీం బ్లాక్ బస్టర్ లవ్ సునామీ థాంక్ యూ మీట్ నిర్వహించారు. శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో జరిగిన ఈ వేడుకకు భారీ సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఈ వేడుకలో నాగాచైతన్య, సాయిపల్లవి స్టేజ్ పై డ్యాన్స్ చేయడం ప్రేక్షకులని విశేషంగా అలరించింది. థాంక్ యూ మీట్ లో హీరో అక్కినేని నాగ చైతన్య మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. 'తండేల్' సినిమా ప్రయాణం శ్రీకాకుళంతోనే మొదలైయింది. ఇక్కడికి రావడం చాలా ఆనందంగా వుంది. చందు, కార్తిక్ ఐడియా చెప్పినప్పుడు మొదట ఇక్కడికే వచ్చాను. మీతో మాట్లాడిన తర్వాత తండేల్ రాజు క్యారెక్టర్‌కి ఒక డిజైన్ దొరికింది. ఈ రోజు ఆ క్యారెక్టర్‌కి అందరూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారంటే అది మీ వల్లే. మీ అందరికీ థాంక్. శ్రీకాకుళం ఓ అద్భుతం. నాకు శ్రీకాకుళం యాస చాలా ఇష్టం. దద్దా చెప్పాను కదా ఈపాలి యేట దుల్లగొట్టేద్దామని. మన తండేల్ సినిమా ఇక రాజులమ్మ జాతరే. సాయి పల్లవికి థాంక్ యూ. వాసు, అరవింద్ లేకపోతే ఈ జర్నీ వుండేది కాదు. ఈ ఈవెంట్‌ని జాగ్రత్తగా ఆర్గనైజ్ చేసిన పోలీసువారికి, సహకరించిన అందరికీ థాంక్ యూ సో మచ్. థాంక్ యూ శ్రీకాకుళం. లవ్ యూ ఆల్ అన్నారు. హీరోయిన్‌సాయిపల్లవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరినీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఈకథ ఇక్కడే మొదలైయింది. సక్సెస్ మీట్ మీ అందరినీ కలవడం ఆనందంగా వుంది. మీ లైఫ్‌ని స్క్రీన్‌పై తీసుకురావడానికి పర్మిషన్ ఇచ్చిన మీ అందరికి థాంక్ యూ. ఇది చాలా స్ఫూర్తివంతమైన కథ. ఈ సినిమా చేయడం నాకు ఓ భాగ్యం. ఇలాంటి కథ నేనుచేస్తానని నమ్మినందుకు దర్శక నిర్మాతలు థాంక్‌యూ. ఈ సినిమా మీ అందరికీ నచ్చడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. చైతు చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ సినిమాపై ఆయన చాలా నమ్మకం పెట్టారు. మా టీం అందరూ చాలా నమ్మకం పెట్టుకున్నాం. నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ, థాంక్ యూ శ్రీకాకుళం. ఈ జనం చూసి షాక్ అవుతున్నాను. ఈ కథ ఒక్కడే పుట్టింది. డి మత్స్యలేశ్యం ప్రజలందరికీ థాంక్ యూ. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, సిక్కోలు జనాలు దుల్లగొడతారని విన్నాను. ఇప్పుడు చూస్తున్నాను. కథ ఇక్కడే ఆజ్యం పోసుకుంది. ఉత్తరాంధ్ర మీద సినిమా తీస్తే అన్ని దిక్కులు దద్దరిల్లిపోతాయని ఇప్పుడు నాకు అర్థమైంది.



# 'అరి వీర భయంకర' ప్రారంభం

యూనివర్సల్ క్రియేటివ్ స్టూడియోస్, శ్రీకర్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై శేషు బాబు. సీహెచ్, కాసుల రామకృష్ణ నిర్మిస్తున్న సినిమా "అరి వీర భయంకర". ఈ చిత్రానికి కిషన్ ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్సా ఖాన్, వైదిక, ఐశ్వర్య, కనిక మోంగ్యా, అర్చనా రాయ్, డెబొర, అమిత శ్రీ, శృతి రాజ్, సోమదత్త, నాగ మహేశ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో "అరి వీర భయంకర" సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభ మైంది. ఈ కార్యక్రమంలో నిర్మాత శేషు బాబు. సీహెచ్. మాట్లాడుతూ, పూజా కార్యక్రమాలతో మా అరి వీర భయంకర సినిమా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. మా యూనివర్సల్ క్రియేట్ స్టూడియోస్, రామకృష్ణ శ్రీకర్ మూవీ మేకర్స్‌తో కలిసి సినిమాను నిర్మిస్తున్నాం. దర్శకత్వ శాఖలో అపార అనుభవం ఉన్న కిషన్ దర్శకత్వంలో మూవీ నిర్మించడం సంతోషంగా ఉంది. రెండేళ్లుగా ఈ ప్రాజెక్ట్ మీద వర్క్ చేస్తున్నాం. మీ అందరి సపోర్ట్‌తో త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అన్నారు. నటుడు నాగ మహేశ్ మాట్లాడుతూ, అరి వీర భయంకర సినిమాలో ఓ మంచి పాత్రలో నటిస్తున్నాను. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకులు కిషన్‌కి థ్యాంక్స్. డెడికేషన్ ఉన్న మంచి టీమ్ ఈ మూవీకి పనిచేస్తున్నారు. ప్రేక్షకులకు నచ్చే అన్ని ఎలిమెంట్స్ ఈ మూవీలో ఉన్నాయి. ఒక మంచి చిత్రంతో త్వరలోనే మీ ముందుకు వస్తాం అన్నారు. హీరోయిన్ డెబొర మాట్లాడుతూ, నేను మోడలింగ్ చేస్తుంటాను. ఈ చిత్రంతో హీరోయిన్‌గా మీకు పరిచయం కావడం సంతోషంగా ఉంది. అరి వీర భయంకర మూవీలో అవకాశం ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్. ఒక డెడికేటెడ్ టీమ్‌తో వర్క్ చేస్తున్నాను. మా మూవీ మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా అన్నారు. హీరోయిన్ వైదిక మాట్లాడుతూ, నేను తెలుగులో నటిస్తున్న మూడో చిత్రమిది. డైరెక్టర్ కిషన్ అరి వీర భయంకర సినిమా స్క్రిప్ట్ చెప్పినప్పుడు ఈ మూవీలో తప్పకుండా నటించాలని అనుకున్నాను. వెంటనే ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పాను. లవ్, ఎమోషన్, ఎంటర్ టైన్‌మెంట్ అన్నీ ఉన్న చిత్రమిది. మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకునే చిత్రమవుతుంది అన్నారు. డైలాగ్ రైటర్ పోలూరు ఘటికాచలం మాట్లాడుతూ, అరి వీర భయంకర సినిమా టైటిల్ చూసి యూత్ ఫుల్ మూవీ అనుకుంటున్నారు కానీ ఇది అన్ని వర్గాల ఆడియెన్స్‌కు నచ్చేలా ఉంటుంది. లవ్, ఎంటర్ టైన్‌మెంట్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌కు నచ్చే సెంటిమెంట్ ఉంటుంది. ఒక కొత్త కాన్సెప్ట్‌తో ఈ ఏడాది మీ ముందుకురాబోతున్న సినిమా ఇది. మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ అర్చనా రాయ్ మాట్లాడుతూ, నేను చాలా మూవీస్ చేశాను. అరి వీర భయంకర సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో ప్రతి క్యారెక్టర్ యూనిక్‌గా ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు గూస్ బంప్స్ వస్తాయి. టాలెంటెడ్ కాస్ట్ అండ్ క్రూ పని చేస్తున్నారు. అరి వీర భయంకర సినిమా సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నా అన్నారు. హీరోయిన్ అమిత శ్రీ మాట్లాడుతూ, అరి వీర భయంకర సినిమాలో ఇంపార్టెంట్ క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. ఇది నాకు తెలుగులో రెండో మూవీ. వండర్ ఫుల్ టీమ్ ఈ సినిమాకు వర్క్ చేస్తోంది. నాకు ఈ మూవీలో ఆఫర్ ఇచ్చిన దర్శక నిర్మాతలు థ్యాంక్స్. మీ అందరికీ హ్యాపీ వాలెంటైన్స్ డే. అన్నారు. హీరోయిన్ కనిక మోంగ్యా మాట్లాడుతూ, మా అరి వీర భయంకర సినిమా ప్రారంభోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కిషన్‌కి ప్రొడ్యూసర్స్ శేషు బాబు, రామకృష్ణకి థ్యాంక్స్. మిమ్మల్ని ఇంప్రెస్ చేసే మంచి స్క్రిప్ట్‌తో ఈ సినిమా చేస్తున్నారు మా డైరెక్టర్. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరోయిన్ ఐశ్వర్య మాట్లాడుతూ, మా అరి వీర భయంకర మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన మీ అందరికీ థ్యాంక్స్. ఒక సక్సెస్ ఫుల్ సినిమాలో పార్ట్ అవుతున్నందుకు సంతోషంగా ఉంది. న్యూ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తప్పకుండా విజయాన్ని సాధిస్తుంది అన్నారు.



# 'జగన్నాథ్' టీజర్ లాంచ్

భరత్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై భరత్,సంతోష్ దర్శకత్వంలో, పీలం పురుషోత్తం నిర్మాణంలో తెరకెక్కుతున్న మూవీ జగన్నాథ్. రాయలసీమ భరత్, ప్రీతి జంటగా నటిస్తున్న ఈ మూవీ టీజర్‌ను, పోస్టర్‌ను ముఖ్య అతిథిగా పాల్గొన్న రాక్‌స్టార్ మంచు మనోజ్ రిలీజ్ చేశారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఘనంగా జరిగిన జగన్నాథ్ మూవీ టీజర్ లాంచ్ వేడుకలో జబర్దస్త్ కామెడియన్స్ అప్పరావు, వినోదిని, గడ్డం నవీన్ పాల్గొని వినోదం పంచారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ, జగన్నాథ్ మూవీ టీజర్ చాలా అద్భుతంగా ఉంది. తమ్ముడు ఖిరాయలసీమఖి భరత్ చేసిన ఫస్ట్ మూవీ అయినప్పటికీ ఎంతో ప్రొఫెషనల్‌గా చేశాడు. చిత్రయూనిట్‌లో ప్రతిఒక్కరి కష్టం కనిపిస్తోంది. భరత్ ఫ్రెండ్స్ అంతా ముందుకు వచ్చి ఈ సినిమా నిర్మాణంలో పాలుపంచుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ రోజుల్లో సినిమా తీయడం అంత ఈజీ కాదు. అలాంటి పరిస్థితుల్లో ఎంతో ఫ్యాషన్‌తో ఈ సినిమా తీశారు. కోటి రూపాయలతో తీసిన సినిమా చిన్నది, వెయ్యి కోట్లతో తీసింది పెద్ద సినిమా అనడానికి లేదు. ఏదైనా సినిమానే. కాకపోతే, బాగుందా? బాగా లేదా? అనేదే ఉంటుంది. ఈ సినిమా జగన్నాథ్ మూవీ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆల్ ది బెస్ట్ మూవీ టీం అని అన్నారు. హీరో రాయలసీమ భరత్ మాట్లాడుతూ, మంచు మనోజ్ అన్న మంచి మనసున్న వ్యక్తి. జగన్నాథ్ మూవీ వేడుక కోసం ఆయన స్వచ్ఛందంగా వచ్చారు. నిజంగా గ్రేట్ పర్సన్. సినిమాల మీద ఇష్టంతో ఎంతో కష్టపడి ఇండస్ట్రీకి వచ్చాను అన్నారు.



# 'ప్రొడక్షన్ నం 1' సెకండ్ షెడ్యూల్ పూర్తి

తన తొలి మూవీ 'మేం ఫేమస్'తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీతో రాబోతున్నారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. ఎంఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం సెకండ్ షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ షెడ్యూల్‌లో హైఎనర్జీ సన్నివేశాలు చిత్రీకరించారు. వీటిలో ఫస్ట్ అఫ్ ఇట్స్ కింద్ ఆటో రేస్ సీక్వెన్స్, ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌లు ఉన్నాయి, ఇవి థ్రిల్లింగ్ సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తాయి. అలాగే సుమంత్ ప్రభాస్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, సుదర్శన్, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మలతో కూడిన కామెడీ ట్రాక్‌లను చిత్రీకరించారు. రేలంగి, భీమవరం, సకినేటిపల్లి లంక, అంతర్వేది ఆలయ ప్రాంగణంతో సహా అందమైన లోకేషన్స్‌లో షూటింగ్ జరిగింది. ఈ షెడ్యూల్‌లో అనేక కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, లైలా, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్ షూటింగ్‌లో పాల్గొన్నారు. ఇప్పుడు టీం మూడవ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది, ఫిబ్రవరి చివరి వారంలో ప్రారంభమై మార్చి మిడ్ టైం వరకు కొనసాగనుంది. ఇందులో పాటలు, ఇతర కీలకమైన సన్నివేశాల చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంతో నిధి ప్రదీప్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో రాజీవ్ కనకాల,హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను అండ్ రోహిత్ కృష్ణ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.



ఈ చిత్రానికి సాయి సంతోష్ సినిమాటో గ్రఫీని, నాగ వంశీ కృష్ణ సంగీతం అందిస్తున్నారు, ప్రొడక్షన్ డిజైనర్ ప్రవల్య, ఎడిటర్ అనిల్ కుమార్ పి., నటీనటులు: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను, రోహిత్ కృష్ణ తదితరులు. సాంకేతిక సిబ్బంది:
దర్శకత్వం – సుభాష్ చంద్ర, బ్యానర్ – రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్
డీవోపీ – సాయి సంతోష్, సంగీతం – నాగ వంశీ కృష్ణ
ఎడిటర్ – అనిల్ కుమార్ పి, ప్రొడక్షన్ డిజైనర్ – ప్రవల్య, సౌండ్ డిజైనర్ – నాగార్జున తాళ్లపల్లి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – మధులిక సంచన లంక, పీఆర్వో – వంశీ శేఖర్
మార్కెటింగ్– ఫస్ట్ షో.

# 'నా లవ్ స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్

మహీర క్రియేషన్స్, సుప్రియ ఆర్ట్స్ బ్యానర్లపై దొమ్మరాజు అమరావతి, శ్రీకాంత్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న నా లవ్ స్టోరీ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను "ఆర్ఎక్స్ 100 చిత్ర దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేశారు. ఈ నా లవ్ స్టోరీ చిత్రానికి వినయ్ గోను దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా అజయ్ భూపతి మాట్లాడుతూ, ఈ చిత్ర దర్శకుడు "వినయ్ గోను, నేను ఆర్జీవీ దగ్గర అసిస్టెంట్స్‌గా వర్క్ చేశాం. ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా పోస్టర్‌ను లాంచ్ చేయడం నాకు చాలా హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ చాలా యూనిక్‌గా ఉంది. స్టూడెంట్స్ హాస్టల్ బ్యాక్ డ్రాప్‌లో జరిగే ఒక కొత్త తరహా ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. దర్శకుడు వినయ్ గోను ఈ సినిమా ద్వారా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను" అని దర్శక నిర్మాతలకు, చిత్ర యూనిట్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ చిత్ర దర్శకుడు వినయ్ గోను మాట్లాడుతూ, "మా పోస్టర్ లాంచ్ చేసిన నా దర్శక మిత్రులు అజయ్ భూపతి గారికి ధన్యవాదాలు" అని చెప్పారు. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ మాట్లాడుతూ, ఏం మాయ చేసావే లాంటి మ్యూజిక్ లవ్ స్టోరీకి సంగీతం అందించాలని ఎప్పటినుంచో అనుకుంటున్న నాకు డైరెక్టర్ వినయ్ అలాంటి అవకాశం దక్కింది ఈ అందమైన ప్రేమ కథకు అద్భుతమైన సంగీతాన్ని అందిస్తానని, మళ్లీ వచ్చే ప్రేమికుల రోజున ఇందులోని పాటలు అందరూ రింగ్ టోన్ పెట్టుకునేలా ఉంటాయన్న నమ్మకం ఉందని అన్నారు. ఈ చిత్రంలో లీడ్ రోల్‌లో నటిస్తున్న మోహిత్ పెద్దాడ మాట్లాడుతూ, ఒక మంచి లవ్ స్టోరీలో నటించే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని. మా టీమ్‌ని సపోర్ట్ చేసిన అజయ్ భూపతికి కృతజ్ఞతలు తెలియచేసారు.



# 'డార్క్ నైట్' టీజర్ రిలీజ్

పూర్ణ ప్రధాన పాత్రలో పి19 ట్రాన్స్ మీడియా స్టూడియోస్ పతాకంపై పటోళ్ళ వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం "డార్క్ నైట్". ఈ చిత్రాన్ని జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ ఆమె సరసన కథ, వీకెండ్ లవ్,పి వి ఎస్ గరుడవేగా, 24 కిస్సెస్, కథ కంచికి మనం ఇంటికి, ప్రేమదేశం, మనమే వంటి చిత్రాలలో నటించిన త్రిగుణ్ (ఆదిత్ అరుణ్), నటించగా విధార్థ్, సుభాశ్రీ రాయగురు, మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ప్రస్తుతం సెన్సార్‌కి సిధమైంది. కాగా దర్శకుడు వి వి వినాయక్ చేతుల మీదుగా చిత్రానికి చెందిన రిలీజ్ ను సోనీ మ్యూజిక్ ద్వార విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైనమిక్ డైరెక్టర్ వి వి వినాయక్ మాట్లాడుతూ, సురేష్ రెడ్డి మా ప్రాంతం నుండి వచ్చి నిర్మాతగా తెలుగు సినీ పరిశ్రమకు డార్క్ నైట్ చిత్రంతో పరిచయం అయ్యారు చాలా సంతోషం. ప్రస్తుతం థ్రిల్లర్ కథ చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా యూత్, పి19 ట్రాన్స్ మీడియా స్టూడియోస్ బ్యానర్‌లో తొలి చిత్రంగా పూర్ణ, త్రిగుణ్ మెయిన్ లీడ్‌గా వస్తున్న డార్క్ నైట్ తప్పక విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ చిత్రం విజయంతో ఆయన మరిన్ని చిత్రాలు తీసి తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ వ్యక్తిగా నిలబడాలని ఆశిస్తున్నాను" అన్నారు. ఈ సందర్భంగా నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, "మా సినిమా టీజర్ విడుదల చేసినందుకు డైనమిక్ డైరెక్టర్ వి వి వినాయక్ గారికి ధన్యవాదాలు. తెలుగులో ఎమోషనల్ థ్రిల్లర్‌గా వచ్చిన అవును 1, అండ్ అవును 2 చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది, ఆ చిత్రాలతోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ చిత్రాలకు అతీతంగా డార్క్ నైట్‌లో ఆమె నటన హైలెట్‌గా నిలుస్తుంది.



# బాలీవుడ్ రొమాంటిక్ మూవీలో శ్రీలీల

టాలీవుడ్‌లో పెళ్లి సందడి సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే తమిళ్‌లో శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న పరాశక్తి



సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. కోలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న ఈ అమ్మడు త్వరలోనే హిందీలోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్‌లో రొమాంటిక్ మ్యూజికల్ ఆషికి ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఉంది. ఇప్పటివరకు వచ్చిన రెండు పార్ట్‌లు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇటీవల ఆషికి 3 సినిమాను ప్రకటించారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఆషికి 3 సినిమా రూపొందబోతుంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యి షూటింగ్ ప్రారంభం అయిందనే వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీని ఎంపిక చేయడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఆమె చేసిన పాత్రలన్నీ బోల్డ్ పాత్రలే కావడంతో ఆషికి 3కి ఆ ఇమేజ్ తప్పుగా వెళ్తుందేమో అనే ఉద్దేశ్యంతో తప్పని సరి పరిస్థితుల్లో త్రిప్తి డిమ్రీని తొలగించారని సమాచారం.

# 'డ్యాన్స్ ఐకాన్2-వైల్డ్ ఫైర్' సీక్రెట్ స్క్రీనింగ్

డ్యాన్స్ లవర్స్‌ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్" ఈనెల 14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ షోకు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. హిప్ హాప్, క్లాసికల్, కాంటెంపరరీ స్టైల్స్‌లో డ్యాన్స్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి. పంచభూతాల్లాంటి ఐదుగురు కంటెస్టెంట్స్ తమ పర్ ఫార్మెన్స్ లతో మెస్మరైజ్ చేయబోతున్నారు. ఈ రోజు మీడియా మిత్రులకు "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" 20 నిమిషాల సీక్రెట్ స్క్రీనింగ్ చేశారు. సాధారణంగా మూవీస్‌కు ప్రివ్యూ, ప్రీమియర్స్ వేస్తుంటారు. అలాంటిది ఫస్ట్ టైమ్ ఒక డ్యాన్స్ రియాల్టీ షోకు సీక్రెట్ స్క్రీనింగ్ చేసి ట్రెండ్ క్రియేట్ చేసింది ఆహా ఓటీటీ. సీక్రెట్ స్క్రీనింగ్ అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోస్ట్ ఓంకార్ మాట్లాడుతూ, "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" సీక్రెట్ స్క్రీనింగ్ ద్వారా షో ఎలా ఉండబోతుంది అనేది మీ అందరికీ తెలిసి ఉంటుంది. సాధారణంగా తెలుగు నుంచి కంటెస్టెంట్స్‌ను సెలెక్ట్ చేస్తుంటాం. కానీ ఈసారి దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ ఆడిషన్ చేసి అందులో నుంచి పంచభూతాల్లాంటి ఐదుగురు వండర్ ఫుల్ కంటెస్టెంట్స్‌ను తీసుకున్నాం. వారికి పోటీ ఇచ్చే సత్తా ఉన్న తెలుగు కంటెస్టెంట్స్‌ను ఇప్పుడు సెలెక్ట్ చేయబోతున్నాం. "డ్యాన్స్ ఐకాన్ 1" విన్నర్ మన తెలుగు వాళ్లే. మరింత టఫ్ కాంపిటేషన్‌లో మన వాళ్ల టాలెంట్ చూపించాలనే ఇలా చేస్తున్నాం. మీరు చేసిన 60 సెకన్ల డ్యాన్స్ వీడియో మాకు పంపిస్తే అది చూసి ఎంట్రీలను తీసుకుంటాం. మూడు నెలల పాటు "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" షోను ప్రేక్షకులను ఎంజాయ్ చేయబోతున్నారు. ఎవ్రీ సెకండ్ వీక్ ఒక్కొక్కరు ఎలిమినేట్ అవుతుంటారు. కంటెస్టెంట్స్ తో పాటు మెంటార్స్ కూడా ఎలిమినేట్ అవుతారు. అలాగే వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ ఉంటాయి. వారు ఎవరు అనేది సస్పెన్స్ క్రియేట్ చేస్తుంది. ప్రతి శుక్రవారం 7 గంటలకు షో స్టార్ట్ అవుతుంది. షో కంప్లీట్ అయ్యాక ప్రేక్షకుల నుంచి పోల్ నిర్వహిస్తాం. 100 పాయింట్స్ లోపు ప్రేక్షకులు తమకు నచ్చినన్ని పాయింట్స్ ఇవ్వొచ్చు. ఆదివారం వరకు ఈ ఓటింగ్ కొనసాగుతుంది.





అవనీత్ కౌర్ న్యూ లుక్

15-2pg10.qxdo/p:15-2pg10.qxd 1/1/02 5:57 AM Page 1



# ఛాంపియన్‌షిప్ కోసం.. టీమిండియాలో హై రిస్క్ స్పిన్నర్లు



## డేంజరస్ ఫాస్ట్ బౌలర్ బుమ్రా దూరం

## సెలెక్టర్ల వివాదాస్పద నిర్ణయాలు

**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ జట్టు కూర్పులో వివాదాస్పద నిర్ణయాలు చోటు చేసుకున్నాయి. ప్రకటించిన జట్టులో ఐదుగురు స్పిన్నర్లు ఉండటం, జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం చర్చనీయాంశమైంది. దుబాయ్ పిచ్‌లకు అనుగుణంగా ఫాస్ట్ బౌలర్లను ఎంచుకోవడం సాధారణం అయినప్పటికీ, ఈ నిర్ణయం భారత జట్టుకు ఉపయోగపడుతుందా అనేది ప్రశ్నార్థకం. హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్ల ఎంపిక కూడా విమర్శలకు దారితీసింది. రిస్క్ ఎంత ఎక్కువగా ఉంటే ఫలితం అంత బాగుంటుందనేది కోచ్ గౌతమ్ గంభీర్ తత్వం. కానీ, డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకిదూరమైన తర్వాత ఈ వ్యూహం భారత్‌కు ఏమేరకు ఉపయోగపడుతుందనేది సందేహమే. ఎందుకంటే భారత స్క్వాడ్‌లో 15 మందిని ఎంపిక చేసేటప్పుడు చాలా రిస్క్ తీసుకున్నారు. దుబాయ్ వెళ్లే జట్టులో ఐదుగురు స్పిన్నర్లు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిఉన్నారు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో హర్షిత్ రాణా జట్టులోకి రాగా, అనుభవ జ్ఞుడైన మహ్మద్ సిరాజ్‌తో పాటు, యువ బ్యాట్స్ మన్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ శివందుబేకు జట్టులో చోటుదక్కింది. భారత మ్యాచ్‌లు దుబాయ్‌లో జరగనున్నాయి. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లు సాధారణంగా వన్డే క్రికెట్‌లో ఎక్కువ విజయాలు సాధించారు. 2009 నుంచి దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో 58 వన్డేలు జరిగాయి. వీటిలో ఫాస్ట్ బౌలర్లు ఐదు కంటే తక్కువ ఎకానమీ రేటుతో 466 వికెట్లు పడగొట్టారు. స్పిన్నర్లు 334 వికెట్లు పడగొట్టారు. వీరి ఎకానమీ రేటు 4.2గా నిలిచింది. దుబాయ్‌లోని పిచ్ షార్జా కంటే బౌలర్లకు ఎక్కువగా సహాయపడుతుంది. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లు విజయం సాధిస్తున్నారు. అందుకే పాకిస్తాన్ జట్టులో ఎక్కువ మంది ఫాస్ట్ బౌలర్లను ఎంపిక చేసుకుంది. అయినప్పటికీ ఇక్కడ ఎక్కువ మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదు.

ఐదుగురు స్పిన్నర్లను తీసుకునే వ్యూహం కూడా అర్థం చేసుకోలేనిదిగా ఉందని అంటున్నారు. అయితే, చక్రవర్తి అద్భుతమైన ఫామ్ కారణంగా ఎంపికయ్యాడు. అతను 2021 టీ20 ప్రపంచ కప్‌లో ఇదే మైదానంలో విఫలమైన సంగతి గమనంలో ఉంచుకోకపోవడం విశేషం. ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ దశలో భారత్ బంగ్లాదేశ్, పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లతో ఆడనుంది. చక్రవర్తి ఇంతకు ముందు ఈ జట్లతో ఆడలేదు. జడేజా, అక్షర్ ఆడటం దాదాపు ఖాయం. చక్రవర్తి ఆడితే కుల్దీప్ జట్టుకు దూరంగా ఉండాల్సి రావొచ్చు.

జస్ప్రీత్ బుమ్రా ఔట్ అయినప్పుడు మహ్మద్ సిరాజ్ స్థానంలో హర్షిత్ రాణాను ఎంచుకోవడానికి గల కారణం కూడా అర్థం చేసుకోలేనిది. సిరాజ్ పాత బంతితో అంత ప్రభావవంతంగా ఆడకపోవడంతో అతడిని పక్కన పెట్టామని కెప్టెన్ రోహిత్ శర్మ చెబుతున్నాడు. యశస్వి జైస్వాల్‌ను ఎందుకు దూరంగా ఉంచారో కూడా స్పష్టంగా లేదు. విరాట్ కోహ్లీ తిరిగి వచ్చిన తర్వాత, యశస్వి జైస్వాల్ రెండవ మ్యాచ్ నుంచి తప్పుకున్నాడు.



## జాతీయ క్రీడల్లో.. తెలంగాణకు 2 కాంస్య పతకాలు

### రాష్ట్ర ఖాతాలో 18 పతకాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో గురువారం తెలంగాణ రాష్ట్రానికి రెండు పతకాలు లభించాయి. నెట్బాల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో తెలంగాణ జట్టుకు కాంస్య పతకం దక్కగా, షూటింగ్ మిక్స్ స్కీట్ టీమ్ ఈవెంట్లో బత్తుల మునేక్-రష్మీ రాథోడ్ జోడీకాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. డెహ్రాడూన్‌లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో భాగంగా నెట్‌బాల్‌లో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ జట్ల మధ్య జరిగిన కాంస్య పతకం మ్యాచ్ 31-31 పాయింట్లతో డ్రాగా ముగిసింది. దాంతో రెండు జట్లకు కాంస్య పతకాలు ఖరారయ్యాయి. తెలంగాణ నెట్‌బాల్ జట్టు తరఫున బోడ విక్రమ్ రెడ్డి, అబ్దుల్ ఖాన్, అబ్దుల్ షరీఫ్, మొహమ్మద్ ఖాజాయుద్దీన్, శ్రవణ్ కుమార్, రఘునందన్, పులి రితికరెడ్డి, గేయశ్రీ, శ్రుతి, గోపీ చంద్రిక, ముద్దం కీర్తన, సంహిత ప్రాతినిధ్యం వహించారు. అలాగే షూటింగ్ మిక్స్ స్కీట్ ఫైనల్లో ఆరు జోడీలు పోటీపడ్డాయి. 138 పాయింట్లతో ఇషాన్ సింగ్-రైజా ధిల్లాన్ (హరియాణా) జంట స్వర్ణం దక్కించుకోగా, భవతేజ్ సింగ్-గనీమత్ సెఖో న్ (పంజాబ్) ద్వయం రజతం సంపాదించింది. 133 పాయింట్లతో మునేక్-రష్మీ జంటకు కాంస్యం లభించింది. కాగా ఇప్పటి వరకూ తెలంగాణ 18 పతకాలతో (3 స్వర్ణాలు, 3 రజతాలు, 12 కాంస్యాలు) 26వ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ 14 పతకాలతో (7 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో కొనసాగుతోంది.

## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో .. క్వార్టర్ ఫైనల్లోకి రిత్విక్ జోడీ



**న్యూఢిల్లీ:** డెల్‌రే బీచ్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన బొల్లిపల్లి రిత్విక్ పురుషుల డబుల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఈ టోర్నీ తొలి రౌండ్లో రిత్విక్ చౌదరి (భారత్)-నికోలస్ బారింటోస్ (కొలంబియా) ద్వయం 7-6 (7/4),7-6 (7/5)తో రొంబోలి-జొర్మాన్ (బ్రెజిల్) జంటపై గెలిచింది.

1 గంట 40 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రిత్విక్-బారింటోస్ జోడీ మూడు ఏస్లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. రెండు సెట్లలో ట్రైబ్రేక్‌లో రిత్విక్-బారింటోస్ ద్వయం పైచేయి సాధించింది. ఇదే టోర్నీలో ఆడుతున్న శ్రీరామ్ బాలాజీ (భారత్)- మిగెల్ రేయస్ వరేలా (మెక్సికో) జంట కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రశించింది.

## వన్డే సిరీస్‌లో... ఆస్ట్రేలియాకు ఘోర అవమానం



### శ్రీలంక చేతిలో 2-0తో చిత్తు

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వరల్డ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియాకు ఘోర అవమానం జరిగింది. శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆసీస్ 0-2 తేడాతో చిత్తుగా ఓడింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 174 పరుగుల భారీ తేడాతో పరాజయంపాలైంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు గాయాలతో సతమతమవుతున్న ఆసీస్‌ను ఈ పరాజయం మరింత కృంగదీసింది. కొలంబోవేదికగా జరిగిన రెండో వన్డేలో శ్రీలంక టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంక (6) వికెట్ కోల్పోయింది. అయితేనిషాన్ మధుష్క (51), కుసాల్ మెండిస్ (101) రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించి లంక ఇన్నింగ్స్‌కు జీవం పోశారు. మధుష్క ఔటైన అనంతరం కుసాల్ మెండిస్, కెప్టెన్ అసలంక (78 నాటౌట్) సహకారంతో ఇన్నింగ్‌ను నిర్మించాడు. మెండిస్, అసలంక నాలుగో వికెట్‌కు 94 పరుగులు జోడించి తమ జట్టును భారీస్కోర్ దిశగా తీసుకెళ్లారు. ఇన్నింగ్స్ చివర్లో అసలంకతో కలిసి జనిత్ లియనాగే (32 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఫలితంగా శ్రీలంక నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో ద్వార్షుయిష్, ఆరోన్ హార్డీ, సీన్ అబాట్, ఆడమ్ జంపా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి ఆదిలోనే ఓటమిని ఖరారు చేసుకుంది. తొలుత ఆసీస్‌ను అశిత ఫెర్నాండో (4-0-23-3) ఇబ్బందిపెట్టాడు. ఆతర్వాత దునిత్ వెల్లలగే (7.2-0-35-4), వనిందు హసరంగ (7-2-23-3) ఆసీస్ భరతం పట్టారు. లంక బౌలర్ల ధాటికి ఆసీస్ 100 పరుగులు చేయడం కూడా అసాధ్యమనిపించింది. మొత్తానికి ఆసీస్ 24.2 ఓవర్లలో 107 పరుగులు చేసి ఆలౌటైంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ (29) టాప్ స్కోరర్ కాగా, జోస్ ఇంగ్లిస్ (22), ట్రవిట్రస్ హెడ్ (18) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు.

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో.. సెమీఫైనల్ బెర్త్ కోసం పోరు



**న్యూఢిల్లీ:** ఆసియా మిక్స్‌డ్‌టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని నిలబెట్టు కునేందుకు విజయం దూరంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్లో జపాన్ జట్టుతో భారత్ తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సెమీ ఫైనల్లోకి ప్రవేశించి కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంటుంది. కింగ్డావో (చైనా)లో జరిగిన గ్రూప్ డి చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 2-3తో దక్షిణ కొరియా జట్టు చేతిలో పోరాడి ఓడిపోయింది. తొలి మ్యాచ్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టోద్వయం 21-11, 12-21, 15-21తో కిడాంగ్ జు-జియోంగ్ నా యున్ (కొరియా) జంట చేతిలో పరాజయం పాలయింది. రెండో మ్యాచ్‌లో మాళవిక బన్సోద్ 9-21, 10-21తో సిమ్ యు జిన్ చేతిలో పరాజయం పాలైంది. దాంతో భారత్ 0-2తో వెనుకబడింది. మూడో మ్యాచ్‌ల సతీశ్ కుమార్ కరుణాకరన్ 17-21, 21-18, 21-19తో చో జియోన్‌యోప్‌పై గెలుపొందాడు. ఇక నాలుగో మ్యాచ్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 19-21, 21-16, 21-11తో కిమ్ ఇన్ జి-కిమ్ యు జుంగ్ జంటను ఓడించడంతో స్కోరు 2-2తో సమమైంది. నిర్ణాయక ఐదో మ్యాచ్‌లో సాతిక్స్వ సాయిరాజ్-అర్జున్ జంట 14-21, 21-23తో జిన్ యోంగ్-నా సుంగ్ సెయోంగ్ జోడీ చేతిలో ఓడిపోవడంతో భారత ఓటమి ఖరారైంది.

## క్వాలిటీ పవర్ ఐపిఓ షురూ


**ముంబై, ఫిబ్రవరి 14:** హై వోల్టేజ్ ఎలక్ట్రిక్ డివైజెస్ అండ్ పవర్ సొల్యూషన్స్ సంబంధిత ఉత్పత్తులను తయారు చేసే క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ ఐపిఒ శుక్రవారం సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైంది. వచ్చే వారు ఫిబ్రవరి 18న మూసివేయబడుతుంది. రూ.858.70 కోట్ల ఐపిఒలో రూ.225 కోట్ల విలువైన కొత్త షేర్లు జారీ చేస్తుంది. అదనంగా ఇప్పటికే ఉన్న 1.49 కోట్ల షేర్లు కూడా అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. ఐపిఒ ద్వారా సేకరించిన డబ్బును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామని క్వాలిటీ పవర్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భరణీధరన్ పాండియన్ తెలిపారు. కొంత డబ్బు మెహ్రూ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్ కంపెనీని కొనుగోలు చేయడానికి ఉపయోగించనుంది. కొంత మొత్తాన్ని కొత్త ప్లాంట్ అలాగే మెషినరీ కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తారు. ఆ కంపెనీ మరికొన్ని కంపెనీలను కొనుగోలు చేసి కొత్త వర్క్ ప్రారంభించాలని కూడా యోచిస్తోందని, అయితే ఈ డబ్బును అందులో కూడా పెట్టుబడి పెట్టడం విశేషం. కంపెనీ షేరు ధరను రూ.401 నుంచి రూ.425 వరకు నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం 26 షేర్లకు బిడ్ చేయవచ్చు. శుక్రవారం ఐపిఒ ప్రారంభానికి ముందు క్వాలిటీ పవర్ ఐపిఒ గ్రే మార్కెట్ ప్రీమియం దాదాపు రూ.14 కోట్ చేసింది. ఇది ఐపిఒ ధర కంటే 3.29శాతం ఎక్కువ. ఈ ఐపిఒలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.




క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్ మెంట్స్ 2001లో స్థాపించబడింది. ఈకంపెనీ అధిక-వోల్టేజ్ విద్యుత్ ఉత్పత్తులు, విద్యుత్ నాణ్యత వ్యవస్థలను తయారు చేస్తుంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లు ఉన్నారు. ప్రస్తుతం కంపెనీ ప్రపంచంలోని 100కిపైగా దేశాలకు ఎగుమతి చేస్తుందని పాండియన్ చెప్పారు. వీటిలో అమెరికా, చైనా వంటి దేశాలు కూడా ఉన్నాయి. నిజానికి ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు ఇంధన రంగంలో కీలకమైన పరికరాలు, సాంకేతికతను అందించే భారతీయ కంపెనీ. ఈ కంపెనీ విద్యుత్ గ్రిడ్ కనెక్టివిటీ అండ్ ఎనర్జీ ట్రాన్స్ఫర్మేష కోసం అధిక వోల్టేజ్ విద్యుత్ పరికరాలు ఇంకా పరిష్కారాలను అందిస్తుంది.

## జియోలో డిస్నీ హాట్‌స్టార్ విలీనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విలీన ప్రక్రియ పూర్తయిన విషయం విదితమే. 'జియో స్టార్' పేరిట ఈ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయగా, ఇప్పుడు వీటి ఓటిటి ప్లాట్‌ఫామ్‌లైన జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌ను కూడా ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. జియో హాట్‌స్టార్ పేరుతో శుక్రవారం ఈ సంయుక్త సేవలను ప్రారంభించారు. ఈ విషయాన్ని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. రూ.149 నుంచే సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. 3 లక్షల గంటల ఎంటర్‌టైన్‌మెంట్, లైవ్ స్పోర్ట్స్ కవరేజీ, 50 కోట్ల మందికిపైగా యూజర్లతో ఇక నుంచి జియోహాట్‌స్టార్ మరింత కొత్తగా ప్రేక్షకుల ను అలరించనుంది. ప్రస్తుతం ఉన్న జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సబ్‌స్క్రైబర్లు సజావుగా కొత్త సేవలను కొనసాగించుకోవచ్చు. జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను ఎంచుకోవచ్చు అని కంపెనీ తమ ప్రకటనలో రాసుకొచ్చింది. జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ విలీనం అవుతాయన్న వార్తలు బయటకు వచ్చినప్పటి నుంచి అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. జియో హాట్‌స్టార్ పేరుతో కొత్త ఓటిటి ప్లాట్‌ఫామ్ అవతరించబోతోందని వార్తలు రావడం, ఆ డొమైన్ తనదేనంటూ ఓ యాప్ డెవలపర్ ముందుకు రావడం, తన చదువుకయ్యే ఖర్చు రిలయన్సే భరించాలంటూ పేర్కొనడం అందరికీ తెలిసిందే. ఓ దశలో తక్కువ మొత్తానికే రిలయన్స్‌కు ఇస్తానని పేర్కొని ఒక్కసారిగా ఆ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఆపై యుఎఇకి చెందిన ఇద్దరు చిన్నారులు తెరపైకి రావడం, ఈ డొమైన్‌ను ఉచితంగా ఇస్తామని ప్రకటించడం చర్చనీయాంశమయ్యాయి.




## వచ్చే వారమే ఐఫోన్ ఎస్ఇ 4..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** ఐఫోన్‌ఎస్ఇ సిరీస్‌లో నాలుగోతరం మొబైల్ కోసం టెక్ ప్రియులు చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. రెగ్యులర్ మోడళ్ల కంటే అందుబాటులో ధర ఉండడమే దీనికి కారణం. అయితే త్వరలోనే ఆపిల్ నుంచి కొత్త ప్రొడక్ట్ మార్కెట్లోకి లాంచ్ అవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ 'ఎక్స్' వేదికగా స్వయంగా వెల్లడించారు. ఫిబ్రవరి 19న ఆపిల్ నుంచి ఎస్4 మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు టిమ్‌కుక్ తెలిపారు. వెండి వర్ణంలో మెరిసిపోతున్న ఆపిల్ లోగోను షేర్ చేశారు. ఏ ప్రొడక్ట్‌ను తీసుకురానున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించనప్పటికీ, ఆపిల్ తన నాలుగోతరం ఎస్ఇ మోడల్‌ను తీసుకురానున్నట్లు మార్కెట్లో చాలాకాలంగా రూమర్స్ ఉన్నాయి. 'మా ఫ్యామిలీలోకి మరో కొత్త మెంబర్ రాబోతున్నారు' అని ఆయన పేర్కొనడం బట్టి ఎస్4అయి ఉంటుందని టెక్ వర్గాలు చెబుతున్నాయి. ఆపిల్ ఐఫోన్లలో ఎస్ఇ సిరీస్‌లకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది.




2022లో చివరగా ఆపిల్ తన ఎస్ఇ మొబైల్‌ను తీసుకొచ్చింది. దాదాపు మూడేళ్ల తర్వాత ఎస్ఇ సిరీస్‌లో కొత్త ఫోన్ వస్తుండడం విశేషం. ఐఫోన్ 14 తరహాలోనే హోమ్ బటన్, టచ్‌ఐడీలేకుండా, ఫేస్ ఐడీ ఫీచర్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చే అవకాశంఉందని టెక్ నిపుణులు అంచనా. ఆపిల్ ఇంటెలిజెన్స్, యుఎస్‌బి టైప్-సి పోర్ట్, చిప్‌సెట్‌తోవచ్చే అవకాశముంది. బేస్‌వేరియంట్ ధర రూ.43,900గా ఉండేఅవకాశముంది.

## టారిఫ్ భయాలతో సెన్సెక్స్, నిఫ్టీ డౌన్

## వాణిజ్యం

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి నష్టాల్లో ముగిసాయి. భారత్ సహా ఇతర దేశాలపై రెసిప్రోకల్ టారిఫ్‌లను విధిస్తారనే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ కూడా 22,774.85 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 199 పాయింట్లు నష్టపోయి 75,939.21 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 102.15 పాయింట్ల నష్టంతో 22,929.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.84 వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 75.44 డాలర్ల వద్ద కొనసాగింది. భారత్ మిత్ర దేశమైనా పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ సున్నితంగా తేల్చి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలపై పరస్పర పన్నులు తప్పవని ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లపై గట్టి ప్రభావమే చూపాయి. అటు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాలు కొనసాగుతుండడం మార్కెట్ల పతనానికి కారణమవుతున్నాయి. డాలర్ విలువ, అమెరికా బాండ్ రాబడులు తగ్గితేనే ఈ విక్రయాలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.



## మార్కెట్లో టాప్ 10 కార్లు ఇవే..

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశంలో ఎస్‌యూవీలను కొనుగోలు చేసే వారి సంఖ్య నిరంతరం పెరుగుతోంది. వినియోగదారులు హ్యాచ్‌బ్యాక్ కార్ల ధరకే మెరుగైన ఎస్‌యూవీలు అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా ఎస్‌యూవీలు ఇచ్చే మైలేజ్ కారణంగా వాటి కొనుగోలుకు కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా టాటా మోటార్స్, హ్యుందాయ్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా, టయోటా వంటి అనేక కంపెనీలు నాలుగు మీటర్ల కంటే చిన్న కాంపాక్ట్ ఎస్‌యూవీలను లాంచ్ చేస్తున్నారు. మీరు కొత్త ఎస్‌యూవీ కొనుగోలుకు రూ.8 లక్షల బడ్జెట్ సెట్ చేసుకుంటే మార్కెట్‌లో అందుబాటులో ఉన్న మంచి కార్లపై ఓ లుక్కేద్దాం. టాటా మోటార్స్ మినీ ఎస్‌యూవీ పంచ్ గత సంవత్సరం బెస్ట్ సెల్లింగ్ కారుగా నిలిచింది. టాటా పంచ్ కేవలం రూ.6 లక్షలు (ఎక్స్‌షోరూమ్). ఈ కారు మైలేజ్ కూడా లీటర్‌కు దాదాపు 20.09 కి.మీ.గా ఉంటుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ ఎక్స్‌టర్ ప్రస్తుతం రూ.6.20 లక్షల (ఎక్స్‌షోరూమ్)కే కొనుగోలుకు అందుబాటులో ఉంది. ఈ కారు లీటరుకు 19.4 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. కియా ఇండియా ఎస్‌యూవీ విభాగంలో అత్యంత ప్రజాదరణ పొందింది. కియా రిలీజ్ చేసిన సోనెట్ ప్రస్తుతం రూ.8 లక్షలు (ఎక్స్‌షోరూమ్) నుంచి అందుబాటులో ఉంటుంది. ఈ కారు లీటరుకు 18.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. దేశంలోని ఎస్‌యూవీల ప్రియుల ఫస్ట్ ఆప్షన్ టాటా నెక్సాన్. ఈ కారు ప్రారంభ ధర కేవలం రూ.8 లక్షలుగా ఉంది. అలాగే ఈ కారు లీటరుకు 17.44 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. స్కోడా ఆటో ఇండియా ఇటీవలే సబ్ ఫోర్ మీటర్ కాంపాక్ట్ ఎస్‌యూవీ కైలోక్‌ను లాంచ్ చేసింది. ఈ కారు దర రూ.7.89 లక్షలు (ఎక్స్‌షోరూమ్), అలాగే మైలేజ్ లీటర్‌కు 19.68 కి.మీ ఇస్తుంది. మహీంద్రా అండ్ మహీంద్రాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ 3 ఎక్స్‌ఓ ధర రూ.7.99 లక్షలుగా ఉంటుంది. ఈ కారు లీటరుకు 18.89 కి.మీ. మైలేజీని అందిస్తుంది. మారుతి సుజుకి ఫ్రాంక్స్ ఇటీవలి నెలల్లో బాగా అమ్ముడవుతున్న కార్లల్లో ఒకటిగా ఉంటుంది. ఈ కారు అద్భుతమైన లుక్స్, అద్భుతమైన ఫీచర్లు. ఫ్రాంక్స్ ఎక్స్‌షోరూమ్ ధర రూ.7.52 లక్షల నుంచి అందుబాటులో ఉంది. ఈ కారు లీటరుకు 21.79 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. భారత దేశంలో విక్రయిస్తున్న నిస్సాన్ ఎస్‌యూవీ మాగ్నైట్ తక్కువ ధరకు మంచి మైలేజీతో వస్తుంది. నిస్సాన్ మాగ్నైట్ ఎక్స్‌షోరూమ్ ధర రూ. రూ. 6.12 లక్షల నుండి ప్రారంభం అవతుంది. ఈ కారు లీటరుకు 19.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్ ఇండియాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ అర్బన్ క్రూయిజర్ టైగర్ ప్రస్తుతం భారతదేశంలో రూ. 7.74 లక్షలకు అందుబాటులో ఉంటుంది. ఈ కారు లీటర్‌కు 21.7 కి.మీ. మైలేజీని అందిస్తుంది. రెనాల్ట్ ఇండియాకు సంబంధించిన ప్రసిద్ధ కాంపాక్ట్ ఎస్‌యూవీ కిగర్ ప్రస్తుతం రూ.6 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. ఈ కారు లీటరుకు 19.17 కి.మీ మైలేజ్ అందిస్తుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.